ఆంధ్ర సచిత్ర వారపత్రిక

దీపావళి సంచిక

3-11-78
75 పైసలు




నాన్నారి కారు నేనే రిపేర్ చేసేశా!



టింకూ లాంటి బాబు మీకూ వుంటే
రీగల్ **కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక శక్తి గల**
డిటర్జెంట్ బట్టల సబ్బు.

టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు. 'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల–శక్తివంతమైన–నురుగునిచ్చేది 'రీగల్.' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్నటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్,' మీకు ఎంతో పొదుపుచేస్తుంది. 'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.



Rediffusion D/768d/TL



నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే®
Nestlé
NESCAFE
instant coffee
Made from finest 100% pure coffee
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ
ప్రపంచంలోకెల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
NS/CAS-2/78 TEL

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం: 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు:
[1938–1972]

శుక్రవారం: 3-11-'78
కాళయుక్తినామ సం. కార్తీక శు. తదియ
సంపుటము 72 : సంచిక 8


సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



లక్ష రూపాయల విలువగల బహుమతులు గెలవండి!

అమృతాంజన్ పోటీ



ప్రథమ బహుమతి
ప్రిమియర్ పద్మిని కారు
లేదా నగదు రూ. 40,000



ద్వితీయ బహుమతి బంగారు నగ
లేదా నగదు రూ. 15,000



650 ఇతర బహుమతులు
మొత్తం విలువ రూ. 45,000

మీరు చెయ్యవలసింది చాలా సులభం దిగువ పేర్కొన్న బాధల జాబితాలో వేటికి అమృతాంజన్ ఎక్కువ ఉపయోగకరంగా వుంటుందో–వరుస క్రమంలో రాయాలి.

a. కీళ్ల నొప్పులు	☐	d. కండరాల నొప్పులు	☐	g. పంటి నొప్పి	☐
b. దగ్గు/రొంప	☐	e. బెణుకులు	☐	h.	☐
c. తలనొప్పి	☐	f. వాపులు	☐		

కండరాల నొప్పులకి అమృతాంజన్ దివ్యంగా పనిచేస్తుందని మీ అభిప్రాయం అనుకోండి, అప్పుడు 1 అని (d)కి ఎదురుగా రాయాలి. ఈ లిస్టులో లేని ఏ ఇతరమైన బాధా నివారణకైనా అమృతాంజన్ సూచించేటట్లయితే (h)కి ఎదురుగా రాయవచ్చు. తరువాత 15 మాటలకు మించకుండా "అమృతాంజన్"ని గురించి ఒక వాక్యము రాయాలి.

____

____

పేరు __________________________________

చిరునామా ________________________________

మీరు ఎన్నైనా పోటీ పత్రాలు పంపవచ్చు. కాని ప్రతి దానిలోనూ 12 గ్రా. అమృతాంజన్ సీసా ఖాళీ పెట్టెను జతపరచి పంపాలి.

నిబంధనలు:

1. ఈ పోటీలో అమృతాంజన్ లిమిటెడ్ వారి ఉద్యోగులు ప్రకటనదార్లు, వారి బంధువులు మినహాయించి భారతీయులంతా పాల్గొనవచ్చు.
2. పోటీ పత్రాలు పెన్సిలుతో నింపినవి, స్పష్టంగాలేనివి, తగినన్ని స్టాంపులు అతికించనివి, స్టాంపులు లేనివి పోటీకి అంగీకరించబడవు.
3. రవాణాలో పోయిన, ఆలస్యంగా చేరిన, పోటీ పత్రాల బాధ్యత స్వీకరించబడదు.
4. పోటీ పత్రాన్ని ఇంగ్లీషులోగాని, ఏ ఇతర భారతీయ భాషలోనైనగాని పూరించవచ్చును.
5. పోటీ పత్రాలను న్యాయ నిర్ణేతల సంఘం పరిశీలిస్తుంది, వారిదే తుదితీర్పు, దానికి కట్టుబడి ఉండాలి.
6. పోటీ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
7. అమృతాంజన్ లిమిటెడ్ వారికి చేరిన పోటీ పత్రాలు వాటిలోని విషయాలపై సర్వ హక్కులు అమృతాంజన్ లిమిటెడ్ వారికే చెందును.
8. బహుమతులు పంచడం వాటికి సంబంధించిన నిబంధనలకు లోబడి వుంటుంది.
9. పూర్తి చేసిన పోటీ పత్రాలతోబాటు 12 గ్రా. అమృతాంజన్ సీసా ఖాళీ పెట్టె జతపరచి కవరలో పెట్టండి. దానిమీద "అమృతాంజన్ పోటీ" అని స్పష్టంగా రాసి, అమృతాంజన్ లిమిటెడ్, 14/15, లజ్ చర్చి రోడ్డు, మైలాపూరు, మద్రాసు 600 004 చిరునామాకు 1978 నవంబరు 30వ తేదీలోగా అందేలా పంపాలి.

AM-1989


మనలో మాట

అందరికీ మా దీపావళి శుభాకాంక్షలు ! పై వారం కూడా మరికొన్ని దీపావళి విశేషాలతో సంచికను వెలువర్చాలనుకుంటున్నాము
దీపావళి పోటీలో సంపాదకుని బహుమతి పొందిన చివరి రెండు కథలూ పై వారం సంచికలో పడతాయి.

* * *

దీపావళికి నిర్వహించిన కథల పోటీలో "సంపాదకుని ఎన్నిక"లో ఒక్కొక్కటి రూ. 600 ల వంతున బహుమతులు పొందిన ఐదు కథల పేర్లు యిక్కడ యిస్తున్నాము. ★ కర్త కర్మ క్రియ ★ ఒంటిగీత బొమ్మ ★ అన్వేషణ ★ బొమ్మ ★ భోజనం ... ఈ కథల రచయితల పేర్లు వివరాల, పాఠకుల బ్యాలట్ నిర్వహించిన తరువాత ఫలితాలు వేస్తామని పాఠకులకి తెలుపు. ఐదు కథలు పూర్తి అయిన తర్వాత పై వారం బ్యాలట్ వివరాలు ప్రకటిస్తాము పాఠకుల బ్యాలట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన కథలకు ఆ వరుసలో రూ 600 లు రూ 500 లు రూ 400 లు వంతున అదనపు బహుమతులు యిస్తాము. మిగిలిన రెండు కథలకు రూ. 250 ల చొప్పున కన్సొలేషన్ బహుమతులను అందజేస్తాము.

* * *



ఈ వారం నుంచి "మహా భారతం బొమ్మల" కథ ప్రారంభిస్తున్నాము. చిత్రకారుడు వ్యాఖ్యాత కూడా అయిన తణుకు వాస్తవ్యులు శ్రీ మండపాక సీతారామాంజనేయులు – జిల్లా పరిషత్ స్కూలులో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్నారు వివాహితులు ఇద్దరు కుమారులు ఒక ఆడపిల్ల వున్నారు. చిన్ననాటి నుంచి చిత్రకళ పట్ల ఆసక్తితో ఎంతో కృషి చేస్తూ వున్నారు– 1953 నుంచి సంవత్సరాలతరబడి "తపస్సు" చేసి– మహా భారతంలోని 18 పర్వాలకు– 2500 ల దాకా బొమ్మలు వేసి రూపకల్పన చేశారు కవిత్రయ భారతాన్ని అనుసరించిన వీరు– అవసరమైన చోట పండితుల సలహాలు తీసుకున్నారు "నన్నయభట్టారకుని" చిత్తరువును కూడా వీరు తయారుచేసి ఎన్నో ప్రశంసలు పొందారు.

"వీరి" భారతంలోని కొన్ని ఘట్టాలను తీసుకుని పాఠకులకు వరుసగా అందించాలని అనుకుంటున్నాము ...

* *

దీపావళి సంచిక కనుక కొన్ని మామూలు శీర్షికలు ఉండకపోవడం సహజమే... పాఠకులు గమనించగలరు. *

ఉత్తరాలు

ముఖచిత్రం

కలకత్తా దుర్గ ముఖచిత్రంతో వెలువడిన 20–10–78 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "సైన్సులో సరదాలు" అనే శీర్షిక నస్సెంతో ఆకర్షించినవి. ముఖ్యంగా సీరియల్ "రాగ ద్వేషాలు" చాల బాగుంది. మీ (మా) పత్రికలో "ఫాలాక్షునిడైరీ" ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నాను

– రవిరాజ్, [హుడిమడక.]

కాకినాడ అప్పారావు

"సంగీత నయనాల డాబిల్లిని" అనే కవి అక్షరాలికి సరిగ్గా అచ్చువేసినట్టుయుంది ఈ వారం శివరంజని శ్రీదేవి ముఖచిత్రం. సంచిక 14వ పేజీలో ఆంధ్రుల కీర్తిపతాక మెగరేసిన పుట్‌బాల్ ఆటగాడు కాకినాడ అప్పారావుగారు కాలధర్మం చెందిన వార్త చదివేక కళ్ళంబడ నీళ్ళుకారాయి. సీరియల్ "రాగ ద్వేషాలు" అనుకున్నట్టు ముందుకుపోతే; కథలలో వైదేహి గారి "దగుల్బాజీ" కాలానికి దగ్గరగాయుంది. హైదరాబాద్ నోట్‌బుక్‌లో విషయాలు తాజాగా, మజాగా యున్నాయి. శీర్షికలో ధర్మపథం నీతిని బోధిస్తే, ఫాలాక్షునిడైరీ పాపులను చూపుతుంది.

ఆనారా, [ఖర్గపూర్.]

దసరా సంచిక

మీ (మా) అభిమాన ఆంధ్ర సచిత్ర వార పత్రిక దసరా ప్రత్యేక సంచిక, విజయదశమిలా, విజయోత్సాహంతో, విరాజిల్లి, మమ్ములను ఆనందభరితుల్ని చేసింది. ఈ పత్రికలో ప్రతి పేజీలో దసరా పుష్పమాలలు, విజయం కలిగించే రచనలు, గేయాలు, కార్టూన్లు, అలంకరించాయి. ఇంత అందంగా మాకు అందించిన "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" సంపాదకవర్గంనకు మా ధన్యవాదములు!

ఎల్.వి. చంద్ర, వి.సి. పుల్లారెడ్డి,
ఏ. లక్ష్మీరాజ్యం. జల్లి కృష్ణమూర్తి,
వి. నారాయణస్వామి, పార్వతి, సరోజ,
[ధర్మవరం]

శీర్షికలు

ఈ వారం దసరా సంచిక చాలా బాగుంది. పత్రిక చేతికిరాగానే "ఫాలాక్షునిడైరీ" సినిమా శీర్షికలకై వెదకడం అలవాటయి పోయింది. సీరియల్స్ కన్నా పైరెండు శీర్షికలు ఎక్కువ ఆకర్షిస్తున్నాయి. ఈ వారం పత్రిక గెటప్ చాలా చక్కగావుంది.

కైపా క్రిష్ణమూర్తి, [మదనపల్లి.]

కథలు

ఈ వారం 29–9–78 సంచికలో నాయొక్క కథ "జారుడుమెట్లు" ప్రచురించినందుకు చాలా సంతోషించాను. కాని నా పూర్తి పేరు కామినేని కృష్ణకుమారి అని ప్రచురించలేదు. కె. కృష్ణకుమారి అని మాత్రమే ప్రచురించారు. కె. అని, కె. వి. అని కృష్ణకుమారిలు చాలామంది వున్నందున ఎవరైనదీ సరిగా తెలియదు. అందుకని ఇంటిపేరుతో సహా ప్రచురిస్తే బాగుంటుంది దయ చేసి వీలైతే సవరించగలరని వేడుకుంటున్నాను.

కామినేని కృష్ణకుమారి [మునకాల] ●

హైదరాబాద్ నోట్ బుక్

రెండు చక్కని నృత్యాలు :—

సెప్టెంబర్ నాలుగవ వారంలో జంటనగరాల వారు రెండు మంచి నృత్యాలుచూచిఆనందించారు. వీటిలో ఒకటి త్యాగరాజగానసభ ఆడిటోరియంలో కుమారి మంగళగౌరి, శ్రీమతి మహాలక్ష్మి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం. వీరిద్దరూ ఎన్నో సత్కార్యాలకోసం నృత్యం ప్రదర్శించినట్టే ఈ సారి కూడ శ్రీనివాసనగర్‌లో నిర్మిస్తున్న గురువాయూరప్పన్ ఆలయ నిర్మాణానికి గజ్జె కట్టారు. కుమారి మంగళగౌరి భామా కలాపం, శ్రీమతి మహాలక్ష్మి గొల్లకలాపం ప్రదర్శన కంతా మకుటాయమానం. వీరిద్దరూ నృత్యాచార్య శ్రీమతి సుమతీకౌశల్ అంతే వాసినులు. రెండవది కుమారి సంగీత నృత్యం. ఇది రవీంద్ర భారతిలో జరిగింది. సంగీత ప్రతి అంశంలోను ప్రత్యేకత చూపింది. ఈమె శ్రీ వేదాంత జగన్నాధశర్మ శిష్యురాలు. ఇదికూడ పైన పేర్కొన్న దేవాలయనిర్మాణం కోసమే.

బైరాగికి నివాళి :—


సెప్టెంబర్ మూడవ వారంలో శ్రీకృష్ణదేవ రాయాంధ్ర భాషా నిలయంలో శ్రీనార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ బైరాగి గొప్పద్రష్ట అని. ఆయన 'నూతిలోగొంతుకలు' కావ్యం విశిష్టమైనదనిఆంధ్ర భూమి సంపాదకులు శ్రీ గోరాశాస్త్రి, శ్రీకుందుర్తి ఆంజనేయులు, శ్రీ వై. లక్ష్మీప్రసాద్, శ్రీ ఎం. ఎల్. నరసింహారావు ప్రశంసించారు.

ఉపశ్రుతి :—

ఏదో సంస్థ నిర్వహణ గురించి చర్చ జరుగుతున్నది. "బాలారిష్టాలు లేకుండాచూచుకోండి." అన్నారు ఒకరు. "బాలారిష్టాలు వుండాలి. మనిషి ఎదగడానికి జబ్బులు-వాటి నిరోధానికి కృషి తోడ్పడినట్టే, సంస్థ అభివృద్ధికి అవరోధాలు, వాటిని తొలగించుకొని ముందుకు పోయే ప్రయత్నాలు సహకరిస్తాయి. జబ్బులతో దేహంలోని దోషాలు తొలగిపోతాయి." అన్నారు మాజీ విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు. "మీరు ప్రారంభించిన సంస్థలకు బాలారిష్టాలు వుండవులేండి. మీ చేయివాసి అలాటిది" అన్నాను నేను.

— తిరుమల రామచంద్ర

లోకం పోకడ * డామెక్



ఖాళీగా ఉన్న అరుగు కన్పించగానే ప్రాణం లేచివచ్చినట్లైంది రామశర్మకు.

'నో వేకెన్సీ' బోర్డు లేని ఆఫీసులోకి నడిచినట్లు గబగబా నడిచివెళ్ళి అరుగు మీది దుమ్మును 'ఉఫ్' అని వూది అక్కడ కూర్చున్నాడు.



కర్త కర్మ క్రియ

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన కథ

మధ్యాహ్నం పదకొండు గంటల్నుంచి తిరుగుతున్నాడేమో, కాళ్లు పీకేటట్లు లాగుతున్నై. కూర్చోగానే కొండంత బరువు దించినట్లుగా ఫీలైనాడు.

అంత పట్నంలోనూ ఇంతమాత్రం కూర్చోటానికి అనువైన ప్రదేశం కన్పించింది ఇప్పుడే, ఇక్కడే.

'ఇదైనా ఎవడో తాతలనాడు కట్టించిన ఇల్లై ఉంటుంది. లేకపోతే, ఈ కాలంలో అరుగు ఎవరు కట్టిస్తున్నారు?' అనుకుంటూ అరుగు మీద కూర్చొని తలుపులు తీసివున్న వాకిలిగుండా లోపలికి చూశాడు.

ప్రహరీలోపల శిథిలావస్థలో వున్న పెంకుటిల్లు తన వయస్సును దాచక చెప్తోంది. కుడివైపు మూలమీద వయసు మళ్ళిన బాదంచెట్టు పెంకుటింటికి తోడుగా ఉంది. 'ఎవరిదో, బ్రాహ్మణుల ఇల్లులా వుంది' అనుకున్నాడు రామశర్మ.

బాదం చెట్టు పై కాకులు గోలగా అరుస్తున్నై. ఉండి ఉండి చెట్టుమీది నుంచి లేచి చెట్టుపైన ఆకాశంలో రెండు మూడు ప్రదక్షిణాలు చేసి మళ్ళీ అదే చెట్టు మీద వాలుతున్నై.

రూ. 600 లు
బహుమతి పొందిన కథ

'నాలాగా వాటికి ఈరోజుకి చాంద్రాయణం ముగిసింది. ఈ రాత్రికి హాయిగా, నిశ్చింతగా విశ్రాంతి తీసుకుంటాయి. తెల్లవారేక మళ్ళీ ఆహారం కోసం చెట్టు విడిచి వెళ్తాయి.' ఇలా అనుకున్న రామశర్మకు ఈరోజు తను భోజనం చెయ్యలేదనే విషయం జ్ఞాపకం వచ్చింది. కడుపులో మంట ప్రారంభమైంది. నీరసం ఆవరించింది. సన్నగా వణుకు లాగుతున్నట్లు బాధగా వుంది. గోడకు చేరగిల కళ్ళు మూసుకున్నాడు.

"ఎవరు బాబూ నీవు?"

రామశర్మ కళ్ళు తెరిచాడు. శిరోజాలు లేని తలపై ముసుగుతో నడి వయసు దాటి వృద్ధాప్యపు పొలిమేరల్లో అడుగు పెడుతున్న

ఒక స్త్రీ అతన్ని పరికించి చూస్తూ నిల్చొని వుంది

"నేనేనండి, నా పేరు రామశర్మ అం గారు..."

"రామశర్మా? వైదీకి బ్రాహ్మలా?" ఆప్యాయంగ అడిగిందామె.

"అవును బామ్మగారూ! శ్రీవత్స గోత్రం" ఆమె చూపిన ఆప్యాయతకు ప్రతిగా వరస కలుపుతూ చెప్పాడురామశర్మ.

"అలాగా" ఆమె సాలోచనగా చూస్తూ నిల్చుంది.

ఆమె యింట్లోకి వెళ్ళబోతూ తనను చూసి ఆగినట్టుగా ఇంటి వైపు తిరిగి నిల్చొనివుంది. అంటే, ఈ ఇల్లు ఆమెదే నేమో. ఈ అరుగుమీద పడుకోనివ్వకుండా వెళ్ళమంటుందేమో! రామశర్మను భయం పట్టుకుంది. కాళ్ళ నొప్పులు, కడుపులో ఆకలి, నడుము లాగటం, శరీరమంతా ఆవరించిన నీరసం అతని భయానికి నలు వైపులా నిల్చొన్నై.

"ఏవూరు నాయనా మీది? తల్లి,తండ్రి ఉన్నారా?" ఆమె మరికాస్త ఆప్యాయంగా వివరాలడుగుతోంది.

రామశర్మ వెంటనే జవాబు చెప్పలేదు. కారణం, అతనికి నిజం చెప్పడం ఇష్టం లేదు. తను ఈవూరి వాడినేనని, ఫలాని వారి అబ్బాయినని చెప్పకోవాలనిపించలేదు. తను పన్నెండేళ్ళ క్రితం ఈ వూరు వదిలి వెళ్ళానని, వారాలు ఏర్పరచుకుని, చందాలు ఇప్పించుకుని బి. ఏ. పూర్తి చేసుకున్నానని, రెండు సంవత్సరాలనుంచి ఉద్యోగం కోసం ఊరూరూ తిరుగుతూ, భూమి గుండ్రంగా ఉందని నిరూపించటానికి మళ్ళీ పుట్టిన వూరికే వచ్చానని, తల్లిదండ్రులు తనని ఇంట్లోకి రానివ్వకుండా నెట్టివేశారని చెప్పి తనని తాను పల్చన చేసుకోవడం ఇష్టం లేకపోయిందతనికి. మరి ఆమె ప్రశ్నకు సమాధానంగా ఏదో అబద్ధం చెప్పాలి. ఏం చెప్పాలి? రామశర్మ ఆలోచనలో పడ్డాడు.

ఎంతకూ అతని నుండి సమాధానం రాకపోయేసరికి ఆమే తిరిగి అంది. "లోపలికి రా బాబూ! ఇది మా యిల్లే. పనిమీద ఊళ్ళోకి వెళ్ళి ఇప్పుడే వస్తున్నాను."

రామశర్మ ఆమెవెంట లోపలికి నడిచాడు.

కట్టుకున్న ధోవతి చెంగుకువున్న ముడి విప్పి అందులోని తాళం చెవితో తలుపు తాళం తీసింది ఆమె. అగ్గిపుల్ల గీచి లాంతరు వెల్గించి తెచ్చింది. రామశర్మను "కూర్చో" మని గోడవారగా వున్న ముక్కాలుపీట చూపింది. తనూ వాకిలి దగ్గరగా కూర్చుంది.

"కొంచెం మంచినీళ్ళిస్తారా బామ్మ గారూ!" రామశర్మ అడిగేడు.

"నా మతి మండ! ఇంటికొచ్చినమనిషికి మంచినీళ్ళు కావాలా అనికూడా అడగలేదు" అని నొచ్చుకుని లోనికి వెళ్ళిందామె.

మూడు గ్లాసుల మంచినీళ్ళతో ఆకలి మంటను తాత్కాలికంగా చంపేశాడు రామశర్మ.

'బామ్మగారు మంచిదిలా వుంది, "ఈ పూట కిక్కడే భోజనంచేయి నాయనా" అని అంటే ఎంత బాగుండును' అనుకున్నాడు రామశర్మ. కాని అంతలోనే 'పాపం బీద రాలుగా కనిపిస్తోంది. కాకపోతే వూరంతా కరెంటు వుంటే తన యింటికి పెట్టించు కోకుండా వుంటుందా? ఇలాంటివారి దగ్గర మంచితనమేగాని ఒకరిని ఆదుకునే ఆర్థిక స్తోమత ఉండదు' అనుకుని జారిపడ్డాడు.

"ఇందాకటి నా ప్రశ్నకు జవాబు చెప్ప లేదు నాయనా!"


'తను చెప్పలేని ప్రశ్నను ఇంటర్వ్యూ అధికారులు తిరిగి ప్రశ్నించినట్లైంది, ఆలోచనలలో నుండి తేరుకున్న రామశర్మకు. అడిగే ప్రశ్నలకు, ఇచ్చే ఉద్యోగానికీ సంబంధం లేనట్టుగానే తను అరుగు మీద కూర్చోటానికీ ఈవిడ అడిగే ప్రశ్నలకూ సంబంధ మేముంది ? పత్రికల్లో లాగా అవసరం వున్నా లేక పోయినా పుట్టు పూర్వోత్తరాలన్నీ అడగటం ఈవిడకు అలవాటేమో' అనుకున్నాడు రామశర్మ.

"నేనిలా తరచి తరచి అడుగుతున్నానని ఏమీ అనుకోకు బాబూ! ఇప్పుడు నాకో అవసరం ఏర్పడింది. అందుకు నీవేమైనా సాయపడతావేమోనని నీ వివరాలు అడుగు తున్నాను." అతని ఆలోచనలను పసికట్టి నట్టుగా అతని వివరాలడగటానికి కారణం చెప్పిందామె.

"చెప్పండి బామ్మగారూ! నాకు చేతనైన సాయం ఏదైనా వుంటే తప్పక చేస్తాను."

"మీదేవూరు ?"

"ఏ వూరైతేనేం బామ్మగారూ; బి. ఏ.



పాసయి రెండేళ్ళ నుంచీ ఉద్యోగం కోసం దేశం పట్టుక తిరుగుతున్నాను. ఇంటర్వ్యూల అనుభవం వచ్చిందేగాని ఉద్యోగం రాలేదు. పట్టువదలని విక్రమార్కునిలా మళ్ళీ మళ్ళీ ఇంటర్వ్యూ లకు వెళ్తుంటాను ఉద్యోగం సాధించాలని ప్రయత్నిస్తుంటాను. నా ఈ ప్రయత్నంలో ఎన్ని ఊళ్ళు తిరగాలో. ఏపూటనెక్కడుంటే అదే నా వూరు. ఈపూటకు నాదీవూరే."

బామ్మగారు తర్వాత ప్రశ్న అడిగేరు "తల్లిదండ్రులున్నారా ?"

'ఇదీ ఇంటర్వ్యూ ప్రశ్నలాంటిదే. గుమస్తా ఉద్యోగం చేయటానికి మన ప్రెసిడెంటెవరో, రోదసిలోకి వెళ్ళివచ్చిన కుక్క పేరేమిటో తెలియాల్సిన అవసర మేముంది ? తనకు తల్లిదండ్రులున్నా లేకపోయినా తను చేయగల్గిన సాయం చేస్తా నన్నాడుగదా ?' ఆ మాటే చెప్దామను కున్నాడుగాని, తనెందుకో నిజాన్ని దాస్తున్న ట్లుగా ఆమె పసికడ్తే...? అసలు ఆమెకు కావలసిన సాయమేమిటో తెలిస్తే అందు కనుగుణంగా తను జవాబు చెప్పొచ్చు. ఇంటర్వ్యూ అధికారుల మెంటాలిటీనిబట్టి అభ్యర్థి తన జవాబును 'మౌల్డ్' చేసుకున్నట్లు. కాని, ఆవిడకు కావలసిన సాయం ఏమిటి ? తను తప్పకుండా చేస్తా నన్నా చెప్పదేం ?

తన ప్రశ్నకు రామశర్మ జవాబు చెప్ప టానికి తటపటాయించడాన్ని మరోవిధంగా

కర్త-కర్మ-క్రియ

అర్థం చేసుకుంది బామ్మగారు. అతని తల్లిదండ్రులు చనిపోయి వుంటారని, తన ప్రశ్న కదిలించిన వారి జ్ఞాపకాలు అతన్ని బాధపెట్టాయని, అందుకే అతను వెంటనే జవాబు చెప్పలేక పోతున్నాడని అనుకుంది. అనుకుని "వారు పోయారా నాయనా" అని జాలిగా ప్రశ్నించింది.

ఔనని తలూపేడు రామశర్మ అప్రయత్నంగా... మధ్యాహ్నం జరిగిన సంఘటన గుర్తుకొచ్చిందతనికి. 'అవును, నాకిప్పుడు తల్లిలేదు, తండ్రి లేడు, ఎవ్వరూ లేరు. ఈ లోకంలో నేను ఏకాకిని'. అలా అనుకోగానే అతని కళ్లలో నీళ్ళు చిమ్మినై.

"పాపం! విచారపడకు నాయనా! విచారపడి మాత్రం మనం చేయగలిగినదేముంది? నీకూ, వాళ్లకూ ఋణం తీరిపోయింది. అందరం ఎప్పుడో ఒకప్పుడు వెళ్లిపోవలసిన వాళ్లమే బాబూ! కాస్త ముందు, వెనుక. అంతే తేడా. నా సంగతి చూడరాదూ, పిల్లా, పాప కలుగకుండానే ఆయన కాలం చేశారు. ఈ ఇల్లు తప్పితే మరో ఆధారం చూపించలేదు నాకు. అట్లాగే ఆ యింట, ఈ యింట వంటలు చేసిపెడుతూ పొట్ట పోసుకుంటున్నాను." కళ్లొత్తుకుంది బామ్మగారు.

'పాపం విచారపడకండి బామ్మగారూ...' ఆమె మాటల్ని ఆమెకే అప్పచెప్దామనుకున్నాడు రామశర్మ. కాని అలా చేయలేకపోయాడు. ఇంటర్వ్యూ అధికారుల్ని నొప్పించినందువల్ల ప్రయోజనమేమీ వుండదని అతని అనుభవం.

బామ్మగారు కళ్ళు ముక్కు తుడుచుకుని అంది "రేపటికి పదేళ్ళు నిండుతాయి నాయనా, ఆ మహారాజు పోయి"

ఆ మహారాజెవరో రామశర్మకు వెంటనే అర్థంకాలేదు. చివరికి స్ఫురించింది ఆమె చెబుతున్నది ఆమె భర్తను గురించని.

ఆవిడ మళ్లీ అంది "ప్రతి ఏటా ఆయనతద్దినం శ్రద్ధగా పెట్టిస్తున్నా నాయనా. ఎవరో నీబోటి తండ్రిని బ్రతిమాలుకుని అతని చేతిమీదుగా ఇద్దరు భోక్తలకు ఔపోసన వేయిస్తే, ఏ లోకాన్నో వున్న ఆ మహారాజు తృప్తి పడతాడు. నాకున్నంతలో ఏ లోట్లూ రానివ్వను. నాలుగు కూరల్నూ, నాలుగు పచ్చళ్ళూ, గారెలూ, అరిశలూ అన్నీ చేసి ఔపోసన వేయించుకున్న ఇద్దరికీ, వేసినాయనకూ ఐదేసి రూపాయల చొప్పున ఇస్తుంటాను." చివరి మాటలంటున్నప్పుడు ఆమె తన కళ్లను పెద్దవి చేయటం లాంతరు వెలుగులో రామశర్మ గమనించకపోలేదు.

అప్పుడర్థమైంది రామశర్మకు ఆమె తనను కోరబోయే సాయమేదో.

తన భర్త బ్రతికుండగా బామ్మగారు ఆయన్ను తృప్తిపరచిందో లేదోగాని, ఆయన చనిపోయిన తర్వాత ఆయన తృప్తి పేరిట ముగ్గురు పేద బ్రాహ్మణులకు ఒకపూట కడుపునిండా తిండి పెట్టి ఐదేసిరూపాయల దక్షిణ ఇస్తోందని తెలుసుకుని సంతోషించాడు రామశర్మ. అయితే ఇప్పుడతనికి చిన్న సందేహం ఎదురైంది. ఇద్దరు భోక్తలతో తనను ఒక భోక్తగా ఉండమంటుందా లేక తనను భోక్తలకు ఔపోసన వేసే కర్తగా వ్యవహరించ మంటుందా? ఏదైతేనేం, సునాయాసంగా ఐదురూపాయల సంపాదన, షడ్రసోపేతమైన భోజనం లభించ బోతున్నాయి—వాలే కడుపుకు గంజి నీళ్లు కాకుండా అమృతం దొరికినట్లు, తను చెప్పిన సమాధానాలు ఇంటర్వ్యూ అధికారిని తృప్తిపరచగా టెంపరరీదైనా ఉద్యోగం లభించినట్లు.

తాగిన మూడు గ్లాసుల మంచినీళ్ళు ఏమైనాయో కడుపులో క్షుధాగ్ని తిరిగి ప్రజ్వరిల్లుతోంది. రేపటిభోజనాన్ని తలుచుకుంటే ఇప్పుడే లాలాజల గ్రంథులు చురుకుగా పని చేస్తున్నాయి, ఎప్పుడో జరగబోయే ఇంటర్వ్యూకి ముందుగానే తయారయ్యే నిరుద్యోగిలా.

మరి, తెల్లవారితే తద్దినం గదా, ఇప్పటి వరకూ ఈమె భోక్తలను, కర్తను నియంత్రణ చేసుకోలేదా? రామశర్మలో మరోసందేహం తలెత్తింది.

"ప్రతియేటా వచ్చి తద్దినంపెట్టే సుబ్బావధాని రేపు రావటానికి వీలుపడదని కబురు పెట్టేడు. కారణమేంలేదు, వాళ్ళకి పురుడొచ్చిందిట. మరొకరు దొరుకుతారేమోనని ఊరంతా తిరిగొచ్చాను. కాని ఎవ్వరూ వీలుపడదన్నారు. తిరిగి, తిరిగి కాళ్లు బొబ్బలుపుట్టి ఇంటికి వచ్చిన నాకు నీవు కన్పించి 'నా పేరు రామశర్మ' అని చెప్పేసరికి ప్రాణం లేచివచ్చినట్లైంది.

తనకిచ్చి సుఖపెట్టాలని ఆ శుభోదయాన నిన్ను పంపినట్లుంది'' అంటూ నవ్వింది బామ్మ, సగం పూడిపోయిన పలువరుస కన్పించేలా.

"రామా బామ్మగారూ! ఏం పూటనుంచి వెళ్ళటానికి చార్జీ లేదాగా, ఈపూట ఆకలి తీరేదెలాగా అని ఆలోచిస్తున్న నాకు భగవంతుడే మా యింటి అరుగు చూపి ఆగి పొమ్మన్నారు. పిల్చిన ఇద్దరు అయ్యర్లలో ఒకతను ఇంటబ్బాయికి రాలేకపోయినట్లు, పురుడుపిల్ల సుబ్బావధాని రాలేకపోవటం, రెండో అయ్యర్ని వేసేకావటం నా అదృష్టం'' అనుకున్నాడు రామశర్మ.

"నాయనా, అసలు నీకు వడుగైందా?" సందేహంగా అడిగింది బామ్మగారు.

"అయిందండీ!"

"ఇకనేం, రేపు ఆ యిద్దరు భోక్తలకూ నీవే అవుపోసన పట్టించుకుంటూ కో. క్షణంలో నీరు ఎంటబెట్టి పెడతాను, భోజనంచేద్దువు గాని. ఈపూట నే వెలాగూ భోజనంచేయను గదా! గ్లాసెడు మజ్జిగనీళ్ళతో కడుపునింపుకుని పడుకుంటాను'' అంటూ వంటగది వైపు నడిచిందామె.

'రామశర్మకు గొప్ప చిక్కొచ్చి పడిందిప్పుడు. తనకు వడుగైన మాట నిజమే. కాని అందుకు దాఖలా ఏది? ఎప్పుడో చిన్నతనంలో తనకు ఉపనయనం జరగటం, చెవులు కుట్టించి పోగులు తగిలించటం, పంచ శిఖలు పెట్టించి వటువు వేషం పూర్తిచేసి తనకు వేదం చెప్పించాలని తండ్రి ప్రయత్నించటం, తనకదిష్టంలేక ఇంటో నుంచి పారిపోవటం గుర్తువచ్చాయి. హైస్కూల్లో చదివే రోజుల్లోనే చెవుల పోగుల్ని ఊడదీసేశాడు. ఉపనయనం అయిందన్నందుకు శాశ్వత చిహ్నమైన యజ్ఞోపవీతం చివికిపోయి జీర్ణమై ఏ క్షణంలో తన శరీరాన్ని వదిలిందో తనకే తెలీదు. మరిప్పుడు మెళ్ళో జందెం లేదంటే ఏమంటే ఏం చెప్పాలి? నిజం చెప్తే? జందేన్ని విసర్జించిన నీవు తద్దినం పెట్టటానికి అనర్హుడ వంటుందేమో. రెండు పూటల భోజనం, ఐదు రూపాయలు తనకు దక్కవేమో. నో. నో. అలా జరగటానికి వీలులేదు. తన అవకాశాన్ని పోగొట్టుకోకూడదు.'

"బామ్మగారూ! ఇప్పుడేవస్తా'' అని చెప్పి బయలుదేరాడు రామశర్మ. బజారులో ఏ దుకాణంలోనో ఒక జందెం కొని మెళ్ళో

కర్త-కర్మ-క్రియ

వేసుకుంటే సరిపోతుందని నిర్ణయించుకున్నాడు. అప్పుడతనికి ఎదురుగ వస్తున్న నెక్ టైతో ఒక ఇంటూర్యా వ్యక్తి వెళ్ళిన వైనం గుర్తుకొచ్చింది రామశర్మకు.

విఘ్నేశ్వరుడి పెళ్ళికి వేయి విఘ్నాలన్నట్టుగా రామశర్మకు మరో గండం ఎదురైంది మర్నాడు.

ఉదయం పదిగంటలకల్లా భోక్తలుగా నియమించబడిన ఇద్దరు బ్రాహ్మణులూ వచ్చేశారు. వారిలో ఒకాయనను చూసి రామశర్మ నీరు కారిపోయాడు. ఆయన దీక్షితులు. రామశర్మకు తండ్రి.

దీక్షితులు కూడా రామశర్మను అక్కడ చూసి స్థాణువైపోయారు. క్షణంపాటు



తండ్రీ, కొడుకులిద్దరూ ఒకరి నొకరు చూసుకుని వెంటనే చూపులు మరల్చుకున్నారు.

దీక్షితులు ఇంట్లోకి నడుస్తూ "రాజమ్మా! వంట మొదలెట్టావా?'' అని అడిగేడు.

బామ్మగారి పేరు రాజమ్మ అని అప్పుడే తెలుసుకున్నాడు రామశర్మ.

"ఇంకా మొదలెట్టట మేమిటి, అప్పుడే సగం అయిపోతేను. ఈ విషయం విన్నారా? సుబ్బావధానికి పురుడంటు వచ్చిందిట. మీకు అవుపోసన విడిచేత వేయించడమా అని సతమత మవుతుంటే భగవంతుడిలా వచ్చాడు ఈ అబ్బాయి కార్యక్రమాన్ని తనే వెళ్ళదీస్తానని ఒప్పుకున్నాడు పాపం'' అని చెప్పింది రాజమ్మ.

"అలాగ'' అని రామశర్మ వైపు చూశారు దీక్షితులు. తిరిగి రాజమ్మ వైపు చూస్తూ "ఎవ్వరెవరో విన్నాడిలా వున్నాడు, ఇతని తండ్రి ఉన్నారేమో కనుక్కున్నావా. అలాగైతే పితృకార్యం జరపకూడదు.'' అన్నారు.

"నేనేం తెలివితక్కువదాన్నా, దీక్షితులు గారూ? అన్నీ కనుక్కున్నాను. ఆ అబ్బాయికి తల్లి, తండ్రీ. ఎవరూ లేరుట''

"అయితేసరే... నేను కొంచెం ముందుగానే వచ్చిన వనేమో — మాకు సూతకం వచ్చింది. మనుష్యమైన బంధువుల కుర్రాడొకడు చనిపోయాడు. అందుకని నేను బ్రాహ్మణార్థానికి రాను. మరొకరెవర్నైనా ఏర్పాటు చేసుకో.'' అని రాజమ్మ జవాబు కైనా ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు దీక్షితులు. వెళ్తూ, వెళ్తూ రామశర్మ వైపు తీక్షణంగా చూసి మరీ వెళ్ళాడు.

రామశర్మకు అర్థమైంది తండ్రి అలా ఎందుకు చేశాడో. సూతకం వచ్చిందని చెప్పడం కేవలం సాకు మాత్రమే. బంధువుల కుర్రాడు చావడం కేవలం కల్పనే. తల్లిదండ్రులు చనిపోయారని అబద్ధం చెప్పి తను బామ్మగారి భర్త తద్దినం పెట్టేందుకు కర్తృత్వం వహించడాన్ని సహించలేక వెళ్ళిపోయాడాయన. ఆయన దృష్టిలో బంధువుల కుర్రాడు చావడమంటే తను చావడమేనని రామశర్మ గ్రహించాడు. మరి కొడుకు చనిపోతే తండ్రికి సూతకమేగా.

రామశర్మలో అంతర్మథనం మొదలైంది. తను చేస్తున్నది తప్పా? సంతానం లేని ఒక స్త్రీ భర్తకు తద్దినం పెట్టమని అర్థిస్తే ఒప్పుకోవటం తప్పా? ఉద్యోగం లేక పూట గడుపుకునే మార్గం లేక అనుకోకుండా దొరికిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని రెండు పూటలు తింటే, ఐదు రూపాయలు సంపాదించటం తప్పా? తను చేసిన తప్పు ఒక్కటే. 'తల్లిదండ్రులు పోయారా' అని బామ్మగారు అడిగినప్పుడు కాదని అబద్ధంగా జవాబు చెప్పడం. ఒక విధంగా చూస్తే అది అబద్ధమూ కాదు. వచ్చింగోట్రా [illegible]
[illegible]

ధర్మపథం

— బులుసు వెంకట రమణయ్య

నమ్మకం లేనప్పుడు-

ఈమధ్య ఒక ప్రయాణంలో ఒక వ్యక్తితో మాటలాడు తున్నప్పుడు సందర్భ వశంగా అధ్యాత్మిక విషయ ప్రస్తావన వచ్చింది. అతడు "నాకు విగ్రహారాధనపయి నమ్మకం లేదు. ఏ దేవుణ్ణీ నేను నమస్కరించను. దేవాలయాలు నిరుపయోగాలని తోస్తుంది" అనిఅంటూ తనకు ప్రశాంతి లేదనీ దానికి మార్గమేదో మీకు తెలిస్తే చెప్పండనీ అన్నాడు. ఇట్టి నిశ్చయం కలిగి ఉన్నవారి మనస్సు మారడం కష్టం. వారికి నచ్చ జెప్పడం సాధ్యంకాని పని. "అయ్యా! మీకు అధ్యాత్మికంలో కొంత ప్రవేశమున్నట్లు తెలుస్తున్నది. విగ్రహారాధన ప్రారంభకులకు ఉద్దేశించబడినది మీరు దానికి అతీతులు" అని చెప్పవలసి వచ్చినది. అంతతో నిలుపక ఆయన "బ్రహ్మజ్ఞులను అడిగి తెలుసుకోవా లన్నా సాధ్యంకాదు. నేను చూసిన సన్న్యాసు లందరూ వేషధారులుగానే కానవస్తున్నారు. ఏవో తాత్కాలిక శక్తులను చూపి జనుల్ని స్వాధీనం చేసుకునేవారే చాలా మంది కాన వస్తున్నారు. వారిలో ఏదో స్వార్థమే కాన వస్తున్నది. ప్రజలను వారు మోసగిస్తున్నా రనే నా నమ్మకం. అందువల్ల వారినికూడా నమ్మను" అని అన్నాడు.

"అందరుసన్న్యాసులూ అట్టివారుకారు. వారిలో మహనీయులు లేకపోలేదు. మొత్తం మీద అందరినీనిందించకూడదు. తత్త్వజ్ఞులైన మహనీయులున్నూ ఉన్నారు. వారిని ఆశ్రయిస్తే ప్రశాంతి మార్గం తప్పక తెలుస్తుంది" అని చెప్పగా, అతడు "అందరూ ఒక్కలాగే కానవస్తారు. ఎవరు సరియైన వారో తెలుసుకోవడం సాధ్యంకాని పని. అందువల్ల అయోగ్యులెవ్వరిపైని నాకు విశ్వాసం లేదు" అని ఖచ్చితంగా చెప్పాడు.

అప్పుడు నాకు— శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు కొన్ని దశాబ్దాల కిందట అమెరికన్ తత్త్వాన్వేషి పాల్ బ్రంటను దొరగారికి చెప్పిన మాట జ్ఞప్తికి వచ్చింది. వారు చెప్పిన దేమిటంటే- "మీకు ఎవ్వరూ నచ్చకపోతే- ఇతరులపై ఆధార పడడం మానివేసి స్వయంగానే ధ్యానం అలవాటు చేసుకోవాలి. ఉత్తమ విషయాలను ఆదరాను రాగాలతో భావనచెయ్యాలి. తరుచుగా ఆత్మ విషయమై చింతన చెయ్యాలి. ఈ ఆత్మ చింతన ఆత్మను మీ సమీపానికి తెస్తుంది. ఉదయం, సాయంకాలం ధ్యానానికి అనుకూలమైన సమయాలు. పడక నుండి లేవగానే ధ్యానం చెయ్యడం అత్యుత్తమం. ఉదయ, సాయం సమయాల్లో లోకం ప్రశాంతంగా వుంటుంది. ధ్యాన వ్యతిరేక విషయాలు తక్కువగా ఉంటాయి. ఇలా చేస్తే భగవంతుడే తగిన ఉపదేశమిస్తాడు" అని.

తర్వాత అతనేమీ ప్రశ్నించలేకపోయాడు.

కర్త-కర్మ-క్రియ

విశాంటిది? "ఛీ. అప్రాచ్యుడా. ఎందు కొచ్చావురా తిరిగి? కని, పెంచి, పెద్దచేసి జాతకర్మ, నామకరణ, ఉపనయన సంస్కారాలన్నీ నీకు చేసినందుకు మాకు నువ్వు చూపిన కృతజ్ఞతఇంటినుంచివెళ్ళిపోవడమా? ఆ క్షణం నుంచే నీకు మేము మృత తుల్యులం. మాకూ నీవంటే అంతే. ఇప్పుడు నీకు మేము తల్లిదండ్రులముకాము, నీవు మాకు కొడుకువీ కావు." అన్నాడు తండ్రి. 'అయిందేదో అయింది. వచ్చినవాడ్ని తిరిగి వెళ్ళమనకండి. ఎంత కాదనుకున్నా వాడు మనకు జ్యేష్ఠ పుత్రుడు'అని తల్లి కన్నీళ్ళు పెట్టుకుంటే 'జ్యేష్ఠ పుత్రుడు కాదు, జెష్ట పుత్రుడు'అని ఈసడించాడు తండ్రి.

మరి తను తలిదండ్రులు లేరని చెప్పడం అబద్ధమెలా అవుతుంది?

"ఇప్పుడెలా కిష్టప్పా" రాజమ్మ అడిగింది దీక్షితులుతో వచ్చిన రెండవ బ్రాహ్మణుడ్ని.

"ఏలా ఏముంది రాజమ్మక్కా, నీవు వంట పూర్తి చేసెయ్. నేవెళ్ళి రెండో భోక్తగా ఎవరినైనా పిల్చుకవస్తాను. మా యిద్దరికి ఇతను అపోసన వేస్తాడు. నీ మొగుడి తద్దినం దివ్యంగా వెళ్ళిపోతుంది" అన్నాడు కిష్టప్ప బయటకు వెళ్ళటానికి ఉద్యుక్తుడౌతూ.

మరోగంటలో కిష్టప్ప ఒక వృద్ధ బ్రాహ్మణుడ్ని వెంటబెట్టుక రావడం, వారిద్దరూ స్నానాదికాలు పూర్తిచేసుకుని రామశర్మచేత శ్రాద్ధకర్మ తంతు జరిపించడం పూర్తయింది. భోక్తలిరువురూ భోజనం ముగించుకుని, రావలసిన దక్షిణ ఇప్పించుకుని వెళ్ళిపోయారు.

రాజమ్మ రామశర్మకు భోజనం వడ్డించింది. విస్తరినిండాఉన్న నాలుగు కూరలూ, నాలుగు పచ్చళ్ళూ, పప్పూ, గారెలూ, అరిశలూ రామశర్మలోని జిహ్వాచాపల్యాన్ని పరీక్షిస్తున్నై. ఇక అపోసన పట్టడమే తరువాయి, సుష్టుగా భోజనం చేయవచ్చు. అపాయింట్ మెంట్ ఆర్డరు చేతికివచ్చింది. ఇక ఫలాన్ని అనుభవించడమే తరువాయి.

రామశర్మ చేతులో నీళ్ళు పోసుకుని అపోసన పట్టడానికి ఉద్యుక్తుడైనాడు. కాని మంత్రం గుర్తుకు రాలేదు, ఈ అలవాటును ఏనాడో మానుకున్న రామశర్మకు. చేతిలోని నీళ్ళను విస్తరి చుట్టూ తిప్పడమే శరణ్యమనిపించింది.

సరిగా అప్పుడే కిష్టప్ప వగర్చుకుంటూ వచ్చాడు. రామశర్మ, రాజమ్మ ఆశ్చర్యంగా చూశారతనివైపు.

"రాజమ్మక్కా! ఇది విన్నావా, ఎంత ఘోరం జరిగిందో? దీక్షితులుగారు ఇక్కడ్నుంచి ఇంటికి వెళ్ళగానే గుండె పోటొచ్చి పడిపోయాడట. డాక్టరొచ్చి చూసి, చనిపోయాడని చెప్పాడుట" అన్నాడు కిష్టప్ప.

"నారాయణ, నారాయణ. ఎంతఘోరం" అంటోంది రాజమ్మ.

రామశర్మ చివాలున లేచాడు. బట్టలు మార్చుకోడానికి వరండాలోకి నడిచాడు.

"అదేమిటి బాబూ. భోజనం చేయకుండా ఎక్కడికి వెళ్తున్నావ్" ఆశ్చర్యంగా అడిగింది రాజమ్మ.


రామశర్మ మాట్లాడలేదు. తలవంచుకుని మౌనంగా వీధి వాకిలి దాటేడు, నీ ఉద్యోగం నాకక్కర్లేదని విసవిసా వెళ్ళిపోయే అభ్యర్థిలా.

"బాబూ, రామశర్మా...నీ ఐదు రూపాయలు..." ఆమె మాటలు వీధివాకిలి వరకే వెళ్ళగలిగేయి.




ఛాంపియన్ డిటర్జెంట్ కేక్!

1అప్



శుభ్రతా, సువాసనా, మెరుపూ
సమకూర్చే ఛాంపియన్!


మురికిపై విజయం!



అధికశక్తిగల వన్-అప్,
మురికిని నామరూపాలు
లేకుండా తుదముట్టించి,
మురిపించే మెరిపించే
శుభ్రత నిస్తుంది!

వన్-అప్ లోని అధిక శక్తివంతమైన పదార్థాలు, లోపలికి చొచ్చుకుపోగల, తీవ్రంగా పనిచేసే నురగనూ, అధికంగా తెలుపుచేసేవాటినీ సమకూరుస్తాయి. అందుకే వన్-అప్, లోపలదాగిన మురికిని అంతా తీసేసి, బట్టలని శుభ్రపరుస్తుంది—దాంతో తెల్లవాటికి మరింత తెలుపు, రంగువాటికి మరింత మెరుపూ వస్తుంది.


బట్టలకు సంరక్షణ!



సుతిమెత్తని వన్-అప్ మీ
బట్టలను పూర్తిగా సంరక్షించి,
వాటికి సుగంధాన్నిచ్చే ఓ
తాజాదనాన్ని తెస్తుంది!


వన్-అప్, శక్తివంతమైనదైనా ఎంతో మృదువుగా పని చేస్తుంది. ఎందుకంటే దీనిలో హానికరమైన పదార్థాలేమీ లేవు గనక. చక్కని సుగంధం చిలికించే వన్-అప్, మీ బట్టలపై మృదుత్వంతో పనిచేస్తుంది. దాంతో అవి సుగంధం తాజాదనంతో రూపొందుతాయి.

డబ్బు ఆదాతో ఉపకారం!




వన్-అప్‌లోని మన్నగల
శక్తి, మరీ మరీ, ఉతికిన
ప్రతిసారీ డబ్బును ఆదా
చేస్తూనే ఉంటుంది!

వన్-అప్, మరే యితర డిటర్జెంట్ కేక్‌కన్నా ఎక్కువ కాలం మన్నుతుంది. ఎందుకంటే, వాడగానే దబ్బున అరిపోతుంది గనక. అంటే వాడే ప్రతిసారీ మీరు డబ్బును ఆదా చేస్తున్నారన్నమాటే!



ASP/WL-1 UP IA

విట్‌కో లిమిటెడ్, కాలోల్ 389 330, గుజరాత్.



ముష్టివాళ్ల నిజాయితీ!

అంబాలాలో పంజాబ్ నేషనల్ బ్యాంకు గౌరవ ప్రదమైన జీవితం గడపడానికి కొంతమంది ముష్టివారికి అప్పులు యిచ్చిందట. ఆ అప్పులు పుచ్చుకున్న ముష్టివారందరూ తోసు మొత్తాలను సకాలంలో బ్యాంకుకు తిరిగి చెల్లించేశారట. ఇది చాలా సంతృప్తికరమైన విషయమనీ, ధనిక తాము నమ్మి మొప్పాయి నుంది ముష్టివారికి ఇలా జయప్రదంగా అప్పు యివ్వగలిగామనీ ఆ పంజాబు నేషనల్ బ్యాంకు మేనేజరన్నారట. ఇంతకూ ఆ ముష్టివారు ఏ వ్యాపారం చేసి అప్పు తిరిగి చెల్లించారో తెలియలేదు కదా! గుప్పెల చెప్పు దేవుడెరుగు!

రెప్పవేయకుండా 33 గంటలు!

కోయంబత్తూరులో యస్. పార్థసారధి అనే 26 ఏళ్ళ యువకుడు ఏకధాటిగ ముప్ఫైమూడు గంటల కాలం కన్ను రెప్పపాటు లేకుండా చూస్తూనేవుండి ప్రపంచ రికార్డు స్థాపించాడట. కోయంబత్తూరులోని సిటీక్లబ్‌లో పులుపురి ఎదుట యితను స్థిరంగా గుడ్లప్పగించి చూస్తున్నాడట. అప్పటి గాలి కానీ, దుమ్ము కానీ, కోయంబత్తూరు దోమలు కానీ అతని కంటి శక్తిని ఏమీ చేయలేకపోయాయట. శ్రమవల్ల కళ్ళవెంట కారిన నీరు ఆ కాలంలో ఒక గ్లాసు నిండిందట. ఇంతకుముందు క్రితం విరామంలేకుండా నడిచి ప్రపంచ రికార్డు స్థాపించాడట. కృత్వాపిగార్ధభ రోదనం, ఏనకేనోపాయేన ప్రసిద్ధః పురుషో భవేత్ అని ఆర్యులన్నారు. ఏ పనయినా చేసి ప్రసిద్ధుడవ వోయ్ అనే కదా దాని భావము!

వ్యాపారంలో నష్టం— భార్యా బిడ్డలతో ఆత్మహత్య

తిరునల్వేలి జిల్లాకు చెందిన ఆర్. పి. పట్టి గ్రామవాసుడు 31 ఏళ్ళ పరమశివం అనే అతను చిట్‌ఫండు ఒకటి నడిపేవాడట. ఆ వ్యాపారంలో

షైలాక్కుని డైరీ

తీరని నష్టం రావడంవల్ల ఖాతాదారులందరూ తమతమ డిపాజిట్లను తిరిగియివ్వమని తొందర పెట్టారట. వేరే గత్యంతరం లేని పరమశివం 29వ తేదీ రాత్రి నిద్రపోతున్న తన భార్య 31 ఏళ్ళ సరస్వతిని, నాలుగేళ్ళ కొడుకును, రెండేళ్ళ కూతురును కత్తితో పీకలు కోసి చంపేసి, తాను కూడా అదే కత్తితో పొడుచుకుని ఆత్మహత్య చేసుకున్నాడట.

గోవా దంపతుల పైచేయి!

పదహారు సంవత్సరాల క్రితం గోవాలో జాన్ డికోస్టా అనే ఆయన పెళ్ళిచేసుకుని ఏటికి ఓ సంతానాన్ని కంటూ, యీ ఏడు తమ పెళ్ళి రోజునాటికి వేడుక జరుపుకున్నాడట. ఆ రోజు అతని భార్య 13వ సంతానాన్ని కన్నదట. గోవాలో పదముగ్గుర్ని కన్న జంట వీరేనట. ఆయన చాలా గర్వపడ్డాడట తనకు వచ్చిపడిన గొప్పదనానికి.

నూరేళ్ళకో అంగుళం!

ఇంగ్లాండు దేశం ప్రతినూరుసంవత్సరాలకూ ఓ అంగుళం సముద్రంలో కృంగిపోతున్నట్లు భూగోళ శాస్త్ర విజ్ఞానులు అన్నారట. నూరేళ్ళకో అంగుళమే కదా!

నగల కోసం యజమానురాలిని చంపిన నౌకరు

ఢిల్లీకి చెందిన 32 ఏళ్ళ కుమారి షానా అనే ఆమె ఎవరెడీ బ్యాటరీ కంపెనీలో సెక్రటరీగా పని చేసేదట. ఆమె యింట్లో పనిచేసే 24 ఏళ్ళ రామ్‌సింగ్ అనే అతను, అతని స్నేహితుడు ఆమె యింట్లో దొంగతనం చేయడానికి పథకం వేశారట. ఆ పథక ప్రకారం ఆమె బాత్‌రూములో వుండగా యింట్లో జొరబడి, పెట్టెలూ వగైరా వెతుకుతూండటం ఆరంభించారట. ఆలోగా ఆమె గమ్మున బాత్‌రూములోంచి బయటకు వచ్చేసరికి రామ్‌సింగ్ వెంగునవెళ్ళి ఆమె అరవకుండా నోరు మూసేశాడట. అతని కళ్ళు ఆమె మెడలో నగలమీద పడ్డాయట. వాటికోసం పెనుగులాటలో ఆమె కూడా యథాశక్తి వారితో కలబడ్డదట. స్థితి శృతిమించినందువల్ల వారు కంగారుపడి, కత్తితో కసకసా ఆమెను మెడమీద పొడిచి పారిపోయారట. ఆ పారిపోవడంలో రామ్‌సింగ్ తన చెప్పులు వదిలిపోయాడట కంగారులో. షానా విలవిల్లాడి రక్తపు మడుగులో తన్నుకు ప్రాణాలు వదిలేసిందట.



మరింత రంగు సింగారంతో కన్నుల పండువుగా పుష్పించుతోంది బిన్నీ

అందాలుచిందే వెన్నో జరుగుతున్నవి బిన్నీలో. ఇంపైన రంగు...
సొగసులు చిలికే ప్రింటులు... నమ్మకంగా వాడదగిన బిన్నీ నూలు
మరియు పోలిస్టర్ దుస్తులు కొత్తకొత్త అందచందాలతో
అలరారేటట్లు తయారుచేయబడుతున్నవి.
దయచేయండి. మీకు సమీపంలోగల బిన్నీ వ్యాపారికొట్లో
చూడండి బిన్నీ సరికొత్త అందచందాల దుస్తులు!



వారఫలం

3-11-1978 శుక్రవారం మొదలు
9-11-1978 గురువారం వరకు

మేషం :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు-అలంకార వస్తువులు కొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృషభం :— మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం బాగుంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతిలభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు-ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిధునం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం అఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

కర్కాటకం :— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు-ఆరోగ్యం బాగుండదు. దైవ కార్యాలు నెరవేరతాయి.

సింహం :— సాహసిక వ్యవహారాలుబాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి, వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :— మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయంబాగుంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయవ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది, బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలనువింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు-విలాస వస్తువులు కొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీ మంచి తనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

ధనుస్సు :— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.


మకరం :— శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు-ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కుంభం :— రావలసిన డబ్బు అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఫలితంలేని శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం అఖరులో వ్యతిరేక పరిస్థితి యేర్పడ గలదు. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

—మహేష్

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనాన్ని సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రైలు మోస్తరుగానే మీకు కూడా ప్రతీ రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి. అందుచేతనే ప్రతీ ఉదయం మీరు బూస్ట్ సేవించాలి.

మీరు చకచకా పనులు చేసుకొనడంలో మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం. ముఖ్యంగా పనిలోను. ఆటల్లోను అదనంగా శక్తిని వెచ్చించే మీ పిల్లలకు ఇది కావాలి.

వారికి బూస్ట్ యివ్వండి. ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసింది.

సంపన్నమయిన క్రీమ్‌తో కూడిన బూస్ట్ మీకు మరింతగా శక్తినిస్తుంది. ఎందుచేతనంటే ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను, గోధుమతోను, బార్లీ మాల్ట్‌తోను, కోకోతోను తయారయింది.

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకుగాను, ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి.

అంతేకాదు. బూస్ట్‌కి. మీ కుటుంబమంతా కూడా యిష్టపడే క్రీమ్ మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన ఉన్నాయి. బూస్ట్, మీ రోజుని ప్రారంభించేందుకు ఖచ్చితమైన మార్గం—ప్రతీ రోజు.

రెండు సైజులలో లభిస్తుంది.

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

B-4575-TEL-1





'వియ్యాలవారి కయ్యాలు'లో కృష్ణ, జయప్రద.

మరో సీత కథలో హీరో చెప్పిన మరో కథ

డ్రెస్ చేసుకుంటూన్న రాజా (మురళీ మోహన్) "వాణీ!" అని తేలు కుట్టినట్టు అరిచాడు.

"వస్తున్నానండీ!" అంటూ వాణి (ప్రభ) కెమెరా ముందుకు వస్తూ "ఏమైందండీ?" అంది గాభరాగా.

"బాధగా అరిస్తేనేతప్ప – ప్రేమగా పిలిస్తే రావన్నమాట?"

"చాల్లెండి సరసం. అవతల మీ చెల్లి, బావగారూ వున్నారు. పొయ్యిమీద మూకుడు పెట్టొచ్చాను."

"మూకుడుమీదున్న ప్రేమలో సగం ఈ మొగుడిమీదుంటే ఎంత బాగుండిపోయేది?" అన్న రాజా, భార్య వెళ్ళబోతూంటే, "బూట్లేవీ?" అన్నాడు.

"బల్లకిందున్నాయి."

"పెన్నేదీ?"

"చొక్కా జేబులో వుంది."

"దువ్వెనేదీ?"

"బల్లమీదుంది?"

"ముద్దు?"

"బల్లమీదే వుంది."

"ముద్దు వుండాల్సింది బల్లమీద కాదోయ్– బుగ్గమీద!" అంటూ భార్యను కావలించుకునేసరికి అతని చెల్లెలు జయ (జయమాలిని) హఠాత్తుగా ఆ గదిలోకి వచ్చింది ఏదో పనిమీద. భార్యాభర్తలిద్దరూ మహా అవస్థలో పడిపోయారు. రాజా వెంటనే సంబాళించుకొని, సమర్ధించుకోడానికి "అప్పుడు హీరో, హీరోయిన్ని యింత దగ్గరికి తీసుకొని పాడతాడన్నమాట అదీ యివేళ రికార్డ్ చేసే సాంగ్," అన్నాడు.

ఎస్. గోపాలకృష్ణ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో చిత్తూరు పి. ఎం. షణ్ముగం నిర్మించే "మరో సీత కథ" చిత్రంలో మురళీ మోహన్ గాయకుని పాత్ర ధరిస్తున్నారు. "రావణుడే రాముడైతే, కోరికలే గుర్రాలయితే, శివకేశవులు, పట్నంపిల్ల" వగైరా చిత్రాల్లో నటిస్తూన్న మురళీమోహన్ – శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్ కంబైన్స్, ఎ. ఎ. కంబైన్స్, ఉదయలక్ష్మి ఆర్ట్స్, దేవేంద్ర మున్నగు సంస్థల చిత్రాల్లో తనకు చక్కని పాత్రలు లభించినట్లు చెప్పారు.

ప్రభ – ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి కొత్త చిత్రంలో, "కోరికలే గుర్రాలయితే, శివకేశవులు, సీతాపతి సంసారం, రాముడు – రంగడు, ధర్మం దారి తప్పితే, తీర్థయాత్ర", జయభేరీ, నవత ఆర్ట్స్ వారి చిత్రాలతోపాటు 4 తమిళం, 1 కన్నడం, 2 తమిళ చిత్రాల్లో నటిస్తున్నారు. "నాదీ ఆడజన్మే" మలయాళ చిత్రంలో ఈమే నాయిక.



'లాయర్ విశ్వనాథ్'లో జయసుధ

జి. వి. జి. పేజీ

పట్నంపిల్ల పల్లెలో

పట్నంలో పుట్టి పెరిగిన శ్రీదేవి విధివశాత్తు దిక్కులేనిదై, పల్లెలో వున్న తన స్నేహితురాలి దగ్గరికి చేరుతుంది. ఈ పట్నంపిల్ల గురించి ఆ పల్లీయులు నానావిధాల మాట్లాడుకుంటూంటారు. అడుగడుగునా ఆపదలు, అపనిందలు ఎదురైనా — తన ఆరాధ్యదేవత దుర్గాదేవిపై భారంవేసి, క్రమక్రమంగా ఆ గ్రామీణుల ఆదరాభిమానాలకు చేరువవుతుంది పట్నంపిల్ల.

ఆనాడు ఆ గ్రామానికి పర్వదినం. అమ్మవారి ఉత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నారు. ఆ వేడుకలు తిలకిస్తూన్న శ్రీదేవిని — అవకాశం కోసం నిరీక్షిస్తూన్న మోహన్‌బాబు అపహరించుకు

పళ్ళెం. సిన్నిని మనువాడాలంటే తాళిబొట్టు కోసం కాసు బంగారం తెమ్మన్నాడాళ్ళయ్య... నాకు అయ్యా అమ్మా అన్నీ తవరేగదా? తవరి సేతి మీదగా తాళిబొట్టు దయచేస్తే..."

"నేనా! నీ బాబు ముల్లేం దాచిపెట్టావా? ఎదవా, పోఫో!"

"అదేంటి, దొరా! నీకాడ నాది శాలా డబ్బుందటగా?"

"ఎవడ్రా ఆ కూత కూసింది? నోర్మూసుకు పోరా ఎదవ గోల... ఎదవ గోల..."

"మరి... తాళిబొట్టుకు బంగారం...?"

"బంగారం లేదు; బూడిదా లేదు ఫో — నీ మొకానికదొక్కటే తక్కువ."

"కాదనకు, దొరా! నువ్వెందరికీలేదు డబ్బు? సంతపాడు నుంచొచ్చిన సానిదానికి ముఖం బాగుందని ముక్కుపుడక పెట్టావు. సింతాలుకి వంద రూపాయలిచ్చి, బస్సుకి పావలా డబ్బులు కూడా ఇచ్చి పంపావు. సింతాలు సెల్లికి మాట పదహార్లిస్తూ, సింగపూరు సిల్కుచీర పెట్టావు. నేను అళ్ళకన్నా సచ్చా?"

"ఒరే గాడిదా! వాళ్ళకీ నీకూ పోలికేంట్రా? సీసా సారాయకీ—కడివెడు నీళ్ళకీ సాపత్యమేంట్రా? పోఫో!"

"తాళిబొట్టుకి బంగారం తెచ్చి మనువాడతానని మాటిచ్చాను దొరా సిన్నికి."

"మాటిస్తే మల్లా తీసేసుకోరా! మాటిచ్చాడంట — అరిచ్చంద్రుడు!"

"నువ్వు సుందరమ్మకి మాటిచ్చి కాదని గొంతు కోశావుగాని, నేనట్టా సేయలేను."

పోతాడు తన ముఠాతో — అని వివరించారు డైరెక్టర్ కె. సత్యం ఉమాదేవీ పిక్చర్స్ "పట్నం పిల్ల" సెట్‌లో. కె. తాతాజీ నిర్మిస్తున్న ఈ వర్ణ చిత్రంలో కమలహాసన్, సారథి, సత్యప్రియ, రమాప్రభ ఇతర నటవర్గం. వీటూరి రచయిత. సత్యం సంగీత దర్శకుడు. సాయికుమార్ ఛాయాగ్రాహకుడు. మేడిశెట్టి అప్పారావు సహదర్శకుడు.

"మన ఊరి పాండవులు"లో దొర నిజ స్వరూపం

దొర (రావు గోపాలరావు) స్వింగ్ చైర్‌లో కూర్చొని ఊగుతున్నాడు. భీముడు (గీతాప్రసాద్) వచ్చాడు.

"దండాలు దొరా, దండాలు! దొరా! మరే... నేను ఎర్ర నర్సిగాడి కూతురు చిన్ని లేదూ? దాన్ని..."

"కడుపు చేశావా? ఎన్నో నెల?"

"ఛీ ఛీ... అదేంటి దొరా? దానిమీద మనసు పడి, మనువాడాలని..."

"ఓరి గాడిదా! ఇన్నాళ్ళూ నా దగ్గరుండి నువ్వు నేర్చుకున్నదిదా? ఓరి సన్నాసీ! మనసు పడితే పడు. పద్నార్లు పడు... బువ్వ దిన్నాక ఆ ఎంగిలాకు విసిరిపారెయ్యాల కానీ — కడిగి ఇంట్లో పెట్టుకుంటార్రా?"

"దొరా! నా సిన్ని ఎంగిలాక్కాదు. ఎండి

అంతే. దొరకు ఆగ్రహం ఆగిందికాదు. భీముడి చెంప చెళ్ళుమనిపించాడు. కర్రతో చితక బాది, కాలితోకూడా తన్నాడు. తూలి అవతలపడ్డ భీముడు ఆవేశంతో పక్కనున్న బల్ల విరిగిపోయేలా గుద్ది, "దొరా! ఇరవై ఏళ్ళుగా చాకిరీ చేసి, సేవదేరిన సెయ్యిది. నీ ఉప్పుతిన్న యిశ్వాసానికి ఎనక్కి తగ్గింది. ఈ సెయ్యే నీమీద కొచ్చిందో — పచ్చడైపోతావు!" అని గర్జిస్తూ, విసురుగా వెళ్ళిపోయాడు.

హీరో కృష్ణంరాజు సమర్పించే జయకృష్ణ మూవీస్ "మన ఊరి పాండవులు" వర్ణ చిత్రానికి బాపు దర్శకుడు. ముళ్ళపూడి రచయిత. బాలూ మహేంద్ర ఛాయాగ్రాహకుడు. మహదేవన్ సంగీత దర్శకుడు. జయకృష్ణ నిర్మాత.

156 కు పైగా తమిళ చిత్రాలా?

"70 కలర్, 86 మామూలు చిత్రాలు తమిళంలో తయారవుతున్నాయి. విజయదశమినాడు 50 కి పైగా కొత్త చిత్రాలు ప్రారంభం కానున్నాయి. వీటిలో ఎన్ని పూర్తయి విడుదలకు నోచుకుంటాయో, ఎన్ని విజయవంతమవుతాయో! మొత్తంమీద తెలుగు చిత్ర పరిశ్రమకు పట్టిన గతే తమిళ చిత్ర పరిశ్రమకు కూడా పట్టబోతోంది!" అన్న ఆందోళనను వ్యక్తం చేశారు పలువురు తమిళ చిత్ర నిర్మాత లిటీవల.

'మనవూరి పాండవులు'లో గీత





'రామబాణం'లో కృష్ణంరాజు, లత

సినిమా విశేషాలు

ఏ. ఎన్. ఆర్. జన్మదినోత్సవం

54 ఏండ్ల క్రితం ... ఈ భూమాత ఒక ప్రతిభావంతుడిని సెప్టెంబరు యిరవైన పుట్టించింది. ఆ మహామనీషికి 55 వ పుట్టినరోజు భాగ్యనగరంలో జరిగింది. ఆ వేడుకలో ఈ రచయిత పాల్గొన్నాడు.

సెప్టెంబరు ఇరవై ... ఉదయం ఆరుగంటల సమయం. శ్రీ నాగేశ్వరరావు పదహారణాల ఆంధ్రమూర్తిగా తన భవంతి వాకిట నిలబడి ... అభిమానిస్తూ ... ఆశీర్వదించడానికి వచ్చిన వేలమందిని చిరునగవుతో మేడ పైకి ఆహ్వానించి క్షీరాన్న ఫలహారములతో ఆనందపరచారు. ఆరోజు ... బంధువులు, పాత్రికేయులు ... ఆత్మీయులు ... చిత్ర నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పర్సనల్‌గా వచ్చి ... శ్రీ అక్కినేనిని గ్రీట్ చేశారు.

అక్కినేని అభిమాన సంఘ సభ్యులు ... వారి కథానాయకుడితో ఎన్నెన్నో సంశయాలను నివర్తి చేసుకున్నారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు... శ్రీ అక్కినేని ఎంతో వినమ్రంగా, విధేయ పూర్వకంగా రిప్లయి యిచ్చారు. "అక్కినేని యీజ్ ఎంబాడీమెంట్ ఆఫ్ కల్చర్ అండ్ డీసెన్సీ", అన్నారు, ఒక విఖ్యాత విద్వాంసుడు.

మీ జన్మదిన కోరిక ఏమిటి అని ఈ కలం ప్రశ్నించింది. "మంచి చిత్రాలు రావాలి ... ఆ చిత్రాలకు ప్రజాదరణ లభించాలి," అన్నారాయన.

హరిప్రసాద్‌కు "బంగారు బాట"

కొత్త నటుడు హరిప్రసాద్ జీవితంలో "బంగారు బాట"ను సృష్టించగలదు ప్రజా దర్శకుడు, శ్రీ దాసరి నారాయణరావు నిర్మించిన స్కోప్ చిత్రం "శివరంజని" అని ఘంటాపథంగా చెప్పొచ్చు. దాసరిగారి దర్శకత్వంలో తర్ఫీదు పొందిన ప్రతి తార నేడు తారాపథంలో వుజ్వలంగా వెలుగుతున్న నిజం అందరికీ తెల్సిందే.

"శివరంజని" చిత్రంలో నటించిన హరిప్రసాద్ కూడా చక్కటి నటుడిగా పేరు సంపాదించే శుభదినం దగ్గర పడిందనడానికి నాందీయే "శివరంజని" చిత్రంలో అతని ప్రసాద్ పాత్ర పోషణ. ఏ సీనులోనూ అతి చేయకుండా, డైలాగులను చాలా స్పష్టంగా, ముఖ కవళికలను చాలా క్లియర్‌గా సెల్యులాయిడ్‌పై చూపగలిగి సక్సెస్‌ఫుల్ నటుడిగా ముద్ర వేసుకుంటాడు హరిప్రసాద్. దాసరిగారి స్కూల్లో చదువుకుంటే ముందు జీవితానికి ఎంత మంచి దారి ఏర్పడుతుందనే నిజాన్ని గుర్తుంచుకుని మరి నటించాడు ప్రసాద్. అదే అతని విజయానికి పచ్చ పతాకం ఎగురవేసింది. ప్రసాద్ నటనలో ఒక అగ్రనటుని ఇన్‌స్పిరేషన్ అక్కడక్కడా కన్పిస్తోంది.


ఈశ్వర్రావు ద్విపాత్రాభినయం

"సంజయ్ ఆర్ట్స్‌వారి 'బంగారు బాట' చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తున్నాను సార్. నా సినిమా జీవితానికిదో అగ్నిపరీక్ష. ఈ పరీక్షలో వుత్తీర్ణుడు కావాలని నా శాయశక్తులా కృషి చేస్తున్నాను. తండ్రీ, కొడుకులుగా నటించడం ఇదే మొదటిసారి. మా గురువుగారు శ్రీ దాసరి నారాయణరావు ఆనాడు నాకిచ్చిన ఇన్‌స్పిరేషన్‌తోనే ఈనాడు నేనీ పాత్రపోషణకు అంగీకరించాను" అన్నారు "స్వర్గం – నరకం" చిత్ర నాయకుడు ఈశ్వర్రావు.

"శ్రీ దాసరి నారాయణరావును నేను ఎప్పటికీ మరచిపోలేను. వారి ఋణం తీర్చుకోలేను. వారంటే నాకు ఎంతో గురుభక్తి అంటే కొందరు నమ్మకపోవచ్చు. కానీ నా గుండెలనిండా నిండిన ఆ గొప్ప వ్యక్తిని గూర్చి నేను పైకి అంతగా చెప్పలేకపోవచ్చు. మళ్ళీ వారి ద్వారానే నేను జాక్‌పాట్ కొడ్తాననే దృఢ నమ్మకం నాకుంది. ఆ రోజు కోసమే ఎదురు చూస్తున్నాను" అన్నారు ఈశ్వర్రావు.

'సీతాపతి సంసారం'లో




అజయ్ ఆర్ట్ పిక్చర్స్
శ్రీరామరక్ష
ఈస్ట్‌మన్ కలర్
ఆంధ్ర: నవయుగ
నైజాం: శ్రీలక్ష్మీచిత్ర
సీడెడ్: సుపర్ణా
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని రామారావు
నిర్మాత: "మన" సత్యం (జైహింద్ స్టూడియోస్)

సినిమా

కమల్ ప్రియురాలిగా రోజారమణి

రీసెంట్‌గా పెండ్లి చేసుకున్న కమల్‌హాసన్ను అర్జంట్‌గా ప్రేమించేసిందట రోజారమణి. నిజజీవితంలో కాదుసుమా! సినిమాలో. యస్. బి. యస్. ఫిలింస్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న వర్ణ చిత్రంలో బాధ్యత తెలియని ఓ జల్సారాయుడిగా కమల్‌హాసన్, అతని ప్రియురాలుగా రోజారమణి నటిస్తున్నారు. ఇప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తయిందీ చిత్రం. జయసుధ, రమాప్రభ, పండరీబాయి, జయ, ప్రభాకరరెడ్డి, కాంతారావు, సారధి, రావికొండలరావు, ప్రముఖ రచయిత సి. యస్. రావు తదితర పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి బాలుమహేంద్ర (కెమెరా), జంధ్యాల (మాటలు), వేటూరి సుందరామ్మూర్తి (పాటలు), రాజన్ - నాగేంద్ర (సంగీతం), తోట (కళ), కె. వి. క్రిష్ణయ్య (సహకార దర్శకత్వం) సాంకేతికబలం.

రోజాకు పేరు తెచ్చిన వయసు చిత్రం

"వయసు పొన్ను" అనే తమిళ చిత్రంలో నటించిన రోజారమణికి ఆ రంగంలో మంచి పేరొచ్చింది. రోజా ప్రూవ్‌డ్ హర్ ఎబిలిటీ. తెలుగులో రోజా నటిస్తున్న చిత్రాలు అంతగా కన్పడడంలేదు. "వయసుపొన్ను" తర్వాత రోజా తమిళంలో బిజీ అవుతుందేమో! తెలుగులో "పునాదిరాళ్లు" చిత్రం విడుదలైతే, రోజారమణికి మంచి గుర్తింపువచ్చే అవకాశం లేకపోలేదు. ఫేస్ విషయంలో రోజా ఇంకాస్త జాగ్రత్త తీసుకుంటే బాగుంటుందేమో!

పంచప్రాణాలు

తొలిసారిగా తెలుగులో కొంతమంది సాంకేతిక నిపుణులు కల్సి నిర్మిస్తున్న చిత్రం "పంచప్రాణాలు." రాఘవేంద్ర శ్రీ ఆర్ట్స్ బ్యానరుపై నిర్మింపబడే ఈ చిత్రానికి మధురాధర్ కథ, మాటలను, ఉపేంద్రకుమార్ సంగీతాన్ని, సుఖదేవ్ ఛాయాగ్రహణాన్ని సమకూరుస్తున్నారు.

హేమాంబరధరరావు శిష్యుడుగా పరిశ్రమకు సుపరిచితుడైన గోపాల్ ఈ ప్రయోగాత్మక చిత్రానికి దర్శకుడు. శ్రీధర్, శరత్‌బాబు, ప్రసాద్‌బాబు ఇంతవరకూ ఎన్నికైన తారాగణం. హీరోయిన్‌గా జయమాలినిని పెట్టాలని టెక్నీషియన్ల అభిప్రాయం. టెక్నికల్ యూనిట్ చేస్తున్న ఈ ప్రయోగానికి అందరి సహకారం లభిస్తే, పరిశ్రమలో ఆశాజనకమైన మార్పులను ఆశించవచ్చు.





'రామబాణం'లో శోభన్‌బాబు, వాగేష్

దేవదాస్ చిత్రంలో సీమ

దేవదాస్ కనకాల దర్శకత్వంలో తయారైన 'నిజం'' చిత్రంలో ''అంగడిబొమ్మ'' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న సీమ ఒక ముఖ్య పాత్రను పోషించింది. ''నిజం'' చిత్రంలో ఓ ముఖ్యమైన పాత్యాన్ని ''సీమ''తో చిత్రీకరించినట్టు, తను కూడా ఈ చిత్రంలో అతిథి పాత్రలో కన్పిస్తున్నట్టు దేవదాస్ చెప్పారు. రాచకొండగారి ''నిజం'' నాటకం ఆధారంగా నిర్మింపబడిన ఈ చిత్రంలో హేమాచౌదరి, రాజేశ్వరి, గిరిజారాణి, గుమ్మడి, నారాయణరావు, శరత్‌బాబు, నూతన్‌ప్రసాద్, ఫిలిం ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు రాజేంద్రప్రసాద్, శివాద్, అంకినీడు, విఠల్‌ప్రసాద్ నటిస్తున్నారు.

చలిచీమలు తర్వాత

''చలిచీమలు'' చిత్రాన్ని డైరెక్ట్ చేసిన దేవదాస్‌కు పెక్కురి అభినందనలు లభించాయి. ఎందుకంటారా! 2½ లక్షల్లో బడ్జెట్ చిత్రాన్ని పూర్తి చేసినందుకు. మరొక క్రెడిట్ ఏమిటంటే 18 మంది భాగస్తులతో కూడుకున్న ఆ చిత్రాన్ని ఎలాంటి పేచీలులేకుండా పూర్తి చేసినందుకు. 'చలిచీమలు'' విజయం ఇద్దరికి హెల్ప్ చేసింది. ఆ చిత్రంలో నూటొక్క జిల్లాలకు అందగాడుగా నటించిన నూతన్‌ప్రసాద్‌కు పేరుపడ్డ సంస్థల్లో చక్కటి వేషాలు లభించాయి. దేవదాస్‌కు రెండు కొత్త చిత్రాలు వచ్చాయి.

పదహారు చిత్రాల్లో ప్రభ

మారుతీవారి ''శివకేశవులు'' రికార్డింగ్ సుహార్తంరోజు థియేటర్లో కన్పించింది ప్రభ. ''ఏ తమిళ పత్రిక తీసినా మీ ఫోటోలే కన్పిస్తున్నాయి. తమిళరంగంలో పడ్డాక తెలుగును మర్చిపోయినట్టున్నారే'' అనడిగాను. ''అయ్యో రామ! అలాంటిదేమీ లేదండి. 'త్రిపురసుందరి' (తమిళం) చిత్రం తర్వాత తమిళంలో కాస్త బిజీ అయినమాట వాస్తవమే. కానీ మాతృభాషను మర్చిపోలేదండి. తెలుగు, తమిళం, మళయాళం ఈ మూడు భాషల్లో కలిపి మొత్తం పదహారు చిత్రాల్లో నటిస్తున్నానిపుడు'' అంది ప్రభ.

కృష్ణ, శ్రీప్రియ

నాయక, నాయికలుగా సురేంద్ర ఆర్ట్సు పిక్చర్స్ నిర్మించే సినిమా స్కోప్ వర్ణచిత్రం ''ఎవడబ్బసొమ్ము'' షూటింగ్ అక్టోబర్‌లో 15 రోజులు (ఇన్‌డోర్), నవంబర్‌లో 10 రోజులు (ఊటీలో), డిశంబర్‌లో 30 రోజులు (ఇన్‌డోర్) జరుగుతుందని చిత్ర దర్శకుడు శ్రీ కె. యస్. ఆర్. దాస్ చెప్పారు. శ్రీ అలపర్తి సురేంద్రనాథ్, శ్రీ వాసిరెడ్డి నాగేశ్వరరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహారథి (కథ, మాటలు), జె. వి. రాఘవులు (సంగీతం), కె. రామలింగేశ్వరరావు (కళ), జి. సత్తిరాజు (ప్రొడక్షన్) సాంకేతిక సారథ్యం వహిస్తున్నారు. సత్యనారాయణ, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, ఈశ్వరరావు, ఎ. ఎం. గొట్టిపాటి, జగ్గారావు, కొర్లి రాఘవేంద్రరావు, భీమరాజు, జానకి, జయమాలిని ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

రంగనాథ్ వింత కలలు

సాధారణంగా అందరికీ డాక్టర్ అయినట్టో, యాక్టర్ అయిపోయినట్టో, లేక లాకియర్ అవుతున్నట్టో కలలు వస్తుంటాయి. కానీ హీరో రంగనాథ్‌గారికి బలే తమాషా కలలు వస్తుంటాయట. ''అగ్రనటులతో నటనను గూర్చి వాద ప్రతివాదాలు జరుపుతున్నట్టు, నా సందేహాలకు సమాధానాలను తెలుసుకుంటున్నట్టు కలలు వస్తుంటాయి నాకు'' అంటారు రంగనాథ్.

కృష్ణంరాజు సెంటిమెంటు

''ఉదయం నిద్ర లేవగానే అద్దంలో నా రూపాన్ని చూసుకోవడం లేక భగవంతుడి పటాన్ని చూడడం నా సెంటిమెంట్స్‌లో ముఖ్యమైంది. వర్జ్యం, వారం చూచే అలవాటుంది. కానీ పెద్దగా పట్టింపు లేదు'' అంటారు హీరో కృష్ణంరాజు.

''పొరబాటున కూడా ఎదుటివాడ్ని గూర్చి చెడుగా, చెడ్డగా మాట్లాడకూడదనే దృఢ నిశ్చయాన్ని నేను ఏనాడో తీసుకున్నాను. అందుకు కారణం లేకపోలేదు. ఒకసారి ఎన్నికల సమయంలో ప్రతిపక్షానికి చెందిన అభ్యర్థి కాలుస్తున్న సిగరెట్ ఆరిపోయింది. ఈ దృశ్యాన్ని చూచిన నేను అయిపోయాడు అన్నాను. గెలుస్తాడనుకున్న వ్యక్తి ఓడిపోయాడు. ఇలా రెండు, మూడు సంఘటనలు జరిగాక,హాస్యానికికూడా ఎవ్వరినీ శపించకూడదుఅనే నిర్ణయాన్ని తీసుకున్నాను'' అన్నారు రెబల్‌స్టార్.


— జనప్రియ ★

'రిక్షా రాజీ'లో జయచిత్ర, రోజారమణి



అన్వేషణ

దీపావళి
కథలపోటీలో
బహుమతిపొందిన
కథ



మూడు ముళ్లూ పడ్డయ్.... సంతోషం కనిపిస్తోంది వధూవరుల ముఖాల్లో; సంతృప్తి కనిపిస్తోంది వాళ్ల తల్లి తండ్రుల ముఖాల్లో. వధూవరుల ముఖాల్లోకే చూస్తున్నాడు మూర్తి. దేనికోసమో వెదకుతున్నాడు వాళ్ల ముఖాల్లో.

సంతోషం తప్ప మరేదీ కనిపించటం లేదక్కడ. 'భవిష్యత్కాల జ్ఞానం లేదు పాపం' అని నవ్వుకున్నాడు.

అది నవ్వు కాదు... నిట్టూర్పు. భవిష్యత్కాల జ్ఞానం వున్నవాడిలా చిరునవ్వు నవ్వాడు. జ్ఞానిలా మందహాసం చేశాడు. తను జ్ఞానిననే అనుకుంటా డతను... అందరూ అక్షింతలు విసురుతున్నారు కళ్యాణ మంటపంవైపు మూర్తి కూడా విసిరాడు. 'మీరు అన్యోన్యంగ వుండాలి' అంటూ విసిరాడు. తన దీవెన ఫలించాలి అని కోరుకుంటూ పందిరి బయటకొచ్చాడు. సిగరెట్టు వెలిగించాడు ... మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నయ్...

మూర్తి పెళ్లిళ్లకు వెళ్లేవాడు కాదు రెండేళ్ల క్రితం పూర్తయిన దాదాపు పదమూడేళ్ల కాలంలోనూ అతను వెళ్లిన పెళ్లిళ్లు అయిదారు కంటె యెక్కువుండవ్; అందులో వకటి అతనిదే! మిగతావి చాలా దగ్గరవాళ్లవి – అతని చెల్లెళ్లవో, తమ్ముళ్లవో; అంతే. కానీ రెండు సంవత్సరాల్నుంచీ అతనిని పిలిచిన ప్రతి వ్యక్తి పెళ్లికీ వెళ్లాడు; పిలిచిన ప్రతి యింట్లో పెళ్లికీ వెళ్లాడు.

'ఆఁ... నలభయ్యేళ్లొచ్చినయ్... పిల్లలు యెదిగిరావటం లేదూ!? వాళ్ల కార్యాలకు చుట్టాలొద్దా? అందుకే మనిషి మన్లోకి వస్తున్నాడు; మన లోకంలోకి వస్తున్నాడు' అన్నారు చుట్టాలు. వీళ్లంతా వకప్పుడు తమ యిళ్లల్లో జరిగిన పెళ్లిళ్లకు రాలేదని అతనిని దుమ్మెత్తిపోసినవాళ్లే. తల తిరిగి నోట్లోకొచ్చిం దన్నారు కూడాను. దానర్థం యేమిటో వాళ్లకే తెలియాలి!

'మనమ్మాయే కారణం. కొంచెం మంచీ, మర్యాదా నేర్పుతోంది మొగుడికి' అన్నారు మూర్తి భార్య తరఫువాళ్లు. వాళ్లల్లో వాళ్లనుకోవడమే గాకుండా మూర్తితో కూడా ఆ మాటే అన్నారు. అతనో అన్నప్పుడు మాత్రం నవ్వుతూ అన్నారు.

'మీ మాటెందుక్కాదనాలి?! మీ అమ్మాయే కారణం. ఆ కారణం మీరనుకుంటున్నది కాకపోతే మాత్రమేంపోయింది' అన్నాడు మూర్తి కూడా అలాంటప్పుడు. అతనూ నవ్వుతూనే అన్నాడు.

మూర్తి పందిట్లోకొచ్చాడు. మంగళ వాయిద్యాలు మ్రోగుతూనె వున్నయ్. వధూవరులు తలంబ్రాల సంబరంలో మునిగారు... ఆడవాళ్లు కూర్చున్న వైపుకు దృష్టి సారించాడు మళ్లీ... పిల్లలు నిద్రపోతున్నారు.

తెల్లవారుఝాము లగ్నం ... పెళ్లి పందిట్లో కొచ్చిన దగ్గర్నుంచీ అటువైపు చూస్తూనే వున్నాడు...కొందరు నవ్వుతున్నారు; వధూవరుల్ని


రూ. 600 లు
బహుమతి పొందిన కథ

పెరుగుతున్న సంవత్సరాలు

కాల్షియం-శాండోజ్®

సంవత్సరాలు








పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి^{12}తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.



కాల్షియం-శాండోజ్®

గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL

ప్రుత్సాహంగా చూస్తున్నవాళ్ళున్నారు; ఏ భావమూ లేకుండా చూస్తున్నవాళ్ళు మరికొందరు; తమన్నెవరైనా చూస్తున్నారో లేదోనని చూసుకుంటున్నవాళ్ళు కొందరు; ఇంటిగుట్టు రచ్చకెక్కించుకుంటున్నవాళ్ళు మరికొందరు. వాళ్ల మాటలేవీ మూర్తికి వినిపించటంలేదు. హస్త ముద్రికలు, భంగిమలు ఏమేమి తెలియజేస్తాయో మూర్తికి బాగా తెల్సు. అతనికి పెళ్లయ్యి పదిహేనేళ్లయ్యింది! తన పెళ్లయి ఎన్నేళ్ళయ్యిందో అతనికి బాగా గుర్తే!! ఎప్పుడూ గుర్తే!!!

'మూర్తీ! ఇక వెడదామా విడిదిలోకి. ఒక కునుకుతీస్తే కాఫీ ఉప్మాల వేళ్టికి లేవొచ్చు' అంటూ లేచాడొకాయన.

'ఇప్పుడింకేం నిద్దరా?! వెళ్లి ఓ ఆట వేసుకుందాం పదండి' అన్నాడింకొకాయవ.

'మీరు వెళ్లండి' అన్నాడు మూర్తి.

'మనవాడు వేటలో పడ్డాడోయ్; ఇక రాడు. అయినా గురూ! పిల్ల పెళ్లీడు కొస్తోంది. తల నెరిసిపోయింది మీసాలు తీసేసినట్టే గుండుకూడా కొట్టించుకుంటేనేగానీ వయస్సు దాచుకోవటం జరిగేట్టులేదు. ఇప్పుడీ పోకిరి వేషాలేమిటి?' అంటూ యికిలించాడు పేకాట మిత్రుడు.

'ఒరేయ్! ఆ డోలువాడిందాకట్నుంచీ సరిగా వాయించటంలేదు. నీ చర్మం వొలిచి దానికడితే బాగా వాయిస్తాడేమో చూస్తాను; జాగ్రత్త' అన్నాడు మూర్తి. నవ్వుతూనే అన్నాడు. నవ్వులో

అన్వేషణ

కోపం వుంది; కాదు — కోపంలోనే కొంచెం నవ్వుంది. కోపంతోనే నవ్వాడు. ఆ నవ్వు అతని సంస్కారానికి నిదర్శనం. ఆ కోపం అతనిని అర్థంచేసుకోలేనివారి అజ్ఞానంపట్ల. మిత్రులిద్దరికీ యిదేమీ అర్థంకాలేదు. అతని నవ్వే కనిపించింది వాళ్లకి. నవ్వుకుంటూనే వెళ్లిపోయారు వాళ్ళు. వాళ్ల నవ్వులో కోపంలేదు. బాధపడే మనస్సే కోప్పడుతుంది; దాంతో ఆ మనస్సే మరింత బాధపడుతుంది. బాధ నుంచి రాని కోపం ఇతరులను మాత్రమే బాధపెడుతుంది. మిత్రులిద్దరికీ ఏ బాధా లేదు; వాళ్లకేఆలోచనలూ రావు పేకాట గురించి తప్ప.

ఒక్కళ్లన్నా వుండకపోరు — యిదే మూర్తి ఆశ ... చూడాలి; చూడాల్సిందే. ఆ ఆశతోనే ఆడవాళ్లవైపు దృష్టి సారించాడు మళ్లీ...

అందమైన అమ్మాయిలున్నారు...అందమైన అమ్మలున్నారు;

తామూ అందమైనవాళ్లమని అనుకుంటున్న వాళ్ళున్నారు...తామే అందమైనవాళ్లమని అనుకుంటున్నవాళ్లూ వున్నారు;

తమ అందం తమకు తెలియనివాళ్ళున్నారు... తాము అందమైనవాళ్లమని తమకు తెలిసిన వాళ్ళున్నారు.

నగలలో వున్నవాళ్ళు కొంతమంది... పగలలో వున్నవాళ్ళు మరింతమంది.

అన్నిరకాలవాళ్లూ వున్నారు ... కానీ అంతా వాళ్లే! వాళ్లే అందరూ!!

ఆడవాళ్లవైపునుంచొకమ్మాయి మూర్తికి ముందు వరుసలో కూర్చున్నవాళ్లవైపొస్తోంది — చేతిలో వకమ్మాయిని నడిపించుకుంటూ, చంకలో వక పిల్లాడిని వేసుకుని. మనిషిని చూడగానే అందంగా కనిపించదు. అందంగ వున్నదనీ అనిపించదు. చూడగా చూడగా కొన్నేళ్లక్రితం అందంగా వుండేది అన్న అనుమానం మాత్రం కలిగిస్తుంది చాలామందికి. ఇప్పటికీ ఆ అందం అంత చెడలేదని అనిపించకపోయినా అంతా చెడలేదని కొందరికైనా అనిపిస్తుంది ... ముందు వరుసలో కూర్చున్న వ్యక్తి ఆమెను కళ్లతోనే పిలచినట్లున్నాడు...ఆమె వచ్చింది. పెళ్లివారిచ్చిన తాంబూలం సంచి ఆమె కిచ్చాడు తను. అతను ఏమీ మాట్లాడలేదు. ఆమె కూడా ఏమీ మాట్లాడలేదు. తిరిగి వెళ్లిపోయింది.

ఆమెవైపే చూశాడు మూర్తి...ఎండిపోయిన మనిషి ... రక్తంలేదు ... 'ప్రపంచయుద్ధం వచ్చేసింది', 'చంటాడు లేచేశాడు' అని చెబితే రెంటికీ 'అలాగా' అనే సమాధానమిస్తుందామె; రెండో విషయానికి కొంచెం ఆదుర్దా కనబర్చు తుందేమోనన్న అనుమానంకూడా కలిగిస్తుం దామె ... ఆమె కూర్చున్నచోటు నుంచి మళ్లీ

దీపికా గీతిక

డాక్టర్ దాశరథి

ఇటు పొమ్మంటా డొకడు
అటు పొమ్మంటా డొకడు
నీ మాటను ఎవ్వడు వినడు
నీ దారిని నువ్వు పో ! తమ్ముడూ !

ఒకరి వేదనను ఒకరు తెలుసుకునే
ఉత్తమ గుణమిపు డెక్కడ వుంది ?
నీ బాధను నువ్వు పడుతూవుండు !
నీ గాధను కావ్యంగా వండు !

జనారణ్యమీ మహానగరము —
పలుకరించుటకు సమయం లేదు;
ఉరుకూ పరుగూ అంటే బ్రతుకు
అలా లేనిది దొరకదు మెతుకు

పిచ్చి కళలతో కాలం గడిపే
వెర్రి లోకానికి కళలెందుకని ?
బొమ్మలు గీస్తే చూసేదెవరు ?
కమ్మలు వ్రాస్తే చదివేదెవరు ?

ఈ మహాటవీ మధ్యంలోను
ఈ మహాంధకార గర్భంలోను
గుమగుమలాడే పువ్వు ఉండదా ?
మిలమిలలాడే దివ్వె ఉండదా ?

ఆ పువ్వే నా నందనవని
ఆ దివ్వే నా దీపావళి



— ఫొటో : ఎస్. శివనారాయణ

[ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి ఈ కవితను విదేశ పర్యటనలో వుంటూ న్యూయార్క్ (అమెరికా) నుంచి ప్రత్యేకంగా [ఆంధ్ర సచిత్ర వారపత్రికకోసం] వ్రాసి పంపారు. —సం.]

లేస్తోంది. తన ముందు వరుసలో కూర్చున్నవాడి వైపు చూశాడు మూర్తి అతనిలో ఏమీ చలనం లేదు కుర్చీ కానుకుని రాయిలా కూర్చున్నాడు. కానీ అతనే పిలచివుంటాడు. ఆమె అతని దగ్గర కొచ్చి నిలబడింది.

'ఏదీ...ఆ తాంబూలంలో వక్కపలుకుందేమో యివ్వు ... నాదగ్గిర వక్కపొడి అయిపోయింది' అన్నాడు

ఆమె వెదకి యిచ్చింది; 'వెదకటం—ఇవ్వటం' అన్న రెండు చర్యలు తప్ప మరేం కనిపించ లేదామెలో ... ఆమె ఈసారికూడా మాట్లాడ లేదు; అతను రెండో మాట మాట్లాడలేదు ... ఆమె తిరిగి వెళ్ళిపోయింది. పిల్లలిద్దరూ ఆమె వెంటే వున్నారు.

'ఆమె మరీ అణకువగా వుంది' — మూర్తి అనుకున్నాడు. కానీ వీడో ? వీడు కర్కోటకుడు ! పాపం ! !

ఆమె వంకే చూస్తూ కూర్చున్నాడు మూర్తి ... తెల్లటి వెలుగు వస్తోంది. తెల్లవార్తోంది... అనుకూలవతియైన భార్య కనిపించింది. అన్యోన్య దాంపత్యమయితే మరింత బాగుండేది... ఎలా అవుతుంది ? వీడు — ఈ ముందు వరుసలో రాయిలా కూర్చున్నవాడు— బండరాయి ! కర్కోటకుడు !! పాపం !!!...

అసలు అలాంటి మంచి అమ్మాయిని చేసుకున్నవాడు కర్కోటకుడెట్లా అవ్వగలిగాడు?... ప్చ్... దుర్మార్గుడు... అంతే !... అలాంటి స్త్రీని ప్రబంధాల్లో నాయికను నాయకుడు పూజించినట్లు పూజించాల్సినే ? !... ఆవిడపట్ల మూర్తికి గౌరవం కలిగింది... అభిమానం పెరిగింది... ఆత్మీయత పొంగింది...

తెల్లవారింది... సూర్యుడు రాత్రంతా కప్పుకున్న నల్లటి దుప్పటి తీసి మడతపెట్టు కుంటున్నాడు. పెళ్ళి పందిట్లోంచి నిద్రపోతున్న పిల్లల్ని భుజాల్న వేసుకుని బయల్దేరారు కొందరు; ఆవలించుకుంటూ బయల్దేరారందరూ... అంతా విడిది వైపు నడుస్తున్నారు. అట్లా నడుస్తూనే కర్కోటకుడి పరిచయం సంపాదించాడు మూర్తి. కర్కోటకుడి పేరు ప్రకాశరావు; ఆర్టీసిలో పని చేస్తున్నాట్ట. డ్రైవర్‌గానేమో ననుకున్నాడు మూర్తి. 'కాదు క్లర్కు' నన్నాడు ప్రకాశరావు... విడిదిలో కుర్చీలకీ, గోడలకీ చేరగిలపడ్డారందరూ...

ప్రకాశరావు (అదే... కర్కోటకుడు) సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నాడు. అతని భార్య అతనికి కొంచెం దూరంగా కూర్చుని కాళ్ళమీద పిల్లని నిద్రబుచ్చుతోంది... మూర్తి వాళ్ళనే చూస్తున్నాడు.

తెల్లగా తెలవారింది... దంత ధావనాలు కానిస్తున్నారు. కాఫీ త్రాగాకే ఆ పని చేస్తామని కూర్చున్నారు గళ్ళ లుంగీలవాళ్ళు. మూర్తి లేచాడు — 'అలాంటి భార్యకు పరిచర్య చేసినా ఆనందమేనే' అనుకుంటూ లేచాడు. పూర్వ కాలంలో నాయకులు తమ తమ భార్యల ఆనందం

"బొమ్మల మహాభారతం" ప్రారంభం!

అన్వేషణ

కోసం తమ శక్తినంతా ధారపోశారు. భార్యల పాదాలకున్న పారాణిని ముద్దుపెట్టుకున్నారు. ఆధునిక సాహిత్యంలో కూడా యిలాంటి నాయకులు అప్పుడప్పుడూ కనిపిస్తారు. ఈ ప్రకాశరావుకి (అదే... యీ కర్కోటకుడికి) యివేమీ తెలియవు కాబోలు... మూర్తి ఆమె పాదాలవంక చూశాడు; ఎర్రగుల బిల్లా కనిపించినయ్... దురదృష్టవంతురాలు — వాడు కర్కోటకుడు మరి...

'చిట్టితల్లీ! వీణ్ణి నేను మారుస్తానులే... నీకోసం యేదైనా చేస్తాను...' మనస్సులోనే అనుకున్నాడు మూర్తి.

కాఫీ వుప్మా లొచ్చినయ్ ... మూర్తి రెండు పళ్ళాలతో వుప్మా తీసుకుని వాళ్ళవైపు వెళ్ళాడు. ఒకటి అతని కిచ్చాడు. రెండో పళ్లెం ఆమె కిచ్చాడు.

'మీకెందుకండి శ్రమ' అంటూనే అందుకుని సరిగా గోడ కానుకుని కూర్చున్నాడతను.

'అయ్యో! అయ్యో!! మీకెందుకండి శ్రమ' అందావిడ.

'శ్రమేముందండీ ఇందులో! మీరు కాళ్ళమీద పిల్లని పడుకోబెట్టుకున్నారు. ఆయన నిద్రమగతలో వున్నారు. ఉప్మా అయిపోతే మళ్ళీ కబురంపించి అది వచ్చేదాకా వుండాలి ... అన్నట్టు చూడండి... అయిపోవస్తోందికూడాను. ఉండండి ... నేనూ తెచ్చుకుంటాను' అని తనూ ఒక పళ్ళెం తెచ్చుకుని వాళ్ళ దగ్గరే చతికిలపడ్డాడు ... ఏవేవో మాట్లాడాడు. అతనో మాట్లాడుతూ ఆమె వంక చూశాడు. ఆమె వంక చూస్తూ అతనో మాట్లాడాడు. ఆమేం మాట్లాడలేదు. నవ్వుతూ, నవ్వుతోనే సమాధానాలిచ్చింది. ప్రకాశరావు (అదే... కర్కోటకుడు) కూడా మాట్లాడాడు. నవ్వించాడు. మూర్తి అతనికి దగ్గరివాడయ్యాడు.

ఉప్మా తీసుకువచ్చి మారు వడ్డించాడు డిద్దరికీ మూర్తి. ఆవిడకు మరింత వడ్డిస్తూ—

'ఇంకొంచెం వేసుకోండి...మీరు బలహీనంగా వున్నారు ... తింటేగానీ ఆరోగ్యంగా వుండరు' అన్నాడు నవ్వుతూ.

అతన్నికూడా మరింత తినమన్నాడు. అతను కూడా బలహీనంగా కనిపిస్తున్నట్టు చెప్పాడు మూర్తి.

'మూర్తిగారూ! మనిషి ఆరోగ్యంగా వుండాలంటే కడుపుకు తింటే సరిపోదు. మనస్సుకు ఆలోచనలుకూడా రావాలి; ఆ వచ్చిన ఆలోచనలు మంచివీ, ఆరోగ్యకరమైనవీ అవ్వాలి. రెండోది లేనప్పుడు మొదటిదెంత వున్నా ప్రయోజనంలేదు. మనసాక దయ్యాలకొంప అయితే ముఖంలో ప్రేతాలే నాట్యం చేస్తయ్' అన్నాడు ప్రకాశరావు

[38వ పేజీ చూడండి]

భారతంలో ముఖ్యమైన రాజులు, రాణులు




పద్దెనిమిది పర్వాల ఇతిహాస గాథ "మహాభారతం" ... అంతా ధారావాహికంగా వెయ్యడం సాధ్యంకాని పని ... కొన్ని రసవత్తరమైన, పిన్నలనీ పెద్దలనీ అలరించగల ఘట్టాలను వరుసగా వేద్దామనుకుంటున్నాము.

—సం॥

హిడింబ బకాసురుల వధ....

కథ, బొమ్మలు : మండపాక సీతారామాంజనేయులు



సీరియల్

ఆకర్షణ-వ్యామోహం



కమనశర్మ

శంకరరావు కిటికీలోంచి బయటకు చూసాడు. అల్లంత దూరాన, దిగువన మబ్బులు తెల్లగా దూది పరిచినట్టు న్నాయి. ఇల్లాంటి మబ్బుల మీదే సినిమాల్లో నారదుడు, నడుస్తూ పాటలు పాడ్తూ ఉంటాడు.

తను వెళ్తున్నచోట ఉండే మనుష్యులకి నారదుడెవరో తెలియదు వాళ్లు తెలుగు సినిమాలు చూడరు తను, పార్వతి. ఇప్పటిలా వారానికో సినిమా చూడాలనుకొంటే వీలవుతుం దేమోకాని అక్కడున్నంతకాలం తెలుగు సినిమా చూడాలనుకొంటే మాత్రం వీలవదు

దానికి సిద్ధపడే వెళ్తున్నారు. స్వదేశంలో జీవితం విసిగి ఈ జీవితానికి దూరంగా పోదామనుకొని ఆస్ట్రేలియా పోతున్నారు. శంకరం పార్వతి కేసి చూసాడు. నెలల పిల్లవాడిని వళ్లో పెట్టుకొని సీటు కానుకొని తమ భవిష్యత్తు గురించి పంచ రంగుల కలలు కంటోంది.

"కొద్ది సేపట్లో విమానం సింగపూర్ విమానాశ్రయంలో దిగబోతోంది. సిగెరెట్లు ఆర్పి సీటు బెల్టులు బిగించుకోండి" అన్న ప్రకటన విని శంకరరావు ఆలోచనలనుంచి తేరుకొని బెల్టు బిగించుకొన్నాడు. ఎయిర్‌హోస్టెస్ వచ్చి పార్వతికి పసిపిల్లాడి విషయంలో సహాయం చేసింది.

విమానం సింగపూర్‌లో దిగింది.

ప్రయాణీకుల నందర్నీ డ్యూటీ ఫ్రీ షాప్స్ వున్న ఆవరణలోకి బస్సులో తీసుకువెళ్లారు. శంకరరావు నవ్వుకున్నాడు. తన మొహం తనేం కొనగలడు! భారత ప్రభుత్వం మనిషికి ఏడు డాలర్ల చొప్పున జేబులో ఫారిన్ ఎక్స్చేంజి వేసి వీడ్కోలు ఇచ్చింది. మెల్‌బోర్న్ చేరి, ఉద్యోగంలో చేరి, మొదటినెల జీతం చేతికి వచ్చేదాకా ఈ డబ్బే ఆధారం. తిరిగి వెనక్కొచ్చే షరతుమీద రిజర్వు బ్యాంక్‌నుంచి మరికొన్ని డాలర్లు కొనుక్కోవచ్చుట. తర్వాత తెలిసింది. ట్రావెల్ ఏజెంట్ దీని గురించి, వాడికి మరికొంచెం యిబ్బంది కనక, కావాలనే తనకి చెప్పలేదు. దొంగవెధవ!

రాత్రి ఎనిమిదయింది. చావు కబురు చల్లగా చెప్పారు ఎవరో ప్రయాణీకుడు చచ్చిపోయాడుట. ఆ దేహాన్ని అప్పజెప్పి బయల్దేరటానికి ఆలస్యం అవుతుందని రాత్రి పది గంటలకి బయల్దేర వచ్చునని భోజనం విమానంలోనే పెడ్తారని చెప్పారు. పార్వతి, శంకరరావు ఓ సోఫాలో కూర్చున్నారు. వాళ్ల విమానంలో వాళ్లతోపాటు ప్రయాణం చేస్తున్నవాళ్లు ఎక్కువగా గ్రీకులు, ఇటాలియన్లు, ఈజిప్షియన్లు. వాళ్లు ఇమ్మిగ్రేషన్ మీద ఆస్ట్రేలియా వెళ్తున్నారు. వాళ్లకి ఇంగ్లీషు రాదు. వాళ్లు ఎవరి గొడవలో వాళ్లున్నారు మిగిలినవాళ్లు ఇండియన్లు. అందులో ఎక్కువమంది ఆంగ్లో ఇండియన్సు. ఇందులో ఎవరూ డబ్బు తీసి ఖర్చుపెట్టడంలేదు.

"ఆకలివేస్తోందండి" అంది పార్వతి. పార్వతికేం కొనిపెట్టాలో శంకరరావుకి తెలియలేదు. చుట్టూ బెరుకు బెరుకుగా చూసాడు. కూల్‌డ్రింక్స్ లాంటివి కనిపించాయి. అందులో ఒకరకం చూసి రెండు తీసుకొన్నాడు. అర్ధ ఆస్ట్రేలియన్ డాలర్ అయింది.

"ఇది లింకాలా వుంది కదండీ!" అంది పార్వతి.

"అవును" శంకరరావు తలూపాడు.

"కాని అంతకంటే ఇది చాలా బావుంది' అంది పార్వతి. పార్వతి, బయల్దేరినప్పుడే జీవితంలో అన్నీ ఇండియాలోకంటే బావుంటాయన్న నిర్ణయానికి వచ్చేసింది.

"మేం కూడా ఆస్ట్రేలియా వస్తున్నాం. మా అమ్మాయి అక్కడ వుంటోంది. అక్కడకి వెళ్లాక ఇచ్చేస్తాం ఓ పది డాలర్లు అప్పిస్తారా?" అని ఎవరో అడుగుతుంటుంటే అటుకేసి చూసారిద్దరూ. ఓ ముసలి ఆంగ్లో యిండియన్ ఆవిడ నిలబడి వుంది. ఆవిడ భర్త దూరంగా కూర్చుని వున్నాడు.

ముక్కూ మొహం తెలియనివాళ్లని ఈవిడ అప్పెలా అడగగలుగుతోందో! అని ఆశ్చర్యపోయాడు శంకరరావు. "మా మనవడికి ఏదైనా టాయ్ కొందామని అడిగాను" అంది. మళ్లీ ఆవిడ, "మాకిద్దరికీ కలిసి పధ్నాలుగు డాలర్లు మాత్రమే యిచ్చారు" అంది.

అంటే ఆవిడ దగ్గర కూడా తమవద్దవున్నపాటి డబ్బు వుందన్నమాట.

"మాదగ్గర కూడా ఎక్కువలేదు. మాకు పైగా ఆస్ట్రేలియాలో చుట్టాలుకూడా లేరు. మేం ఏం యివ్వలేం ఏమీ అనుకోకండి' అని శంకరరావు, చేతిలో బాటిల్స్ రిటర్న్ చెయ్యడానికి వెళ్లాడు.

"నీ మొగుడికి నేను అప్పుచేసి ఎగకొట్టేదాన్లా కనిపించాననుకుంటాను" అని పార్వతితో ఆ ముసలావిడ నిష్ఠూరంఆడి వెళ్లిపోయింది.

"చేతిలో కానీ లేకుండా, మనల్ని ముష్టివాళ్లలాగా మన దేశం పంపిస్తోందన్న విషయం చాలా బాధపెడ్తోందండి" అంది పార్వతి.

పొట్ట చేత్తో పట్టుకొనిపోతున్న మనం ముష్టివాళ్లమేకదా అనుకొన్నాడు శంకరరావు.

రాత్రి పదింటికి విమానం బయల్దేరింది పదకొండుగంటలకు భోజనంపెట్టారు.విమానంలో వున్న శాకాహారాలకంటే శాకాహారులు ఎక్కువయ్యారుట. కాస్సేపు కంగారుపడి అవే సర్ది పెట్టారు. మామూలుగా శాకాహారులు చాలామంది విమానం ఎక్కాక మాంసాహారమే కావాలంటారుట. అది అంత బావుంటుందిట అందుకని విమానపు సిబ్బంది అంచనాలు ఒకోసారి తారుమారవుతాయిట. ఈసారి అందరు శాకాహారులు శాకాహారమే కావాలన్నారుట!

ఏడు గంటలకల్లా విమానం 'పెర్త్'లో దిగింది. గబగబా ఇద్దరు ఆస్ట్రేలియన్సు విమానం ఎక్కి విమానం అంతా స్ప్రే చేశారు వాళ్లకి విదేశాల నుంచి వచ్చే క్రిమికీటకాలంటే చచ్చేంత భయం అని చెప్పుకొన్నారు, ఇండియన్ ప్రయాణీకులు. ప్రయాణీకుల్ని దిగి ట్రాన్సిట్ లౌంజ్‌లోకి వెళ్లమన్నారు, స్ప్రేతో పుణ్యావచనం పూర్తయ్యాక.

"ఆస్ట్రేలియా మీద కాలు మోపబోతున్నాను" అన్నారు శంకరరావు, పార్వతిలో ఇద్దరూ ఓవర్‌కోట్లు వేసుకొన్నారు. పిల్లాడికి వున్న వులెన్సన్నీ తొడిగారు. విమానం తలుపు

కొత్త సీరియల్ ప్రారంభం!

దగ్గరకు వచ్చారు. దట్టమైన పొగమంచు. అలవాటులేని, వణికించే చలి!

"చలి, తెలుగువాళ్లమని పోల్చుకొని మరీ వణికిస్తోంది" అంది పార్వతి.

దిగి, ముందువాళ్లు వెళ్తున్న మార్గంలో వెళ్లి 'లౌంజ్' చేరుకొన్నారు. అక్కడ చేసేందుకు ఏమీ లేదు. ప్రయాణీకులకోసం ఆస్ట్రేలియాను పరిచయంచేస్తూ ఫొటోలున్నాయి. కొన్ని ఎబారిజినీల నగ్నదేహాలకి, మన్నుకొట్టుకొనిపోయిన దేహాలకి తీసినవి. మరికొన్ని సిడ్నీ బీచ్‌లో కావాలని అర్ధనగ్నంగా వున్న వాళ్లవీను. మరోచోట ఆస్ట్రేలియన్ పశు సంపద గురించిన ఫొటోలున్నాయి. ఒక ఆంబోతుజాతి పేరు "బ్రాహ్మణ్." ఈ ఆంబోతుజాతి ఇండియా నుంచి తెచ్చినది అని వుంది. "ఒంగోలు గిత్తలా వుంది" అంది పార్వతి.

"దీనికి బ్రాహ్మణ నామధేయం ఏమిటో!" అన్నాడు శంకరం నవ్వుకొని.

"అది వాళ్లకి, గోవుల్ని పూజించే మన సంస్కృతిమీద వున్న గౌరవానికి చిహ్నం" అని ఊహించింది పార్వతి.

"గౌరవానికా? క్రేజ్‌కా?" శంకరరావు మనస్సులో కలిగిన అనుమానాన్ని బయటికి అనలేదు. మనకి వాళ్లపట్ల, వాళ్ల అలవాట్లపట్ల, వస్తువులపట్ల, పేర్ల పట్ల క్రేజ్ వున్నట్టే వాళ్లకి వాళ్లవి కానివాటపట్ల క్రేజ్ వుండకపోదు అనుకొన్నాడు శంకరరావు. తన అభిప్రాయాలకు ఆధారం లేదనుకొని బయటికి అనలేదు.


విమానం పెర్త్ నుంచి మెల్‌బోర్న్ బయల్దేరింది. కిందంతా పెద్ద పెద్ద ఇసుకదిబ్బలు అంతా ఎడారి. మెల్‌బోర్న్ దగ్గరౌతున్నకొద్దీ శంకరరావు బెంగపడటం మొదలుపెట్టాడు. రంగస్వామిగారు ఎయిర్‌పోర్టుకి రాకపోతే, వచ్చినా తను గుర్తుపట్టలేకపోతే, మెల్‌బోర్న్‌లో ఎక్కడికి పోతాడు? ఎక్కడ వుంటాడు! అసలే జేబులో డబ్బులేవుకూడాను.

"ఏమండీ మనకోసం ఎవరన్నా వస్తారంటారా?" అని అడిగింది పార్వతి భయంగా.

"ఎందుకు రారు? వస్తారు" అన్నాడు శంకరరావుబింకంగా.

మెల్‌బోర్న్ దగ్గరపడటంతో విమానం ఎత్తు తగ్గించుకొంది బారులుతీర్చిన పెంకుటిళ్లు బొమ్మల్లా కనిపిస్తున్నాయి. అన్నీ ఒకలాగానే వున్నాయి. విమానం ఆగింది. మెట్లు దిగుతుంటే దూరంగా ఎవరో ఓ నల్లనాయన చెయ్యి ఊపాడు. దానికి జవాబుగా తనకే అయివుంటుందని, శంకరరావు చెయ్యి ఊపాడు. పక్కనెవరో తెల్లటాయన కూడా వున్నాడు. ఆయన కూడా చెయ్యి ఊపాడు.

శంకరరావు, పార్వతి ఓవర్‌కోట్లు తగిలించుకొని చేతి సంచీలు తీసుకొని పిల్లాడిని ఎత్తుకొని కస్టమ్స్ ఆవరణలోకి నడిచారు. చుట్టూ మూసిన దారిగుండా వెచ్చగా కస్టమ్స్‌లోకి నడిచారు. విమానంలోనే పెర్త్ నుంచి బయల్దేరగానే ఆస్ట్రేలియాలోకి ఏమేమి తీసుకు రావచ్చో ఏమి తీసుకురాకూడదో తెలియజేసే కాయితాలు యిచ్చారు. అవి చూసి "అక్రమమైన వాటికి దండన అన్నట్టు గాక సక్రమమైనవి ఏమిటో, అక్రమమైనవి ఏమిటో అన్నీ యెంత క్లియర్‌గా రాసున్నాయో చూడు పార్వతి. మన దేశంలో రైళ్లో ఏ పరిస్థితుల్లో గొలుసు లాగవచ్చునో మనకి తెలియదు. వాళ్లు చెప్పరు. మన దేశంలో ఏ రూలుకి ఏ అర్ధమో చాలా కొద్దిమందికే తెలుసును. ఇక్కడ అందరికి అర్ధమయ్యేంత సులభంగా రాసారు. ఇది



ఎల్లాగైనా సివిలైజ్‌డ్ నేషన్'' అన్నాడు శంకరరావు. ఆ తరువాత వాటిని చింపి అట్టేపెట్టుకొన్నాడు.

కస్టమ్స్‌లో పెట్టెలన్నీ బరబరా బెల్టుమీద వచ్చేస్తున్నాయి శంకరరావు అక్కడ నిలబడ్డాడు తన వాటికోసం. పార్వతి, పిల్లాడు సోఫాలో కూర్చున్నారు. తోచక తను చిన్నప్పటి పాట పాడటం మొదలుపెట్టాడు... ''నాగరకతా నామకరీత్యా కటకటా అన్యధర్మములు సోకె... ఆర్యధర్మములు అడవుల బ్రాకే...''

''చాలా బావుంది. ఇండియన్ పాటా ?'' కస్టమ్స్‌లో పన్వేసే ఆస్ట్రేలియన్ నవ్వుతూ పలకరించాడు. శంకరరావు సిగ్గుపడ్డాడు. ఇంతలో మూడు పెట్టెలు వచ్చాయి. అవి తీసుకొని పార్వతిని పిలిచి కస్టమ్స ఆఫీసర్ ఎదురుగుండా నిలబడ్డాడు.

''స్నేహితుంకోసం టేప్‌రికార్డర్లు అవీ తెచ్చారా ?''

''లేదు.'' ''నాకోసం అయితే తెచ్చుకోనిస్తారని తెలిసికూడా నాకే సింగపూర్‌లో కొనుక్కోలేక పోయాను. ఇతర్లకేం తెస్తాను'' అనుకొన్నాడు శంకరరావు మనస్సులో.

''ఆ బాగ్‌లోవి ఏమిటి ?''

''కాండిమెంట్స్.''

''తినడానికి బావుంటాయా ?''

''బావుంటాయి.''

పార్వతి చొక్కా పుచ్చుకొని గుంజి ''వీడికిప్పుడిందులో సగం తీసి యివ్వాలా ?'' అని భయంగా అడిగింది

''అడుగుతాడనుకోను. ఇది, గాంధీ పుట్టిన, త్యాగము మూర్తీభవించిన, భారతదేశం కాదు, అందుకని యిక్కడ ఎవరూ యివ్వరు. బహుశః అందుకని మన దేశంలోలా పుచ్చుకోవటం వీళ్లకి

ఆకర్షణా-వ్యామోహం

అలవాటై వుండదు. భయపడకు'' అన్నాడు.

''షిప్పులో ఏమేం వస్తున్నాయి ?'' చెప్పాడు యింకో పెట్టె వస్తుందని.

''మీరు వెళ్లవచ్చు. ఆస్ట్రేలియా మీకు నచ్చుతుందనుకొంటాను.'' కస్టమ్స్ క్లియెరెన్సు అంత సులభంగా తేలిపోయింది !

ఓ ఆరడుగుల ఆస్ట్రేలియన్ పోర్టర్ ట్రాలీ తోసుకువచ్చాడు. దానిమీద పెట్టెలు పెట్టి బయటకు తీసుకువెళ్లాడు.

''శంకరరావుగారా ?'' అంటూ వొకాయన వచ్చి పలకరించాడు.


''అవును. మీరు రంగస్వామిగారా ?'' అని శంకరరావు పలకరించాడు. ఆపైన భార్యని పిల్లాడిని చూపించాడు. తన సామాను చూపించాడు.

''థాంక్స్ వెరీమచ్'' అంటూ రంగస్వామి శంకరరావు సామాన్లు ఆస్ట్రేలియన్ దగ్గర అందుకున్నాడు.

''ఇతనికి ఏమన్నా యివ్వాలా ?'' శంకరరావు అడిగాడు.

''ఆస్ట్రేలియాలో టిప్స్, బఖీసులు, మామూళ్లు లేవు. వాళ్లు సామాన్లు మోసుకోలేని వాళ్లకి ఉచితంగా సహాయం చేస్తారు. వాళ్లకి సంవత్సరానికి నాలుగైదువేల డాలర్ల జీతం వుంటుంది. ఇదిగో ఈయన మీ ప్రొఫెసర్. ప్రొఫ్: బ్రౌన్ ... ఇతను శంకరరావు'' అంటూ పరిచయం చేసాడు. శంకరరావు అప్పుడు మొట్టమొదటిసారిగా రంగస్వామి పక్కనున్న ఆజానుబాహుడిని చూసాడు. నలభైయేళ్లుంటాయి. తనకోసం తన ప్రొఫెసర్ వచ్చాడు. ప్రొఫ్; బ్రౌన్ చెయ్యిచాచి శంకరరావుతో కరచాలనం

ఆస్థానకవి డాక్టర్ దాశరథి బ్రిటన్ పర్యటన సందర్భంగా బర్మింగ్‌హాంలోని ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్‌వారు సన్మాన సభని ఏర్పాటు చేశారు. సభకు డా. జి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి డాక్టర్ ఎస్. వేణుగోపాల్ ఆస్థానకవికి పట్టు వస్త్రాలను బహూకరిస్తున్న దృశ్యాన్ని చిత్రంలో చూడవచ్చు.



చేసాడు. ఆపైన పార్వతితో చేసాడు. పార్వతి బిగుసుకుపోయి చెయ్యి అందించింది.

''ప్రయాణం సుఖంగా జరిగిందా ?'' ప్రొఫ్ బ్రౌన్ కుశలమడిగాడు.

''బాగా జరిగింది. మీరు శ్రమపడివచ్చారు.''

''నువ్వు నాకోసం ఇన్ని వేలమైళ్లు రాగాలేనిది నేను ఈ పదిహేనుమైళ్ళూ రాలేనా ! పోదామా'' అంటూ శంకరరావు పెట్టె ఒకటి పుచ్చుకొని దారితీసాడు.

''మనం ఈయన కార్లోనే వెళ్తున్నాం'' అని చెప్పి రంగస్వామి మరో పెట్టె పుచ్చుకొని నడిచాడు.

మూడో పెట్టె పుచ్చుకొని శంకరరావు నడిచాడు ప్రొఫ్ బ్రౌన్ సామాన్లు సర్దాక కారు బయల్దేరింది. గేట్ దగ్గర పార్కింగ్ ఫీజ్ చెల్లించారు. కారు ఫ్రీవే మీద దూసుకుపోతోంది. బయట ఎండగా వుంది. పార్వతి కిటికీ దింపింది. చల్లగాలి రంయిమని మొహాన కొట్టింది.

''మాదేశపు వెదర్ అంతే. కిటికీలోంచి చూస్తే ఎండగా వుంటుంది. కిటికీ దింపితే చలి'' అన్నాడు ప్రొఫ్ బ్రౌన్ వెనక్కి వంగుని కిటికీ మూస్తూ. అల్లా చెయ్యటంలో ప్రొఫ్ బ్రౌన్‌కి పార్వతి వళ్ళు తాకింది. పార్వతి ముడుచుకుపోయింది కాని అతన్లో ఏ భావం లేదు.

''ఇదిగో ఈ నాలుగు వీధుల్ని మెల్‌బోర్న్ సిటీ అంటారు. మన యూనివర్శిటీ క్లేటన్ అనే సబర్బ్‌లో వుంది. మెల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ పక్క నుంచి వెళ్లి సౌత్ ఈస్టర్న్ ఫ్రీవే మీదుగా వెళ్దాం. దార్లో యూనివర్శిటీ చూపించి మీ ఫ్లాట్ దగ్గర దింపుతాను'' అని మెడ తిప్పకుండా చెప్పాడు ప్రొఫ్ బ్రౌన్.

''ఇక్కడ అందరికి క్రికెట్ అంటే ఇష్టమేమోకదా !'' అని కుతూహలంగా అడిగాడు శంకరరావు. శంకరరావుకి క్రికెట్ బాగానే వచ్చు.

ప్రొఫ్ బ్రౌన్ గలగల నవ్వాడు. ''ఇక్కడ అందరికి 'ఫుటీ' అంటే ఇష్టం'' అన్నాడు ఆ తరువాత.


''మనం వీళ్లకి క్రికెట్, టెన్నిస్ చాలా యిష్టమని అనుకొంటాంకదా !'' అన్నాడు రంగస్వామి. శంకరరావు తలూపాడు చిన్నగా నవ్వుతూ. ఊహలకి, సత్యానికీ తేడా యెప్పుడూ వుంటుంది.

''ఇదిగో ఇది ఇంజినీరింగ్‌వాళ్ల బిల్డింగ్. అది మెయిన్ బిల్డింగ్'' అన్నాడు బ్రౌన్.

''మా అమ్మాయి వనజ హ్యూమానిటీస్‌లో బియ్యే చదువుతోంది. అంటే ఆ ఎత్తైన బిల్డింగ్‌లో అన్న మాట'' అన్నాడు రంగస్వామి.

కారు ప్రదక్షిణం పూర్తిచేసి చిన్న రోడ్డు ఎక్కి కొన్ని యిండ్ల మధ్య ఆగింది.

''మీ కోసం ఈ ఫ్లాట్ తీసుకొన్నాం'' అన్నాడు రంగస్వామి. అది ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంది. అక్కడికి సామాను చేరవేసాక ''నేనిక వెళ్తాను. మీకేదైనా అవసరమైతే ఈ నంబర్‌కి ఫోన్ చెయ్యండి. మిస్టర్ స్వామి ఉన్నారు కదా ! ఆ అవసరం మీకు రాకుండా ఆయన చూసు


TATA'S
501
NEW BLUE DETERGENT BAR

కొంటాడు. వస్తాను" అని సెలవు తీసుకొన్నాడు బ్రౌన్.

"థాంక్స్ ప్రొఫ్!" అన్నాడు రంగస్వామి.

"మెనీ థాంక్స్ ప్రొఫెసర్ బ్రౌన్" అన్నాడు శంకరరావు. "యు ఆర్ వెల్‌కమ్" అని చెప్పి అతను వెళ్లిపోయాడు.

"మీరు, పార్వతిగారు ఓ అరగంట రెస్టు తీసుకొని మా యింటికి వద్దురుగాని. నేను ఈ పక్క వీధిలో ఇల్లు కొనుక్కొని ఉంటున్నాను. అందుకనే మీ కిక్కడ ఇల్లు తీసుకొన్నాను. ఈ ఫ్లాట్ ఫర్నిష్‌డ్ ఫ్లాట్. అద్దె కొంచెం ఎక్కువే అయినా కొన్నాళ్లు ఇందులో ఉండి అన్ని సమకూర్చుకొని మీకు నచ్చిన ఫ్లాట్‌లోకి మీరే మారచ్చుకదా అని తీసుకొన్నాను. నేను మళ్లీ వస్తాను." అని చెప్పి రంగస్వామి సెలవు తీసుకొన్నాడు.

శంకరరావు, పార్వతి ఆ యింట్లో మిగిలారు. వంటింట్లో కొద్దిగా పప్పులు ఉప్పులు బియ్యం ఎవరో కొనిపెట్టారు. అగ్గిపెట్టె దగ్గర్నుంచి అన్నీ ఉన్నాయి.

పిల్లాడికి పాలు పట్టుకొని బాత్‌రూమ్‌లో గీజర్లోంచి వచ్చిన వేడినీళ్లతో మొహం కడుక్కొని బట్టలు మార్చుకొనేసరికి రంగస్వామి వచ్చాడు.

అంతా కలిసి ఆయన ఇంటికి వెళ్లారు ఆయన తన భార్య లక్ష్మిని, కూతురు వనజని పరిచయం చేసాడు.

"మీ పిల్లాడిని నేను చూస్తాను మీరు భోంచెయ్యండి" అంది వనజ. రంగస్వామి, లక్ష్మి కూడా ఎన్నో సంవత్సరాల నుంచి తెలిసినవారిలా మాట్లాడారు.

పార్వతి ఇంట్లో ఉన్న పప్పులు, బియ్యం వాటిగురించి అడిగింది.

"అవి మీకోసం మేం కొన్నాం. అవి కొనమని మీ యూనివర్సిటీ డబ్బిచ్చింది" అంది లక్ష్మి. "రాత్రికి కూడా ఇక్కడకు వచ్చేయండి. రేపట్నుంచి వండుకొందురుగాని. మా నోటికున్న తుప్పు పోయేలా ఇవాళ మీతో తెలుగు మాట్లాడేస్తాం."

భోజనాలు అయ్యాక పార్వతి తనతో తెచ్చుకొన్న వక్కపొడి కాస్త పెట్టింది లక్ష్మికి.

"వక్కపొడే! ఎన్ని రోజులైందో!" అంది

ఆకర్షణా-వ్యామోహం

ఆవిడ వేసుకొంటూ. "మన దేశంలో ఎంత మంచి కిళ్లీలుంటాయో".

"అంటే వక్కపొడి ఇక్కడ దొరకదా?" పార్వతి బెంగగా అడిగింది.

"దొరకదు."

"అందులోను చాలా సంవత్సరాల తరవాత మధ్యాహ్నపు భోజనం చేసామేమో భుక్తాయాసంగా ఉంది" అన్నాడు రంగస్వామి.

"అంటే?" శంకరరావుకి అర్థంకాక అడిగాడు.

"ఇక్కడంతా ఏక భుక్తం. రాత్రి మాత్రమే భోంచేస్తారు. లంచ్ చాలా లైట్‌గా తింటారు. మాకుకూడా అదే అలవాటైంది. కాని మీకు అలవాటుండదని లక్ష్మి వండింది" అన్నాడు ఆయన సోఫాలో కూలబడుతూ.

2

శంకరరావుకి నెలకి రెండువందలపాతిక డాలర్లు స్కాలర్‌షిప్. ఇంకో పాతిక డాలర్ల దాక డిమాన్‌స్ట్రేషన్ వల్ల, ట్యుటోరియల్ క్లాసులు తీసుకోడంవల్ల వస్తాయి ఇంటద్దె నెలకి నూరు డాలర్లు పోతోంది. తిండి డెబ్భై, ఎనభై డాలర్లు పోతోంది. మిగిలిన డబ్బు బట్టలకి వాటికి బొటాబొటీగా సరిపోతోంది. పార్వతి కూడా ఉద్యోగంచేస్తే డబ్బుకి కాస్త ఇబ్బందిలేకుండా వుంటుందనుకొన్నారు భార్యాభర్తలు. పార్వతి ఎమ్మే పాస్ అయింది. అందుకని ఏదైనా టీచింగ్ జాబ్‌లో చేరదామనుకొంది. యూనివర్సిటీలో రిసెర్చి ఎక్స్‌పీరియన్స్ వుంటేకాని టీచింగ్ యివ్వరు. ఇంకపోతే హైస్కూల్ టీచింగ్ వీలవుతుంది. అందుకని చాలా స్కూళ్ళకి అప్లై చేసింది.

లక్ష్మి, జోన్ అనే బేబీసిట్టర్‌ని పార్వతికి పరిచయం చేసింది. ఇంటర్‌వ్యూకి వెళ్లినప్పుడు జోన్ బాబుని పట్టుకొని ఆడించిపెడ్తోంది. గంటకి అరవై సెంట్లు పుచ్చుకొంటుంది. పార్వతి ఎక్కడికి వెళ్లినా చీర కట్టుకునే వెళ్తోంది. ఒకరోజున జోన్ "నీకిక్కడ చలివేయడంలేదూ?" అని అడిగింది పార్వతి జాకెట్టుకి చీరకి మధ్య కనిపిస్తున్న నడుముమీద పొట్టమీద వేళ్ళు పెడ్తూ. పార్వతి ఈ హఠాత్సంఘటనకి ఆశ్చర్యపోయింది. తన సంస్కృతిని ఎవరో వేలుపెట్టి చూపిస్తున్నట్టు బాధపడి తనమీద యెందుకు వుంచుకోవాలన్న ధోరణిలో, "నీకిక్కడ చలి వెయ్యటంలేదూ?" అంది జోన్ తొడలమీద వేళ్లు పెడ్తూ. జోన్ మినీ స్కర్ట్సు వేసుకొంటుంది.

"ఎప్పుడూ బయటే వుండటంచేత చలివెయ్యదు" అంది నవ్వుతూ జోన్.

"మాకూ అంతే!" అంది పార్వతి.

"మరే! నాకు తట్టనేలేదు" అంది జోన్ మంచిమనసుతో

పార్వతి వెళ్లిన కొన్నిచోట్ల పార్వతిని చూసి ఖాళీలు లేవన్నారు. ఒకచోట హెడ్‌మిస్ట్రెస్ "నువ్వు ఉద్యోగానికి యిలాగే చీర జాకెట్టు వేసుకొని టూపీస్ డ్రెస్సులో వస్తావా?" అని అడిగింది.

"అంటే?" అని అడిగింది పార్వతి.

"సింగిల్ పీస్ డ్రెస్ వేసుకోవా?" అని అడిగింది హెడ్‌మిస్ట్రెస్.

"అలవాటు లేదు" అని జవాబు చెప్పింది పార్వతి.

"మా స్కూల్లో మగపిల్లలు కూడా చదువుతున్నారు. నీ నడుము పొట్ట నగ్నంగా కనిపిస్తుంటే బాయిస్‌కి దృష్టి అక్కడే ఉంటుంది. నువ్వు చెప్తున్న పాఠంమీద ఉండదు. స్కూలుకి వచ్చేటప్పుడు అంత సెక్సీగా వస్తే కుదరదు అయామ్ సారీ!" అంది హెడ్‌మిస్ట్రెస్.

"నేనంత చీప్‌గా కనిపిస్తున్నానా! చిన్న మగపిల్లలికి, అందులో నా దగ్గర చదువుకునే వాళ్లకి నా డ్రెస్సువల్ల టీచర్‌లా కాక ఆడదానిలా కనిపిస్తానా? ఎంతమాటంది ఈ రాక్షసి? చీర ఎంత గౌరవప్రదమైనది. పవిత్ర హైందవ సంస్కృతిలో ముఖ్యమైన చీరని ఏమ్మాటలంది ఆ మాటలన్న ఈవిడ పొట్టి ఫ్రాకు వేసుకొంది మరి దాని మాటో! కుర్రాళ్లు ఆవిడ తొడలని చూస్తూ కూర్చోరా?" అని ఆలోచిస్తూ కన్నీళ్లు తుడుచుకొంటూ ఇల్లు చేరింది.

[ఇంకా వుంది]



CASAP 39-244 TEL

(అదే...కర్కోటకుడు) నవ్వుతూ.. కర్కోటకంగా నవ్వినట్లుంది మూర్తికి కాని జీవితంలో ప్రతి క్షణం నుంచీ పాఠాలు నేర్చుకున్నవాడిలా మాట్లాడా డనిపించింది...

ఆవిడ చుర చుర చూసింది భర్తవైపు. 'పడుకోవే' అంటూ పిల్లనొక దెబ్బవేసింది. ఏడుకున్నదికాస్తా లేచి ఏడుపు మొదలెట్టింది పిల్ల. దాన్ని శాపనార్థాలు పెట్టింది. పిల్లని తిడుతున్నంతసేపూ మొగుడివంకే చూసింది. అతగాడేదో గొణిగాడు తమనెవరన్నా చూస్తున్నారేమోనని చూసీ చూడనట్టు నలుగురివంకా చూశాడు...

పరిస్థితిలోని వుద్రిక్తతని తగ్గించేందుగ్గాను—

'కాఫీ బిందె, క్రింద పేకాటవాళ్ల దగ్గిర కెళ్లింది. అక్కణ్ణించి మనకి ఖాళీ బిందె మాత్రమే వస్తుంది. నేను త్రాగి మీ యిద్దరకూ తెస్తా నుండండి' అంటూ లేచాడు మూర్తి. .

ఎదురుగా వున్న గదిలోంచి వెళ్లాడు. ఎవరో ఆడవాళ్ళు చీరెలు మార్చుకుంటున్నారా గదిలో. కాఫీ గ్లాసులో తెస్తూ ప్రక్క గదిలోంచి బాల్కనీలో కొచ్చాడు మూర్తి. ప్రకాశరావుకూ, అతని భార్యకూ వెనకవైపుగా వచ్చాడు... సూర్య కిరణాలు బాల్కనీలోకి సూటిగా పడుతున్నయ్... ఆమె అంటోంది :

'ఈ చీరెతోనే వేళ్లాడాలి మళ్ళీ. పెళ్లికి రెండు కొత్త పట్టుచీరెలకు కూడా గతిలేదు. ఇది విప్పితే మళ్ళీ పాత పట్టుచీరే గతి...'

'నీకెన్ని వున్నా దరిద్రమే .. ఈ చీరె కొనేందుకే రెండొందలు అప్పు చెయ్యాల్సొచ్చింది తెల్సా...'

'నాకు కొనాలనేటప్పటికి మీకెప్పుడూ అప్పే... మీవాళ్ళకి కొనమంటే మాత్రం యెక్కణ్ణించి డబ్బు పుట్టుకొస్తుంది...'

'ఛీ... నోర్మూయ్' అంటూ విసుక్కున్నాడు ప్రకాశరావు (అదే...?...).

అన్వేషణ

[30వ పేజీ తరువాయి]

మూర్తి దగ్గాడు... వాళ్ల ముందుకొచ్చాడు. ఆమె కళ్లవెంట నీళ్లొస్తున్నయ్; ఆమె నోరు యేడుపు భంగిను దాల్చింది...

ఒక గ్లాసు అతనికిచ్చాడు మూర్తి. ఆమె కూడా చేయి జాపుతూ —

'అయ్యో! అయ్యో!! మీ కెందుకండి శ్రమ' అంది. నవ్వుతూ అంగి.

ఇప్పుడామె కళ్లల్లో నీళ్ల 'లేవు; అంతకు ముందు నీళ్ల వున్న లక్షణాలు కూడా లేవు

'శ్రమేవుందండీ యిందులో! అగినా యీమాటు శ్రమ పడ్డా ఫలితం దక్కలేదు. పేకాటరాయుళ్ళు పానకాల స్వాములయ్యారు. కాఫీ అంతా అయిపోయింది. ఈ రెండు గ్లాసులూ దొరికేసరికి బ్రహ్మప్రళయం అయింది. మీరు కాఫీ మళ్లీ వచ్చేదాకా ఆగాల్సిందే' నంటూ రెండో గ్లాసులో కాఫీ చప్పరించాడు మూర్తి.

ఆవిడ చురచుర చూసింది మూర్తి వైపు...

'ఉప్మా అంతా గౌనునిండా తగలేసుకున్నావ్' అంటూ పిల్లనో దెబ్బ వేసింది... మాటల్తోగానీ చేతల్తోగానీ మనుష్యుల్ని హింసించేందు కామె కారణాలు వెదుక్కోనక్కర్లేదు; తనే సృష్టించగలదు... పిల్ల వీపుమీద రెండో దెబ్బ వేస్తూ—

'ఫర్వాలేదులెండి' అంది నవ్వుతూ. నవ్వు తెచ్చిపెట్టుకున్నట్టే అనిపించింది మూర్తికి. ఆవిడ యేడుపే గాదు; నవ్వుకూడా తెప్పించుకో గలదు.

'అమ్మాయీ! నిన్నే మరామత్తు చెయ్యాలి. కానీ ఫలితం వుంటుందనుకోను. అందుకనా ప్రయత్నం' చెయ్యను' అనుకున్నాడు కాఫీ త్రాగుతూ మూర్తి అలాంటి ప్రయత్నాలు మరోచోట చాలా చేశాడు మూర్తి. అతనికి పెళ్లయ్యి పదిహేనేళ్లయ్యింది! తన పెళ్లయ్యి యెన్నేళ్లయ్యిందో అతనికి బాగా గుర్తే!! ఎప్పుడూ గుర్తే!!!

ఒక మధ్య వయస్కురాలొచ్చి ప్రకాశరావు భార్య ప్రక్కనే **కూర్చుం**ది

'ఓ... రాజమ్మగారా!! కులాసానా?!... రుక్మిణొచ్చిందా?' అంది ప్రకాశరావు భార్య.

'లేదమ్మా... దాని అత్తగారు పోయిందిగా రెణ్ణెల్లక్రితం... రేపే మాసికం... అందుకనది రాలేదు' అందావిడ.

'అయ్యో! అయ్యో!! నారాయణ!!! ఆవిడ పోయిందా?' అని కళ్లవెంట నీళ్ళు తెప్పించింది ప్రకాశరావు భార్య. నోరు కూడా యేడ్చేటట్లు పెట్టింది ఇదంతా కొన్ని సెకన్లలో చేసి —


'అన్నట్టు... రుక్మిణికి కొడుకు పుట్టాడా? లేకపోతే యింకా ఆడపిల్లలేనా' అంది నవ్వుతూ... ఇప్పుడామె కళ్లల్లో నీళ్ల లేవు; అంతకుముందు నీళ్ళ వున్న లక్షణాలు కూడా లేవు... మూర్తి లేచి ప్రక్క గదిలోకి వెళ్లిపోయాడు.

అక్కడొక ముసలాయన — వయస్సు అరవై దాటే వుంటుంది — పీఠం వేసుకుని కూర్చున్నాడు. ఖద్దరు పంచెమీద ఖద్దరు చొక్కా వేసుకున్నాడు. అవి కొంచెం మాసివున్నయ్. కానీ మీద వేసుకున్న వుత్తరీయం మాత్రం క్రొత్తదే. గడి విప్పి కొన్ని గంట లయిందనిపిస్తుంది. కాగితంవంక కళ్లజోడు లోంచి చూస్తూ, చుట్టూవున్నవాళ్లవంక కళ్లజోడు పైనుంచి చూస్తూ ఏదో చదువుతున్నాడు. సదస్యం సమయంలో వధూవరుల నాశీర్వదిస్తూ చదివేందుకు పంచరత్నాలు వ్రాసుకొచ్చాడు; వాటికి తుదిమెరుగులు దిద్దుతున్నాడు. లగ్న సమయంలో కొన్ని రత్నాలు బయటకు తీశాడాయన ... దీర్ఘరోగాన్ని మరచిపోయేందుకు ఏదో వ్యాపకంకోసం దేవుళ్లాడుతున్న మనిషిలా కనిపిస్తాడు...పద్యంలో వక్కొక్క పాదం చదువుతూ వ్యాఖ్యానం చేస్తున్నాడు.

'అసలు వధూవరులు రెండు ప్రాణాలయినా మూడు ముళ్ళూ పడంగానే వక్కరైపోవాలి; వివాహం వుద్దేశ్యం అదే... ఆ అనుబంధం ఏర్పడాలి. ఆ ప్రేమ, ఆ ఆప్యాయత, ఆ పరస్పర అవగాహన — యివన్నీ రావాలి. ఇద్దరూ విడదీయలేనంతగా కల్సిపోవాలి; కలకాలం అట్లా వుండిపోవాలి. అందుకని ఇక్కడేం రాశానూ? ... 'నీరు — పాలు' వలె అన్నాను. పాలల్లో నీళ్ల కలిపేంతవరకే యిది నీరు, యిది పాలు అని చెప్పగలం; కలిపేశాక?! ... యిక యిది నీరు అని బ్రహ్మరుద్రుడుకూడా చెప్పలేడు ... అట్లా కలసిపోవాలి...'

ఇంతలో అక్కడకొక ముసలావిడొచ్చింది; ఆయన భార్యేనట ఆవిడ.

'ఒక రూపాయిస్తే రిక్షాలో నారాయణపురం వెళ్లొస్తా. మా దత్తన్నయ్య (అన్నయ్య పేరు దత్తు కాబోలు; లేదా దత్తతకు పోయిన అన్నయ్య కావొచ్చు — వివరణ సరిగాలేదు) వియ్యాలవారిల్లు నారాయణపురంలోట. ఇందాకా వచ్చి చూడకుండా వెడితే బాగుండదు. వాళ్లని చూసొస్తా ... ఆ పని అయితే యిటునించి యిటే వెళ్లిపోవచ్చు' అంది.



మళ్ళీ మీ రోజువారీ పనులు మామూలుగా చేసుకోవాలని ఆత్రుతగా ఉందా మీకు?

గ్లాక్సోస్-డి®


అలసటను ఎదుర్కొనేందుకు వెంటనే శక్తిని సమకూరుస్తుంది.

గ్లాకోస్సేస్-డి తో మీరు మామూలుగా మీ ఇంటి పనులు చేసుకునేందుకు సిద్ధం కావచ్చు. గ్లాకోస్సేస్-డి మీ శరీరానికి కావలసిన ముఖ్యమైన శక్తిని అందజేస్తుంది. డాక్టర్లచే సిఫారసు చేయబడుతున్న గ్లాకోస్సేస్-డి, విటమిన్ డి, కాల్షియం, ఫాస్వరంతో బలపరచబడిన హై|గేడ్ గ్లూకోజ్.

గ్లాకోస్సేస్-డి అలసటను దూరం చేసి మళ్ళీ మీరు ఇంటి పనులు మామూలుగా చేసుకొనేందుకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది.

గ్లాక్సోస్-డి®

కుటుంబానికంతటికీ ఇట్టే శక్తినిచ్చేందుకు.



dCA/GL/54 TEL

దీపావళి కథల పోటీలో రు. 600 బహుమతి పొందిన కథ

'ఏమిటీ ... రూపాయా ! ఉల్లిపాయా ?! తోచీతోచనమ్మ తోడికోడలు పుట్టింటి కెళ్లిందట ... వాళ్లని చూసిరావాలా ? బాగుంది ! యివన్నీ చేస్తావనే నిన్ను పెద్దవాడి దగ్గిర వుండి పొమ్మన్నాను; కానీ 'తై' అంటూ వెంటపడ్డావ్ ... చాల్చాల్లే ... ఫో...అవతలికి ఫో' అంటూ కసురుకున్నాడు. ఆవిడ చీరె కొంగు భుజంమీదకు లాక్కుంటూ వెళ్లిపోయింది.

'ఆఁ ... ఏం చెబుతున్నాను ? ... అన్యోన్య దాంపత్యం సంగతి కదూ ? ... సామాన్యంగా వధూవరులను పార్వతీ పరమేశ్వరుల మాదిరి, సీతారాముల మాదిరి సంసారం సాగించండని ఆశీర్వదిస్తారు కానీ అవన్నీ అందర్లూ చెపుతున్నవే. అందుకని నేను క్రొత్తవి చెప్పాను. కానీ సీతారాములు అన్నది పాత వుపమానమయినా అది వుంచాను. ఎందుకని ? వాళ్లు ఆదర్శదంపతులు. వాళ్లు రావాల్సిందే; తప్పదు. వాళ్లకితోడు యింకేం రాశాన్నేను ? 'ఉష — అనిరుద్ధులు', 'రతీ—మన్మధులు' ... యిలా క్రొత్తగా రాశాను. ఆఁ ... ఇంకా క్రొత్తజంటల పేర్లు చెప్పండయ్యా. మీ కుర్రాళ్లకి యిటీవల పేర్లు బాగా తెలుస్తయ్; నవలలు అవీ చదువుతూవుంటారుగా ... చెప్పండి' అంటూ ఆగాడు.

'దేవదాసు — పార్వతి' అన్నాడొక మధ్య వయస్కుడు. కుర్రకారుకోవకి రావాలనే ఉబలాటం వున్నవాడు. అతని వాలకం చూస్తుంటే ఇంతవరకూ జులాయిగా తిరిగినా శేషజీవితం పెద్దమనిషిగా గడపాలని నిర్ణయించుకున్నట్టు కనిపిస్తాడు. కానీ ఆ నిర్ణయం తీసుకున్నందుకు బాధపడుతున్నట్టు కూడా కనిపిస్తాడు.

'అబ్బే ... వాళ్లు పెళ్లి చేసుకోలేదు. వాళ్లు దంపతులు కారు ... ఆ పార్వతి మరెవర్నో పెళ్లి చేసుకుంది' అని కొట్టిపారేశాడు ముసలాయన.

'పోనీ లైలా — మజ్నూ' అన్నాడింకొకాయన. 'పెద్దమనిషిలా జీవించటానికి యింకా చాలా వ్యవధి వుంది; ఏంవంత తొందరొచ్చింది గనక' అని అనుకుంటున్నట్లుంటా డీయన.

'అబ్బే వాళ్లూ పనికిరారు. పైగా ఆ ఉపమానం అమంగళంకూడాను. ప్రేమించుకుని వాళ్లిద్దరూ చచ్చిపోయారు; పెళ్లి చేసుకోలేదు' అన్నాడు ముసలాయన.

'అయితే మీకు పెళ్లి చేసుకుని చచ్చిపోయిన వాళ్లు కావాలా ? అయితే వున్నవాళ్లంతా వాళ్లే' అన్నాడింకొకాయన. ఈయన్ని చూడంగానే 'మనం గౌరవించక్కర్లేదితగాణ్ణి' అని నిశ్చయించుకుంటా రందర్లూ.

'అవేం మాటలయ్యా ? సందర్భం ఏమిటీ యిక్కడ ? పెళ్లి చేసుకుని ప్రేమించుకుంటూ అన్యోన్యంగా వున్న దంపతులు కావాలి మన పంచరత్నాలకి ... అందువల్ల...'

'బాబాయ్‌గారూ ! అయితే మీరు వెనక్కివెళ్లి పురాణాల్లోనూ, ఇతిహాసాల్లోనూవెతుక్కోవాల్సిందే.

అన్వేషణ

అక్కడే దొరుకుతారు; వాళ్ల చరిత్రలు మనకి సంపూర్ణంగా తెలియవ్‌గదా మరి' అంటూ నవ్వేశాడు మూర్తి.

'అందుకనే చివరి రెండు పద్యాల్లో మనుష్యుల పేర్లూ, దేవతల పేర్లూ ఎత్తకుండా 'రాకాచంద్రులు', 'ఉషోభామినీ సూర్యులు' అని, యింకా చెట్లూ చేమలూ ... యిట్లా వీటితో నింపేశాను ... వినండి' అంటూ రాగయుక్తంగా చదవటం మొదలెట్టాడు.

'మేనేజర్‌గారెక్కడ ? మేనేజర్‌గారెక్కడ ?' అంటూ గాలిదుమారం మాదిరొచ్చిందొకావిడ. లగ్న సమయంలో చాలాసార్లు చూశాడావిణ్ణి మూర్తి — సాక్షాత్కరించినప్పుడల్లా ఆవిడ నోటి వెంట ఆ మాటలే విన్నాడు. ఆవిడ దగ్గిర పన్జేసే మేనేజరున్నాడు కాబోల్ననుకున్నాడు మొదట; కానీ అదేంకాదుట. ఆ మేనేజరన్న వ్యక్తి ఆమె

భర్తేనట. ఏదో పెద్ద కంపెనీలో సేల్సు మేనేజరుట. తన భర్త అంత గొప్పవాడు కావటం వల్ల తనవందరూ అంతకంటే గొప్పగా గౌరవించాలని ఆవిడ అభిలాషట. అందుకనే ఆయనను పోరి పెళ్లిళ్లకు వెంటబెట్టుకొస్తుందిట. కానీ తీరా వచ్చాక ఆయన ఆమె వెంట వుండడు; ఆమె కంటపడడు.

'ఇక్కడా లేరే' అంటూ నిష్క్రమించిందావిడ.

* * *

మూర్తి తిరుగు ప్రయాణం అయ్యాడు. 'వస్తానండీ' అంటూ అందర్తోనూ చెప్పాడు. ప్రకాశరావు (అదే — పాపం ప్రకాశరావు !) కూడా కలిశాడు. అతని భార్య కూడా అతనికి దూరంగా కాళ్లమీద పిల్లవాడిని పడుకోబెట్టుకుని కూర్చుంది. ఆమెవంక చూశాడు మూర్తి. రక్తం లేదు; యెండిపోయిన మనిషి — మనస్సు యెండిపోయిన మనిషి. సంతోషపెట్టటం అన్న పని చస్తే చెయ్యనని శపథం పట్టిన మనిషి. సంతోషపడటం అంటే యేమిటో నేర్చుకోనని నిర్ణయించుకున్న మనిషి; ఆ నిర్ణయం తీసుకుని కొన్ని జన్మలయిందనిపించే మనిషి. ఆమె కళ్లు దేనికోసమో వెదకుతూనే వుంటయ్ — సంతృప్తికోసం మాత్రం కాదు. ఆమె పాదాలవంక చూశాడు; అరికాళ్లలో నల్లని పగుళ్లు కనిపిస్తున్నయ్...

'వస్తానండీ అన్నగారూ ! మళ్లీ కలుద్దాం' అన్నాడు మూర్తి ప్రకాశరావుతో.

పంచరత్నాల ముసలాయన కనిపించాడు. ఆయన యేదో ఆలోచిస్తున్నట్లే వుంటాడెప్పుడూ. నెత్తిమీద బరువేదో దించేసుకోవాలి అన్నట్టు చుట్టూ చూస్తూ వుంటాడు. బరువు దించేసుకునేందుకు వీలైన ప్రదేశం యేదా అని వెదకుతున్నవాడిలా కనిపిస్తాడు.

మేనేజరుగారి భార్య కూడా యెదురైంది — 'మేనేజరుగారెక్కడ ? మేనేజరుగారెక్కడ ?' అంటూ. ఇంతవరకూ మేనేజరుగారు మూర్తికి కనిపించలేదు. ఆమె సంగతి సరేసరి ! ఆమెకాయన ఎప్పుడూ కనిపించడుమరి ! ఆయనకోసమే వెదుకుతోందామె; ఆయనకోసం వెదకుతూనే వుంటుందామె.

'వస్తాను బాబాయ్ !' అన్నాడు మూర్తి పెండ్లికొడుకు తండ్రితో.

'అదేమిట్రా ? ! గృహప్రవేశానికి రాకపోయినా అప్పగింతలయ్యేంతవరకన్నా వుండరాదూ ? మేమటూ, నువ్విటూ వెళ్లిపోవచ్చును గదా' అన్నాడాయన.

'కాదులే బాబాయ్ ! కొంచెం తొందర పనులున్నయ్ ... లగ్నం వేళ్టికి వుండటం ముఖ్యం; తర్వాత తంతంతా మామూలేగదా.'

'ఆఁ ... వచ్చే యేడు ఆఖరిదాని పెళ్లి చేసేస్తాను. నువ్వు తప్పకుండా రావాల్రా అబ్బాయ్. పెళ్లాం పిల్లల్ని కూడా తీసుకురావాలి' అన్నాడాయన.

'ఆ ... అట్లాగే ... తప్పకుండా వస్తాను' అన్నాడు మూర్తి.

'వచ్చేయేడే నాన్న షష్టిపూర్తి; నువ్వు తప్పకుండా రావాలి' అన్నాడు పెళ్లికొడుకు పెద్దన్నగారు.


'చెప్పలేదేం ... తప్పకుండాను' అన్నాడు మూర్తి ఉత్సాహంగా.

'అప్పుడు అమ్మమ్మనీ, తాతయ్యనీ పీటలమీద కూర్చోబెట్టి యిద్దరికీ మళ్లీ పెళ్లి చేస్తాం' అందో చిన్నపిల్ల.

'ఆఁ ... పెళ్లి చేస్తావే భడవకానా ! అప్పుడు మీ అమ్మమ్మని చేసుకోన్నేను. నిన్నే చేసుకుంటాను తెల్సా' అన్నాడాయన నవ్వుతూ.

'అప్పుడు తప్పకుండా వస్తాను బాబాయ్' అన్నాడు మూర్తి.

అవును ... అతను తప్పకుండా వస్తాడు; వస్తూనేవుంటాడు. ఒక్క సంవత్సరంలో అతనిని మార్చివేసే సంఘటనలు జరగవు. పైగా అప్పటికి అతనికి పెళ్లయ్యి పదహారేళ్లవుతుంది ! తన పెళ్లయ్యి ఎన్నేళ్లయ్యిందో అతనికి బాగా గుర్తే !! ఎప్పుడూ గుర్తే !!!



ఢాం
Jayadev
బాపు
వీరా ఇద్దరూ అస్తమానం ఎందుకు దెబ్బలాడుకుంటారో ఇప్పుడర్థమయింది!
చౌకగా దొరికాయిగదాని మరీ అంత చిన్నగా పేలే టపాకాయలెందుకు తెచ్చారూ?!
ఢాం
ఈటపాకాయల దుకాణమతను యిదివరకు సినిమా ప్రొడ్యూసరుట!!
ఢిష్యూం
ఢాం
ఢా



ఒంటరి గీత బొమ్మ

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన కథ

నేనేం మహా తెలివైనవాణ్ణి కాదు. గొప్ప అందగాణ్ణీ కాదు. ఇకపోతే మూలుగుతున్నంత డబ్బున్నవాణ్ణీ కాదు. క్లాసులో మరీ వెనకబడకుండా వుండటానికీ, అలాగని మరీ ముందుగా కూర్చుని అమ్మాయిల కళ్ళపడకుండానూ, లెక్చరర్ల పాల బడకుండా వుండటానికీ అన్జెప్పి ముచ్చటగా మూడో బెంచీ మీద కూర్చుంటూ వుంటాను.

అంతేగాకుండా మరీపాఠాల పిచ్చిగాణ్ణి కాకుండా అప్పుడప్పుడు కాస్త గాలి పీల్చుకుంటూ వుండటానికని కిటికీ ప్రక్కనే ఉన్న మూడో బెంచీ చివరిసీటులో కూర్చుంటూ వుంటాను.

రూ. 600 లు
బహుమతి పొందిన కథ

ఇకపోతే మా క్లాసులో ఎవరికీ లేని మాంచి అందమైన పేరు నాకుంది. లెక్చరరు హాజరు పిలుస్తూ ఒక్క గడియ సేపు నా పేరుదగ్గరఆగడమ్మూ, హాజరుపలికిన నన్ను మరోసారి ఎగాదిగా చూడటమూ, అతనితోపాటు ఒక క్షణం క్లాసంతా నా మీద వాలడమూ నా కెంతో సంతోషాన్ని కలిగిస్తూ వుంటుంది. అందుకు నేనెంతో గర్విస్తూ వుంటాను కూడాను. నాకు 'భారవి' అన్న పేరు పెట్టి నాకిప్పుడింత సంతోషానికీ, మరింత సంతృప్తికీ కారణభూతులయిన మా అమ్మా నాన్నలను తల్చుకుంటూ వుంటాను.

అయితే లెక్చరరు ఏదో ప్రశ్న వేసినపుడు నేను సమాధానం చెప్పలేకపోతే 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అంటూ ఈసడించినపుడు ఇంత సంతోషమూ నేలపాలయిపోతూ వుంటుంది. ఏ కాలేజ్ ఫంక్షన్ జరిగినపుడో ఫేషన్ పెరేడ్‌లో నేను వేసుకునే బట్టలూ అవి నా ఆర్థిక స్థితి చాటుతుంటే 'ఇంటిపేరు కస్తూరివారూ...' అంటూ సాగదీసే అమ్మాయిల నవ్వులు చెవులబడినపుడు ఇంత గర్వమూ గంగపాలయిపోతూ వుంటుంది. ఆ ఫంక్షనలోనే నేను రాసిన కవిత్వం చదవబోతూంటే 'కంపు... కంపు గబ్బిలాల కంపూ...' అంటూ మా క్లాస్ మేట్స్ వేసే కేకలకి వెన్నెలలాంటి నా ప్రతిభంతా అడవిపాలయిపోతూ వుంటుంది.

అయితే నా ప్రోజుల క్రిందట...

నా పెర్మనెంటు సీట్లో నేను కూర్చుంటూ పుస్తకాలు డెస్క్‌లో పెట్టబోతే ఉండగా చుట్టిన కాగితం పుస్తకాలని లోపలికి రానివ్వనంది! ఏమిటి వీ ఆగడం హాన్నా అంటూ ఆ ఉండని తీసి విప్పు సాపు చేసేను. చేసి చూద్దును తాపు కాగితం. నిండా నా పేర్లే! ఎన్ని పేర్లో! కాగితంమీద ఎక్కడ చూసినా భారవి... భారవి... భారవి.. చెప్పొద్దూ మాచెడ్డ సరదా వేసింది. కాని సరదాగావున్న కుర్రాళ్లని చూస్తే లెక్చరర్లు మా చెడ్డ మండిపోతారు. మరంచేత బలవంతంగా పాఠం వినాల్సి వచ్చింది.

క్లాసయిన దగ్గర నుండి ఆ కాగితం... కాగితం నిండా ఉన్న నా పేర్లూ... వాటి వెనక నున్న అజ్ఞాతవ్యక్తి వీటిమీదనే నా

ఒంటిగీత బొమ్మ

ఆలోచనలవి. ఎవరు రాసివుంటారు? ఎందుకు రాసివుంటారు? ఆ కాగితం అక్కడికెలా వచ్చివుంటుంది? ఇలా ప్రశ్నల మీద ప్రశ్నలు నామీద దాడి చేసేయి.

అప్పటి నుండి నా పేరు మీదనే కాకుండా; నా పేరన్నిసార్లు రాసిన ఆ అజ్ఞాత వ్యక్తి మీద కూడా నాకు విపరీతమైన అభిమానం పెరిగింది. నా పేరు ఆ తావు కాగితమ్మీద రాసిన వ్యక్తి ఖచ్చితంగా అమ్మాయే అయి వుంటుందని అనుకోవడంలో అంతులేని తృప్తి. ఒకవేళ నన్ను అల్లరి చెయ్యడానికి ఏ అబ్బాయో రాసివుండ కూడదా అన్న అనుమానంలో భరించలేనంత అవమానమూ కలిగేది. అవమానాన్ని భరించలేకపోవడం వల్ల తృప్తినే ఆహ్వానించేను. పైగా రీసెస్ టైమ్‌లో మా కామన్ రూమ్‌లోనే ఆడపిల్లలందరూ చేరతూంటారన్న నిజం గుర్తు స్ఫురించడంతో నాకు ఎంతో తృప్తి కలిగింది

ఆ మర్నాడు క్లాసులో కూర్చుంటూనే ఆడపిల్లలందర్నీ పరీక్షగా చూసేను. 'ఛఛ ఆడపిల్లలందరూ పుస్తకాల పురుగులే మరీ చదువుమీద అంత శ్రద్ధ దేనికో! అసలు వీళ్లనుండే కాలేజీలు సగం పాడయిపోతున్నాయి ఆ అమ్మాయిని చూసి బుద్ధి తెచ్చుకోరాదూ అంటూ అమ్మమ్మల దగ్గర నుండి కాలేజీ అయ్యవారివరకూ అబ్బాయిలు చీవాట్లు తినడానికి అమ్మాయిలే కారణం' అంటూ విసుక్కోబోయేను.

అంతలో నా కళ్లు తళుక్కుమన్నాయి. పుస్తకంలోకీ, లెక్చరరు మీదికీ చూపులు సారిస్తూనే ఓ క్రీగంటి చూపును నావైపు విసురుతున్న రేవతిని చూసి నా కళ్లు తళుక్కుమన్నాయి.

రేవతి మరీ అందగత్తె కాదు. కాని ముఖంలో వెలిగే కాంతితో అందర్నీ ఆకట్టుకోగలదు. నాలాగే పెద్దగా డబ్బున్న వాళ్లమ్మాయీ కాదు. ఓమాదిరి మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయి. గొప్ప తెలివితేటలూ లేవు. మా క్లాసులో సుమారు కన్నా పైమెట్టులోనే మార్కులు తెచ్చుకుంటుంది.

అయితే రేవతికి మంచి గొంతు వుంది. ఆ గొంతులో తేనెను ముదురు పాకంతో

ఒంటిగీత బొమ్మ

ముద్దు కట్టించి తీగలు సాగదీసినట్లుగా మధురంగా పాటలు పాడుతుంది. దానికి తోడు ఎవరైనా కవితలు రాస్తే దానికి స్వరంగా బాణీలుకట్టి– ఆ బాణీలు గొప్పగా ఉండకపోవచ్చునుగాని– కాలేజి ఫంక్షన్లలో పాడే ఉత్సాహం వుంది రేవతికి.

రేవతిమీద ఇన్ని ఆలోచనలు సాగేయికాని రేవతే నా పేరు రామకోటి రాసినట్లు రాసి కాగితం వుండచుట్టి నాసీటులో వుంచిం దనుకోవడానికి నాకు ధైర్యం చాల్లేదు. అలా అనుకోవడానికి, ధైర్యం చాలకపోవ డానికి మరో కారణం కూడా వుంది. ఆ రోజు నేను పరిశీలించబోయేటప్పటికి రేవతి యధాలాపంగా చూసిందేమో. అంతమాత్రం చేత ఆ అమ్మాయిచుట్టూ ఆలోచనల నల్లు కోవడం సబబు కాకపోయినా నా కానందం కలిగించింది.

ఆ రోజు సాయంత్రమే కాలేజీ వదిలేక నేను బయటికి వచ్చి ఒక్కణ్ణే ఇంటిదారి పట్టేను. వెనకనుండి "భారతిగారూ... భారతిగారూ..." అంటూ సన్నని తీయని గొంతు విన్పించింది. రేవతిమీది ఆలోచనల్లో ఉండడంచేత రేవతేనేమో అనుకుని గుండె ఝల్లుమంది.

వెనక్కి తిరిగి చూద్దును !

మా కాలేజిలోనే చదువుతున్నఅమ్మాయి. కాలేజి ఫంక్షన్లలో రేవతితో పాటు రేవతి లాగానే చక్కని పాటలు పాడే అమ్మాయిగా గుర్తుంది నాకు.

దగ్గరగా వస్తూ "పదండి...నడుస్తూ మాటాడుదాం..." అంది అనుకోని చనువుకి ఎదురు చూడని సంభాషణకి టిక్కపోయేను. పిచ్చిదాన్లాగానో, దయ్యంలాగానో నెత్తిమీది జుట్టునంతా రేగదీసుకుని నుదుటిమీద ముంగురులుగా ప్రదర్శించాలన్నట్లుగా ఉన్న ఆమె ముఖం ఎందుకో అసహ్యకరంగా వుంది. ఆ అమ్మాయి అందంగా, నాజూగ్గానే వున్నా ముఖంమీద పడుతున్న ఆ జుత్తుతో నా పక్కగా నడుస్తూ వుంటే మాచెడ్డ ఎలర్జీగా వుంది నాకు.

నా పక్కనే నడుస్తూ... "బహుశా నే నెవరో మీకు తెలియదనుకుంటాను. నా పేరు భారతి. సెకండియర్ చదువుతున్నాను. మీ రెవరో నాకూ తెలియకపోను. కాని మొన్నటి కాలెజి ఇనాగ్యురల్ ఫంక్షన్లో మీరో కవిత చదివేరు. నిజానికి కొంత వినిపించలేదనుకోండి. అయినా మీ కవితా ధోరణి నచ్చింది. ఆ ఫంక్షన్లోనే కొన్ని లలితగీతాలు పాడిన వ్యక్తిగా... మీరు కొంచెం కష్టపడితే నన్ను గుర్తుపెట్టుకోగలరు" అంది.

మాటల్లో కూడా షోకును వ్యక్తం చేస్తున్నట్లుగా నాకు అన్పించింది. అయినా "అవునండి...! మీరు జ్ఞాపకం వున్నారు. మీది చాలా చక్కని గొంతు" అని నన్నూ పొగడినందువల్లనేమో నేనూ పొగడవలసి వచ్చింది.

"ఇంతకీ మిమ్మల్ని పిలిచిన కారణం– కొంచెం సాయం చేయాలి."

"నేనా !" అంటూ గతుక్కుమని... "నేనుగాని మీతో కలిసి పాడితే జనం ఊరు కోరు..." అన్నాను హాస్యంగా.

పకపక నవ్వేసింది భారతి. చక్కగానే నవ్వినా ఎందుకో నాకు నచ్చలేదు.

"ఛ... ఊరుకోండి– అయినా మీ గొంతుకాదు నా క్కావలసింది. మీ మనసు గొంతు..." అంటూ నాకళ్లలోకి చూసింది.

నా గాభరాను తమాయించుకున్నాను.


"ఐ మీన్... మీరో చక్కని పాటను రాసివ్వాలి నాకు. దానికి నా బాణీ కట్టి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగే పాటల పోటీలో పాల్గొందామనుకుంటు న్నాను" అంది.

"పాటలపోటీ అంటున్నారు గాబట్టి ప్రముఖుల పాటలేవైనా సేకరించి పాడితే ఇంప్రెసివ్‌గా ఉంటుంది. పైగా పోటీకని మరం వేసుక్కూచుని రాస్తే ఆ పాట ఛండాలంగా వచ్చే ప్రమాదం వుంది కూడాను..." సిన్సియర్‌గానే నా అభిప్రాయం చెప్పినా ఆ అమ్మాయికి నా అయిష్టతను వ్యక్తం చేసేనేమో !

"అలాగనకండి... మరో విషయంకూడా మీ ముందు చెప్పేస్తున్నాను. మీ క్లాస్‌మేటు రేవతిలేదూ. ఆ అమ్మాయి ఏదో స్వయంగా పాటరాసి బాణీకట్టి పాడబోతోంది. ఈసారి కూడా ఆ అమ్మాయే నెగ్గుతుందని అందరూ అంటున్నారు! రేవతిమీద నెగ్గే అవకాశం మీరే నాకివ్వాలి. ఈపాటిసాయం నాకు చెయ్యరూ..." అంటూ దీనంగా చూసింది భారతి.

ఓసి దుర్మార్గురాలా! నీ వ్యక్తిత్వం కూడా ఇంత దారుణంగా ఉందా! అను కున్నాను.

అయినా నేను సంకట స్థితిలో పడి పోయేననే చెప్పాలి. నేనుగా కవిత చదివితే గబ్బిలాలకంపే కొడుతుంది. అమ్మాయి ద్వారా పాడించితే శ్రోతలు మెచ్చుకుంటారు. అంచేత ఆ అమ్మాయి అడుగుతున్నందుకు



ఒంటిగీత బొమ్మ

రాయాలని వుంది. నా మనసులోని అమ్మాయికి పోటీ వస్తున్నందుకు రాయక పోవాలనీ వుంది.

అప్పటికి "సరే" అన్నాను. కాని అప్పటికి భారతి నన్ను వదల్లేదు జీడి మరకలా.

"న్రాత్రోజులు పోయేక మీకు కనిపిస్తాను. అప్పటికి మీ పాట నాకు అందజేస్తారు కదూ" అంది.

"ఊఁ" అన్నాను.

"సెలవ్..." అంటూ వెళ్ళిపోయింది భారతి. హమ్మయ్య అని నిట్టూర్చేను. కాని మనసులో కూర్చున్న అమ్మాయితో గడుసుగా "కాస్త జరుగూ..." అంటూ కూర్చున్నట్టు అనిపించింది.

రేవతి దృష్టితో సడాలంటే వ్యక్తి నుండి కవిగా ఎదగాలంటే రేవతి మీదికి పోటీ రావాలి. నేను పాడలేను. పాడించ గలను. భారతిని ఈ విషయంలో ఉపయోగించుకోక తప్పదు.

ఎలాగైతేనేం ఒక పాట రాసేను. అది భారతికివ్వనూ ఇచ్చేను. ఆ పాట ఇచ్చిన రోజున అది చదువుతూ మధ్య మధ్య మెచ్చికోలుగా చూపులోహాటి! అమ్మ బాబోయ్ చచ్చినా మర్చిపోలేనట్టున్నాయ్.

అంతా చదివి చివరగా "అందుకే మీరన్నా, మీ కవితలన్నా నేనంతగా అభిమానిస్తాను." అంటూ సెలవు తీసుకు వెళ్ళిపోయింది. 'ఎందుకో' నే నెంత తల కొట్టుకున్నా నా కర్థం కాలేదు.

స్వాతంత్ర్య దినోత్సవం నాడు కాలేజీలో జరిగిన ఫంక్షన్‌తో కాస్త అర్థం అయినట్టు కన్పించింది. సాధారణంగా ఎప్పుడూ ఫంక్షన్ జరిగే గ్రౌండులో అన్ని క్లాసు రూముల్లోని బెంచీలు తెచ్చివేస్తారు.

అలోజా ...

స్టేజిమీద భారతి నేను రాసిన పాటని స్వంత బాణీతో తియ్యని గొంతెత్తి పాడు తోంది. అందులో మునిగిపోయి వున్నాను.

ఫెడీమని వీపుమీద ఒక్కచరుపు చరిచి పలకరించేడు మా ఫ్రెండు... "అప్రా... నీ పేరు ఎంత బాగుంటే మాత్రం బెంచీలు ఖరాబు చేసెయ్యడమేనేంట్రా" అంటూ.

"నేనా" అని మాత్రం అనగలిగేను తేరుకుని.

"కాదు నేన్రా" అంటూ వెటకారంగా అని, నా జబ్బ పట్టుకుని చివరి వరసలో ఓ బెంచి దగ్గరికి లాక్కెళ్ళేడు. "ఏమిట్రా ఇది ?" అంటూ.

బ్లేడుతో చెక్కిన నా పేరు ఆ బెంచీ డెస్కుమీద ముచ్చటగా కనిపిస్తోంది. ఆశ్చర్యపోయేను. సరదా పడ్డాను. న్రేనా యని నా పేరు చూసి నే నాశ్చర్య పోయేను. అజ్ఞాత వ్యక్తి మళ్ళీ ఈ విధంగా బెంచీడస్కు మీద రాసినందుకు సరదాపడ్డాను. పేరంతా నీట్‌గా కనిపిస్తోందిగాని చివరి అక్షరం దగ్గర... బ్లేడుగాని అల్లరి పెట్టిందేమో మరి... గజిబిజిగా వుంది.

ఆ బెంచీమీదనే కూర్చుని ఎంతో ప్రీతితో ఒక్కో అక్షరం తడుముకున్నాను. చివరి అక్షరం దగ్గరికి వచ్చేసరికి నా స్పర్శకి 'వి' అందలేదు. చేబ్బుతింటూ తలెత్తి చూద్దును. అప్పుడే భారతి పాట ముగించింది. దాంతో నా స్పర్శకీ, చూపుకీ కూడా భారతే అందింది.

మైకులో రెండో పోటీదారుగా రేవతిని పిలుస్తున్నారు. పోటీ ఇప్పుడు రక్తి కడు తుంది అనుకుంటున్నారందరూ. కానిఎంతకీ రాలేదు రేవతి. ఏమయ్యిం దేమయ్యిం దేమ య్యిందని అంతా ఆందోళన పడుతూ ఎంక్వయిరీ చేస్తుంటే...జ్వరంట జ్వరంట జ్వరంట, అంచేతనే రాలేదంట అన్న జవా బొచ్చింది.

బలంగా జరగవలసిన పోటీ చప్పగా ముగిసి భారతే నెగ్గింది. ఒకరకంగా నేనూ నెగ్గేననుకున్నాను.

కాని అంతవరకూ మనసులో కనీ కని పించని అజ్ఞాతవ్యక్తి మెదులుతూ ఉండేది. రేవతినే ఆ బొమ్మలో చూసుకున్నానంత వరకూ. కాని ఈరోజు డెస్కుమీది నా పేరులో భారతి కన్పించడంతో మనసులో ఎక్కడో ఏ మూలనో చిన్నగా బయల్దేరిన్న అసంతృప్తి రక్తంతోపాటు క్రమక్రమంగా శరీరమంతటా వ్యాపించింది. దాంతో మరక్కడ ఉండలేక లేచొచ్చేసేను.

జాతీయ భాషా సమైక్యతా గ్రంథములు

			Rs. P.
30 రోజులలో తమిళభాష	...	వెల	4–00
30 రోజులలో హిందీ భాష	...	వెల	3–50
30 రోజులలో కన్నడభాష	...	వెల	3–50
30 రోజులలో మళయాళభాష	...	వెల	4–50
30 రోజులలో సంస్కృతభాష	...	వెల	4–50
30 రోజులలో ఆంగ్లభాష	...	వెల	7–00
30 రోజులలో ఉర్దూ భాష	...	వెల	4–50
30 రోజులలో మరాఠీభాష	...	వెల	4–50
30 రోజులలో బెంగాళిభాష	...	వెల	4-50
30 రోజులలో పంజాబిభాష	...	వెల	4-50
30 రోజులలో గుజరాతిభాష	...	వెల	4–50
30 రోజులలో ఒరియాభాష	...	వెల	4-50

పై కనుబరచిన పుస్తకములు అన్నీ తెలుగు మూలముగా ఇతర భాషలను 30 రోజులలో వ్యాకరణరీతిగా, వ్రాయను, చదవను, మాట్లాడను నేర్పించు గొప్ప గ్రంథములు:

ట్రాన్సిస్టర్ రేడియో	...	వెల	3-50
ట్రాన్సిస్టర్ రిపేరింగ్	...	వెల	3-50
హౌస్ వైరింగ్	...	వెల	4–25
మోటార్ రివైండింగ్	...	వెల	5–25
T. V. మెకానిజం	...	వెల	5–25
రేడియో మెకానిజం	...	వెల	9–50
టేప్ రికార్డర్	...	వెల	5–25

పై కనుబరచిన పుస్తకముల అన్నీ తెలుగు మూలముగా చదివి స్వయముగా తయారు చేసుకొనుటకును, వాటిలో రాగల చిక్కులను రిపేరు చేసుకొనుటకు ఆయా భాగముల పటములతో అతి సులభముగా అర్థమగునట్లు వివరించబడి యున్నవి. ఇవి ప్రతి ఇంటా ఉండ దగిన. ప్రతి యొక్కరికి ఉపయోగపడే పుస్తకములు.

*** పోస్టు ఖర్చులు ప్రత్యేకం ***

మా పుస్తకములు అన్ని రైల్వే బుక్‌స్టాల్స్ నందు దొరుకును.

LEARN IN 30 DAYS

		Rs. Ps.
Tamil	Through English	3–50
Tamil	Through Hindi	3–50
Tamil	Through Malayalam	4–00
Tamil	Through Kannada	3–50
Telugu	Through English	3–50
Telugu	Through Tamil	3–50
Telugu	Through Hindi	4–00
Telugu	Through Malayalam	4–50
Hindi	Through English	4–00
Hindi	Through Tamil	3–50
Hindi	Through Kannada	3–50
Hindi	Through Malayalam	4–00
Kannada	Through English	4–50
Kannada	Through Tamil	4–00
Kannada	Through Hindi	4–50
Malayalam	Through English	3–50
Malayalam	Through Tamil	4–00
Sanskrit	Through English	4–50
Sanskrit	Through Tamil	4–50
Sanskrit	Through Malayalam	4–50
Sanskrit	Through Kannada	4–50
Bengali	Through English	4–50
Bengali	Through Tamil	4–50
Gujarathi	Through English	4–50
Gujarathi	Through Tamil	4–50
Marathi	Through English	3–50
Marathi	Through Tamil	4–50
Oriya	Through English	4–50
Oriya	Through Tamil	4–50
Punjabi	Through English	4–50
Punjabi	Through Tamil	4–50
Urdu	Through English	4–50
Urdu	Through Tamil	4–50
English	Through Tamil	7–00
English	Through Kannada	7–00
English	Through Malayalam	7–00
English	Through Hindi	7–00

Book of Letter writing	6–50
Book of English Conversation	4–75
Book of Essays	4–50
Book of Idioms	3–00
Numerology	3–50

* POSTAGE EXTRA *

"BY LANGUAGES WE ARE MANY, BUT AS A NATION WE ARE ONE."

BALAJI PUBLICATIONS

44, OIL MONGER STREET,


NEAR ZAM BAZAR POLICE STATION,

MADRAS - 600 014. Phone : 88731

సీరియల్

రాగద్వేషాలు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్



(గత సంచిక తరువాయి)

ఇందిర ఇంట్లో లేనప్పుడు ఒకసారి అంది శీలత శేకర్‌తో— "ఇంక ఇందిర— ఆనంద్‌లు కలవరంటారా ?"

"ఇంకానా ? పిచ్చిదానా ?" అన్నాడు శేకర్. "అనంత్ మూర్తీభవించిన స్వార్థపరుడు. అతడు మారడమనేది ఇప్పట్లో జరగదు. ఇందిర మనసు విరిగిపోయింది. జన్మకిక ఆనంద్‌తో రాజీపడలేదామె. వాళ్ళిద్దరూ విడిపోయినట్లే లెక్క !" మళ్ళీ అన్నాడు తనే శేకర్.

"ఇంక ఇందిర జీవితం ఇంతేనా ? ఆ దేవుడికి కూడా ఆమెమీద దయలేకుండా పోయింది. ఆ గర్భం రాకుండా వుంటే సరే... కొన్నాళ్ళకి మరెవరితోనన్నా జీవితాన్ని పంచుకోడానికి అస్కారముండే దేమో ? ఇప్పుడు పిల్లతల్లి అయినాక ఎవరు చేసుకుంటారామెని ?"

"ఏం–పిల్లతల్లి అయితే మళ్ళీ పెళ్ళి చేసుకోకూడదా ?"

"అని కాదు– కాని మరో పెళ్ళి చేసుకోడానికి ఆమే ఒప్పుకోక పోవచ్చు... ఆమె ఆనంద్‌ని విపరీతంగా ప్రేమించింది. ఇప్పుడా ప్రేమే ద్వేషంగా మారింది. కొన్నేళ్ళకిగాని ఆమె సర్దుకోకపోవచ్చు – చాలా సున్నిత మనస్కురాలు !"

"అయితే... ఏమండీ... ఈ విషయాలన్నీ ఆమె తండ్రికి తెలియడం ఎట్లా ? ఎప్పటికైనా తెలియాల్సిందే గదా? ముందు ముఖ్యంగా ... ఇందిర గర్భిణి అనయినా కనీసం ఆయనకి తెలియాలి. లేకపోతే తరువాత ఆయన బాధపడవచ్చు. ఇందిరేమో ఈ విషయం వాళ్ళ నాన్నకి రాసేటట్లు కనబడడంలేదు. పోని మనమన్నా రాద్దామా? ఆమెతో ఈ విషయం ఎత్తడానికే భయంగా వుంది..." శీలత అంది.

శేకర్ ఏకీభవించాడు.

"పోనీ– మనమే రాద్దాం – కానీ అది కూడా ఇందిర అనుమతితోనే రాయాలి. మెల్లిగా ప్రస్తావిద్దాం ఈ సంగతి – ఆమెతో ! నువ్వు తొందరపడకు" ఇంతలో ఇందిర రావడంతో మాటలు ఆపేశారు.

కంప్యూటర్ కోర్సు పూర్తయింది. ఉద్యోగంలో చేరింది ఇందిర. ఉద్యోగంలో చేరాక కొంచెం అవలీల మాత్రంగా తేటగా వుందామె ! శీలతకి ఇంట్లో పని సహాయం కూడా చేస్తోందామె. మాటల మధ్యలో ఆనంద్ పేరు వస్తే మాత్రం కలత చెందుతూనే వుంది ! అందుకని ఆమాట రాకుండా జాగ్రత్త పడుతున్నారు శీలతా–శేకర్‌లు !

రావుగారు ఇందిర పెళ్ళిపోయిన దగ్గర్నించీ వరధ్యానంగా తయారయ్యారు. ఎప్పుడూ ఇందిర ఫోటో ఎదురుగా పెట్టు



జరిగినకథ 13: లక్షాధికారి హనుమంత రావుగారు వివాహమాడిన బెంగాలీ యువతి గీత, ఇందిరను కనిన కొంతకాలానికి మరణిస్తుంది. ఆయన అక్క సుగుణ తన కొడుకు ఫారిన్ రిటర్న్‌డ్‌ను ఇందిరకు యిచ్చుటకు ఆమె అత్తమామలు నిరాకరించారని ఉత్తరంలో విచారం వెలిబుచ్చుతుంది. ఇందిరను చేసుకునే విషయములో విశ్వనాథం వ్రాసిన ఉత్తరం హనుమంతరావుని గుండె పోటుకు గురిచేయగా, ఆయన కుమారుడు శ్రీకర్ వ్రాసిన ఉత్తరం ఊరట కల్గిస్తుంది. హనుమంతరావుగారు ఇందిరకి వేరే సంబంధాలు చూస్తుంటారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆనంద్‌తో ఇందిరకు ఘనంగా వివాహం జరిపిస్తారు రావుగారు. కాపురానికి కావలసిన అన్ని వస్తువులూ ఇచ్చి, ఇందిరను అత్తవారింటికి పంపుతారు. దురదృష్టవశాత్తు తుఫాను భీభత్సంలో తల్లిదండ్రులను కోల్పోయిన అల్లుడ్ని, కూతుర్ని తనింటికి తెస్తారు రావుగారు. ఇందిర తండ్రిని ఒంటరిగా వదిలివేసి ఆనంద్‌తో అమెరికా వెళ్ళిపోతుంది. 'నాన్సీ' స్నేహితుని భార్య అని చెప్పి యిందిరను ఆమె యింటికి చేరుస్తాడు. నాన్సీ, ఆనంద్‌ల ప్రవర్తనను ఏవగించుకున్న ఇందిర, వేరే ఇల్లు చూపమని శ్రీకర్‌ని అర్థిస్తుంది. నాన్సీ తన భార్యేననీ, ఇందిర ఆమెకు ఊడిగం చేయక తప్పదని చెప్పిన ఆనంద్‌ను ద్వేషించి బయటికివచ్చేస్తుంది ఇందిర. శ్రీకర్—ఇంటికి వచ్చిన ఇందిరకు, శ్రీలతతో తనకు ఎలా వివాహం జరిగిందీ వివరిస్తుంటాడు. అమెరికాలోని ఒక వ్యక్తి శ్రీలతను ప్రకటనద్వారా వివాహమాడి ఎట్లా మోసం చేసిందీ శ్రీకర్ ఇందిరకు చెప్తాడు. కంప్యూటర్ కోర్సులో చేరిన కొన్నాళ్ళ కుతాను గర్భవతినని తెలుసుకొని 'అబార్షన్' చేయించు కోవాలనుకున్న ఇందిరను వారిస్తారు శ్రీకర్, శ్రీలతలు.

కుని చూస్తుండేవారు. ఇందిర రాసిన ఉత్తరాలు ఒక్కొక్కటీ పదిసార్లు చదువు కుంటున్నారు. ఎప్పుడు ఎవరితో మాట్లాడినా ఇందిర సంగతే. కానీ ఈ మధ్య ఎందుకో ఇందిర ఉత్తరాలు తగ్గించేసింది. అనుకుంటున్నారు. రాసినా ఇదివరకటి ఉత్సాహం లేదెందుకనో, అనిపిస్తోందాయనకి. "కొత్త జంట - కొత్త ప్రదేశం — ఉత్తరాలు రాయడం లేటవుతుంది మరి" అని తనకు తనే సర్ది చెప్పుకునేవారు.

"ఉత్సాహం లేకేం — ఎప్పుడూ కొత్త విశేషాలేం వుంటాయి?" అనుకునేవారు!

ఆనంద్‌ని తల్చుకుంటుంటే ఆయన మనసు జాలితో నిండిపోయేది. పాపం — అతడికి ఎవరున్నారు? నేనే అన్నీ! అనుకునేవారు. ఇందిర గురించి దిగులు మర్చిపోవడానికి బిజినెస్ వ్యవహారాల్లో బిజీగా వుండేవారు.

ఆరోజు - ఉత్తరాల్లో అమెరికా ఉత్తరం చూసి మొదట ఇందిరే రాసిందనుకున్నారు. తరువాత దస్తూరి చూసి ఎవరా అనుకుంటూ ఉత్తరం చించారు. అది శ్రీకర్ - శ్రీలతలు కలిసి రాసిన ఉత్తరం. ఆ ఉత్తరాన్ని చదివి ఆయన కెంతో సంతోషం వేసింది.

"మేము మీ అమ్మాయి — అల్లుళ్ళకు స్నేహితులము. ఆనంద్ ఇంగ్లండు వెళ్ళాడు —ఏదో ట్రైనింగ్ కని - ఇందిర ఒంటరిగా వుండకుండా - మా ఇంట్లో దించి వెళ్ళాడు. మీకొక శుభవార్త తెలియజెయ్యడానికి ఈ ఉత్తరం రాస్తున్నాము. ఇందిర సిగ్గుపడి మమ్మల్ని రాయమంది. అదేమిటో మీరీ పాటికి ఊహించే వుంటారు. మీరు త్వరలో తాతగారు కాబోతున్నారు. ఇందిర ఆరోగ్యమే. మాకు బాగా పరిచయమున్న మంచి లేడీ డాక్టర్ వచ్చి చూస్తోంది. ఇందిరని గురించి మీరేం బెంగ పడకండి. మేము పువ్వులాగా చూసుకుంటాము ఆమెని! మాది బాధ్యత! ఇందిర త్వరలోనే ఉత్తరం రాస్తానని చెప్పమంది..." అంటూ రాశారు!

ఆయన హృదయం ఎగిరి గంతులు వేసింది.

"తాత కాబోతున్నాడు. తను తాత కాబోతున్నాడు! ఎంత హాయి, ఎంత సంతోషం!..."

ఒకచోట నిలవలేక పోతున్నారు. ఒకదాని మీద మనసు నిలవలేక పోతున్నారు. ఇందిరెట్లావుందో? పాపం వాళ్ళమ్మ వుంటే ఎంత సంతోషించేదో? అసలీ విషయం తన దగ్గరైతే రాయడానికి సిగ్గుపడింది కానీ— వాళ్ళమ్మే వుంటే... ఆమెకి రాసేదికదూ?

రాగద్వేషాలు

ఈ సమయంలో పేచీలా అవి వుంటాయట. పాపం పిచ్చితల్లి— ఎంత బాధ పడుతోందో? కష్టాల్లో వుంటే...? ఆయనకి కళ్ళనీళ్ళు వచ్చేశాయి. కనీసం అత్తగారు కూడా లేరు దానికి! దాని దురదృష్టం... అనేమిటో ఆనంద్ కూడా ఈ సమయంలో దగ్గిర లేకపోవడం...?

అన్నీ కలిసే వస్తాయి కాబోలు! కష్టాలైనా— సుఖాలైనా ఒంటరిగా రావుట! ఛీ—ఛీ కష్టాలేమిటి? ఆనంద్ ట్రైనింగ్‌కి వెళ్ళాడు. మళ్ళీ తిరిగి రాడూ? వస్తే ఇందిరని క్షణం విడిచి వుంటాడా? ఇందిరంటే ఎంత ప్రాణమో అతడికి! తనకి తెలియదూ? అసలు వెళ్ళేటప్పుడు ఈసంగతి తెల్సి వుండదు— అతడికి! అందుకే వెళ్ళాడు— లేకపోతే ఏదో విధాన ప్రయాణం కాన్సిల్ చేసుకొని వుండేవాడు— లేదా కనీసం పోస్ట్‌పోనైనా చేసుకుని వుండేవాడు. ఆనంద్ తన అల్లుడు కావడం తన అదృష్టం— భర్త కావడం అమ్మాయి అదృష్టం!

ఈ స్నేహితులెవరో పాపం — చాలా మంచివాళ్ళు! భగవంతుడు ఎవరో ఒకర్ని చూపిస్తుంటారు— అవసరానికి!

ఆ ఉత్తరాన్ని ఎన్నిసార్లు చదువుకున్నారో లెక్కలేదు. భార్య ఫోటో దగ్గిరికి వెళ్ళి పిచ్చివాడిలాగా ఆ ఉత్తరం చదివి వినిపించారు.

"గీతా—మన అమ్మాయి తల్లి కాబోతోంది. సంతోష విషయం కదూ గీతా? ఈ సంతోషం నేను ఎవరితో పంచుకోను? నువ్వేచెప్పు? అందుకే నేను నీకు చెప్పుకుంటున్నాను. దానికేం కావాలో తండ్రినైనా—మగవాడ్ని నాకేం తెలుస్తాయి? ఏ లోకంలో వున్నావో నువ్వే రక్షించాలి దాన్ని...!" ఏమేమో గొణుక్కున్నారు — కన్నీళ్ళు కారుతుండగా! ఇందిర వెళ్ళిన కొన్నాళ్ళకి రావుగారి అత్తగారు చనిపోయింది. మామగారు మంచాన ఉన్నారు! ఆయనకే వినిపించారీ శుభవార్తని. ఆయనకి కొంత అర్థమయింది—కొంత అర్థం కాలేదు.

వెంటనే శ్రీకర్‌కి ఉత్తరం రాశారు రావుగారు కృతజ్ఞతలు తెల్పుతూ వాళ్ళ దంపతులకి! ఇందిరకి ఒక పెద్ద ఉత్తరం రాశారు.

"చిరంజీవి సౌభాగ్యవతి ఇందిరకి

శతాశీస్సులు—

తల్లీ ఇందూ? ఎంత సంతోషవార్త విన్నానమ్మా! నాకు చాలా ఆనందంగా వుంది తల్లీ - నిజమే మీ అమ్మ వుంటే స్వయంగా నువ్వే ఈ విషయాన్ని తెలియజేసేదానివి కదా! కానీ తల్లీ— నేను ఇప్పుడు నీకు తల్లినీగూడా కదుతల్లీ ? నాదగ్గిర సిగ్గు ఎందుకమ్మా? పిచ్చితల్లీ !

నీ ఆరోగ్యం ఎట్లా వుంది? నెల నెలా డాక్టరుచేత పరీక్ష చేయించుకుంటున్నావనుకుంటాను. మంచి ఆహారం - పళ్ళు తీసుకోవాలి నువ్వు. మనసులో దిగులేం పెట్టుకోకూడదు. అసలు నీకు దిగులెందుకు? దేవుడిలాంటి భర్త! నిన్ను ప్రాణంలాగా చూసుకుంటాడని తెలుసు. ఇష్టమైన పరిసరాలు— కదూ?

శ్రీకర్‌గారు— ఆయన భార్య నిన్ను చాలా బాగా చూసుకుంటారని నా తెలుసు. నిజంగా నువ్వీ టైములో వాళ్ల దగ్గిర వుండడం నాకెంత సంతృప్తిగా వుందో తెలుసా?

నీకు తోబుట్టువులు లేకపోయినా ఆ లోటు నీకు లేదు. శ్రీకర్‌గారు నీకు తోబుట్టువే- అంతకన్నా ఎక్కువ!

చి. ఆనంద్ తొందర్లో వచ్చేస్తాడనుకుంటాను? అతడి అడ్రసు నాకు ఇస్తే అతడ్ని గూడా 'కంగ్రాచ్యులేట్' చేస్తూ ఉత్తరం రాస్తాను.

తల్లీ — ఈ టైములో ఆడపిల్లలకి ఏవేవో కోరికలు కలుగుతాయిట - నీకేం కోరికలు కలిగినా శ్రీకర్ గారి భార్యని అడుగు. నేను వాళ్లని స్పెషల్‌గా రిక్వెస్టు చేస్తూ ఉత్తరం రాస్తున్నాను. నువ్వేమీ మొహమాట పడవద్దు. వాళ్ళూ చాలా మంచివాళ్ళు! వాళ్ళు రాసిన ఉత్తరాన్ని బట్టి చూస్తేనే తెలుస్తోంది వాళ్ళెంత ఉత్తములో !

వేవిళ్లనీ— ఏవో వుంటాయిట కదా? నీకవి ఉన్నాయా ? జాగ్రత్త తల్లీ ! ఈ సంతోషాన్ని ఎవరితోనన్నా పంచుకుంటేగాని నా తృప్తి తీరదు. అందుకని నేను ఆ ఉత్తరం మీ అమ్మ ఫొటోకి చదివి వినిపించాను ! వెంటనే నీకు ఉత్తరం రాయకుండా వుండలేక పోతున్నాను. తల్లీ — ఇందూ— ఇప్పుడైనా వారం వారం నాకు నీ ఆరోగ్యం తెలియ బరుస్తూ ఉత్తరం రాస్తూండమ్మా ? ఇకపోతే ఒక ముఖ్య విషయం-నువ్వు పురిటికి ఇక్కడికే వస్తావు కదూ ? వస్తే నాకు సంతృప్తి -సంతోషం! అదీగాక మొదటి పురుడు పుట్టింట్లోనే పోసుకోవాలిట ! అక్కడ చాలా మంచి హాస్పిటల్స్ అవీ వుంటాయి—నాకు తెలుసు! కానీ ఇది నా సంతోషం !

ఆనంద్ వచ్చాక ఈ విషయం మీరిద్దరూ చర్చించుకుని నాకుతెలియబరచండి! ఇక్కడికే నువ్వు రావాలని నా కోరిక! నిన్ను చూసి చాలా రోజులయినట్లుంది నాకు!

నా కప్పుడే మనవడితో ఆడుకుంటున్నట్టుగా వుంది. ఎంత తొందరో. నిన్ను చూస్తానా అనిపిస్తోంది- ఉంటాను తల్లీ— ఆరోగ్యం జాగ్రత ! నేను ఆరోగ్యమే. ఆనంద్ రాగానే వుత్తరం రాయమని చెప్పు. శ్రీకర్‌గారికి- ఆయన భార్యకి ఆశీస్సులు అందించు.

ఆశీస్సులతో నాన్న"


ఆ ఉత్తరం పోస్టుచేసి నిట్టూర్పు విడిచారు హనుమంతరావుగారు.

21

ఆ ఉత్తరాన్ని చదువుకుని వెక్కి వెక్కి ఏడిచింది ఇందిర! నాన్న ఇంకా అందమైన భ్రమలోనే వున్నారు. ఆనంద్- ప్రాణంలాగా చూసుకోవడం—దేవుడిలాంటి భర్త— హూఁ! నిజంగా అనుకూలమైన భర్త వుంటే- ఎంతటి అపురూపమైన కాలమిది? భార్యాభర్తలిద్దరూ పుటబోయే తమ పాపకోసం కమ్మని కలలు కంటూ గడపాల్సిన ఘడియలివి! తన పిల్లలకు తల్లి అవుతూన్న భార్య అంటే పురుషుడికి ఎంతో గౌరవం కలుగుతుంది! ప్రేమ ఎక్కువవుతుంది ఆమె అంటే ! ఎంతో పవిత్రమూర్తిగా భావిస్తాడు భార్యని ఆ సమయంలో పురుషుడు. ఏ విధంగానూ ఆమె కష్టపడకుండా వుండాలనీ- ఆమెమనసును సంతోషంగా వుంచాలనీ తాపత్రయ పడతాడు. ఆమెకిఅన్నివిధాలుగానూ అండగా వుంటాడు. అన్ని పనుల్లోనూ సహాయం చేస్తాడు కదిలితే కందిపోతుందన్నట్టు చూసుకుంటాడు. అన్ని ముచ్చటూ చెల్లిస్తాడు.

స్త్రీకి మాతృత్వం అనేది ఒక వరం. అది కేవలం స్త్రీకే దక్కే వరం! ఆ వరాన్ని పొందిన స్త్రీ అంటే భర్తకి అభిమానం— అనురాగం ఎక్కువవుతాయి కానీ— తనో? తనో దౌర్భాగ్యురాలు— నిర్భాగ్యురాలు — అభాగ్యురాలు! తన భర్త— ఛీ ఆ మాట అనడానికే అసహ్యం- పరమ కిరాతకుడు! మానవత్వమే లేదు అతడికి!

తన తండ్రి తనకి పుట్టబోయే పాప మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నారు? తను ఈ గర్భం విచ్ఛిన్నం చేసుకోడానికి ప్రయత్నించిందని తెలిస్తే ఎంత బాధపడతారో



గదా ? దానికి కారణం తెలిస్తే...? ఆనంద్‌ని ఏం చేస్తారో? ఏం చెయ్యగలరు? చేసి ఏం లాభం ?

రాగద్వేషాలు

తన పాప—తన తండ్రి ఆశలకు జీవం! తన ఆశలకో...? తనకసలు ఆశలున్నాయా? ఏం ఎందుకుండ గూడదు? తను తన ఆశలన్నీ కలబోసి కనాలి ఆ పాపని! తన బిడ్డని ఆదర్శమూర్తిగా తీర్చిదిద్దాలి! ఆనంద్ నీడ కూడా వాడి మీద పడకూడదు. తన బిడ్డ—తన రక్త మాంసాలు పంచుకుని పుట్టిన బిడ్డ. తన మాటే వింటాడు. తన వూహల కనుగుణంగానే పెరుగుతాడు. తాతగారి దగ్గిర మంచి బుద్ధులన్నీ నేర్చుకుంటాడు. మరో ఆనంద్ కాడు—కాబోడు. తను తీర్చిదిద్దిన తన కొడుకు మంచి వ్యక్తిగా రూపొందుతాడు. తల్లి అంటే ప్రాణం ఇస్తాడు! తనకోసం ఏదైనా చేస్తాడు! తన బాధలన్నీ మరపిస్తాడు! వాడే తన ఆశాదీపం! తను ఇంక బాధలన్నీ మర్చిపోవచ్చు. ఆశలు నింపుకోవచ్చు—వాడి కోసం బతకాలి! తన తండ్రీ—తనూ కలిసి వాణ్ణి పవిత్ర భారత పౌరుడుగా తీర్చిదిద్దాలి. వాడు పెద్దయి తండ్రిని గురించి అడిగితే? జరిగిందంతా చెప్పాలా? చెప్తేఏం? లేకపోతే మరేం చెప్తుంది? ఆలోచనలు సాగిపోతున్నాయి ఇందిరకి!

"ఇందూ అన్నం వడ్డించాను వస్తావా?" శ్రీలత వచ్చింది.

లేచింది ఇందిర. తండ్రి ఉత్తరం శ్రీలత చేతిలో పెట్టింది.

శ్రీలత గూడా కళ్ళనీళ్ళు నింపుకుంది అది చదివి! "ఏం నిర్ణయించుకున్నావు ఇందూ? పురిటికి వెళ్తావా?" నాలుగు రోజులయ్యాక అడిగింది శ్రీలత.


"ఇంకా ఏం నిర్ణయించుకోలేదు లతా—కానీ వెళ్తే మంచిదేమో ననిపిస్తోంది. కానీ తీరావెళ్తే నాన్న నా సంగతితెలిసి ఏమైపోతారోనని అదో భయం..." అంది ఇందిర.

"ముందీ ఉత్తరానికి జవాబు రాయి. మెల్లిగా ఆలోచిద్దాం ఏం చెయ్యాలో—" అంది శ్రీలత.

ఇందిర కొత్త ఉత్సాహాన్ని తెచ్చుకుని తండ్రికి ఉత్తరం రాసింది. (ఇంకావుంది)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

హార్లిక్స్



ఆరోజుకు ఆరోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.

హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండాతట్టుకునే శక్తి పెరుగుతుంది. వారికి సంపూర్ణ-మయిన ఆరోగ్యం చేకురుతుంది. ఆరోగ్యం మహాభాగ్యం.

హార్లిక్స్. ప్రపంచం అంతటా డాక్టర్లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే, మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థలు, అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి. దీనివల్ల వీటి సహజ సద్గుణాలు నష్టంకావు. అవి సులువుగా జీర్ణం అవుతాయి.

అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది.

సుచిత్ర మోస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది.

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలోనివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుస చేస్తున్నాను"



హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.